

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 14-03-2024 | సంపుటి: 17 | సంచిక: 05 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథళి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).



# తెలంగాణకు మణిహారం
# ప్రజా ప్రభుత్వ ప్రస్థానం








రాజీవ్ రహదారి **ఎలివేటెడ్ కారిడార్**

బోయినపల్లి డబుల్ డెక్కర్ **ఎలివేటెడ్ కారిడర్**

నారాయణపేట్ కొడంగల్ **లిఫ్ట్ ఇరిగేషన్**

జినోమ్ వ్యాలీ ఫేజ్ 2

**కులగణనకు** ఆమోదం

**200 యూనిట్ల** ఉచిత కరెంట్

ఆర్టీసీ ఉద్యోగులకు **21 శాతం ఫిట్‌మెంట్**

ధరణి పోర్టల్ **ప్రక్షాళనకు చర్యలు**

**4.5 లక్షల** ఇందిరమ్మ ఇండ్లు

లక్షకు పైగా **ధరణి సమస్యల పరిష్కారం**

అధికారికంగా **గద్దర్ జయంతి**

**11062** పోస్టులతో **మెగా డీఎస్సీ**

**ప్రజాపాలనకు** శ్రీకారం

6 గ్యారంటీల అమలుపై **తొలి సంతకం**

ఆడబిడ్డలకు ఆర్టీసీలో **ఉచిత ప్రయాణం**

**28,030 ఉద్యోగాల భర్తీ**

**రూ.10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉచిత వైద్యం**

మహిళల అభ్యున్నతికి **మహిళా శక్తి**

**రైతు నేస్తం** పథకం

**563 పోస్టులతో** గ్రూప్-1

మహిళా సంఘాలకు **5 ఏళ్లలో రూ.లక్ష కోట్లు**

దావోస్‌లో **రూ.40 వేల కోట్ల** పెట్టుబడుల ఒప్పందాలు

మహిళలకు **వడ్డీలేని రుణాలు**

**TS నుంచి TG కి** వాహన రిజిస్ట్రేషన్ల మార్పు

ఉద్యోగులకు **మొదటి తారీఖు జీతాలు**

కులాల వారిగా **16 కార్పొరేషన్ల ఏర్పాటు**

**రూ. 500కే** సిలిండర్

గద్దర్ **అవార్డులు**

మహిళలకు **రుణ బీమా పథకం**

**జీవో 317, 46 లపై** కేబినెట్ సబ్ కమిటీలు

గద్దర్ విగ్రహ **ప్రతిష్టాపనకు** చర్యలు

**టీఎస్పీఎస్సీ** ప్రక్షాళన

మహిళలకు **రూ.10 లక్షల** జీవిత బీమా

**పంటల బీమా** అమలు

జ్యోతిరావు పూలే **ప్రజా భవన్**

**గిరిజన కార్పొరేషన్ల** ఏర్పాటు

అర్హులందరికీ **తెల్ల రేషన్ కార్డుల జారీ**

**2008 డీఎస్సీ** అభ్యర్థులకు ఉద్యోగాలు

**ప్రజావాణి**



**మహాలక్ష్మి**

మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో **ఉచిత ప్రయాణం**



**చేయూత**

**రూ.10 లక్షల** రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉచిత వైద్యం



**గృహజ్యోతి**

**200 యూనిట్ల** ఉచిత కరెంట్



**ఇందిరమ్మ ఇండ్లు**

ఇంటి నిర్మాణానికి **రూ.5 లక్షల సాయం**



**మహాలక్ష్మి**

**రూ.500కే** సిలిండర్

జారీ చేసిన వారు : స్పెషల్ కమిషనర్,సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం

## ప్రగతి పథం.. సకల జనహితం..మన ప్రజా ప్రభుత్వం.

# సంపాదకీయం

## మార్మోగుతున్న మోడీ గ్యారెంటీలు!

పార్లమెంట్ ఎన్నికల ముందు ప్రధాని మోదీ సుడిగాలి పర్యటనలు చేపట్టారు. మోదీ గ్యారెంటీ అంటూ లక్షల కోట్ల పనులకు శంకుస్థాపనలు చేస్తున్నారు. ప్రారంభోత్సవాలు చేస్తున్నారు. ఎన్నికల కోసం కాదు..అభివృద్ధి కోసం అంటూ ప్రజలను నమ్మిస్తున్నారు. పత్రికలు, టీవీల్లో వ్యాపార ప్రకటనలు కోకొల్లలుగా వస్తున్నాయి. గతంలో 2004లో భారత్ వెలిగిపోతోందన్న తరహాలో..ఇప్పుడు మోదీ గ్యారెంటీ మార్మోగుతోంది. నిజానికి పార్లమెంటులో ఏ ఒక్క సమస్యపైనా మాట్లాడని మోదీ పార్లమెంట్ వెలుపల మాత్రం మోత మోగిస్తున్నారు. కొత్తగా కట్టిన పార్లమెంట్ కేవలం చూద్దానికే అన్నట్లుగా మొన్నటి శీతాకాల, బడ్జెట్ సమావేశాలు ముగిశాయి. ఇప్పుడేమో మోదీ, అమిత్ షాలు ఇద్దరూ భారతదేశ దశ మొత్తం మారిందని, గత పదేళ్లలో మార్చేశామన్న రీతిలో సాగుతున్నారు. మంత్రులు ఎవరు కూడా దేశంలో ఎక్కడా ఒక్క ప్రారంభోత్సవం చేయడం లేదు. చివరకు వందేభారత్ రైలుకు కూడా మోదీ జెండా ఊపాల్సిందే. హైదరాబాద్ వచ్చిన అమిత్ షా కెసిఆర్, బిఆర్ఎస్ అక్రమాలు, అవినీతి గురించి మాట్లాడారు. పదేళ్లలో ఒక్కటంటే ఒక్క చర్య తీసుకోలేదు. అలా తీసుకోలేనందుకు కారణాలు చెప్పకుండా అవినీతి గురించి మాట్లాడారు. కొత్తగా వచ్చిన రేవంత్ సర్కార్‌కు సవాళ్లు విసిరారు. ఊకదంపుడు ఉపన్యాసాలు, ఆరోపణల్లో బిజెపి ఆరితేరింది. అయోధ్య రామాలయ నిర్మాణం, 370 ఆర్టికల్, ట్రిపుల్ తలాక్ వంటివి చూపి దేశాన్ని అద్భుతం చేశామని ప్రచారం చేసుకుంటున్నారు. అవినీతి లేదని చెప్పుకుంటున్న నేతలు కర్నాటకలో బిజెపి పాలనలో జరిగిన అవినీతి గురించి చర్యలు తీసుకోలేదు. ఏపిలో జగన్ అవినీతిపై చర్యలు లేవు. కెసిఆర్ అవినీతిపైనా చర్యలు లేవు. కేవలం కేజ్రీవాల్, హేమంత్ సొరెన్ అవినీతి మాత్రమే వారికి కనిపిస్తోంది. నిజానికి జిఎస్టీ వల్ల ఎంతగా భారం పడుతుందో చర్చించరు. నిరుద్యోగం, ఉపాధి లేమి, ధరల పెరుగుదల గురించి మాట్లాడరు. ఇవన్నీ చెప్పకుండా అయోధ్య, కాశ్మీర్, ట్రిపుల్ తలాక్ చెప్పి తప్పించుకుంటున్నారు. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. భారతదేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతోందంటూ కాంగ్రెస్ గురించి ఆరోపణలు చేస్తారు. వారసత్వ రాజకీయాలతో కాంగ్రెస్‌పై దాడి చేస్తారు. దక్షిణాదిలో పాగా వేయాలనుకున్న నేతలకు కనీసం పోటీ చేసే నాయకులను కూడా తయారు చేసుకోలేక పోయారు. ఇతర పార్టీల నుంచి వచ్చే తప్ప పోటీకి అభ్యర్థులు లేరు. గత ఎన్నికల ముందు పార్టీలో చేరిన వారంతా బయటకు వెళుతున్నా చేవ చచ్చినట్లుగా మిన్నకున్నారు. తాము చెబుతున్న మాటలు, నీతులు ప్రజలు ఎలా స్వీకరిస్తారన్న ఆలోచన కూడా వారిలో కానరావడం లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పాగా వేస్తామని మాత్రం ప్రకటించు కుంటున్నారు. ఏపిలో పొత్తులు లేకుంటే దిక్కులేదు. ఒక్క అసెంబ్లీ కూడా ఒంటరిగా సాధించలేని దుస్థితిలో బిజెపి ఉంది. టిడిపి, జనసేనలతో పొత్తు కారణంగా బిజెపికి ఒకటి రెండయినా సీట్లు దక్కుతాయి. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల బరిలో 8 స్థానాలను సాధించి బలం పెంచుకున్న బీజేపీ.. పార్లమెంటు ఎన్నికల్లోనూ సత్తా చాటాలని భావిస్తోంది. ఎంపీ ఎన్నికల్లో వీలైనన్ని ఎక్కువ సీట్లు గెలుచుకుని మరింత బలపడాలని వ్యూహం రచిస్తోంది. ఈ ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో విజయం సాధించడం ద్వారా తమ ఓటు బ్యాంకును మరింత పెంచుకుని రాష్ట్రంలో బీఆర్ఎస్‌ను వెనక్కి నెట్టేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అందుకే మరోమారు బిఆర్ఎస్, కాంగ్రెస్ అవినీతిపై విమర్శలు ఎక్కుపెడుతున్నారు. ఇటీవల అమిత్ షా పర్యటనలో జరిగిన సభలో చేసిన విమర్శలే ఇందుకు నిదర్శనంగా చూడాలి. అందులో భాగంగానే ఎంపీ అభ్యర్థుల విషయం లో కాషాయ పార్టీ దూకుడుగా వ్యవహరిస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా కమల దళంలోకి వలస వచ్చే నేతలకు అగ్ర తాంబూలం ఇస్తోంది. వారినే అభ్యర్థులుగా ప్రకటించుకుంటోంది. జహీరాబాద్‌లో బిబి పాటిల్, నాగర్ కర్నూలులో ఎంపి రాములు తనయుడికి టిక్కెట్లు ఇచ్చారు. ఇప్పుడు మహబూబాబాద్‌లో సీతారామ్ నాయక్‌కు సీటు ఇవ్వబోతున్నారు. క్రమశిక్షణకు మారుపేరుగా ఉండే కాషాయ పార్టీలో వలస నేతలకు టికెట్లు కేటాయించడంపై అసంతృప్తి జ్వాలలు భగ్గుమంటున్నాయి. మల్కాజ్‌గిరి నుంచి టికెట్ ఆశించి భంగపడ్డ మురళీధర్‌రావు తన భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తానని ఇటీవల ట్వీట్ చేసిన విషయం తెలిసిందే. పార్టీలో సభ్యత్వం లేని వ్యక్తికి హైదరాబాద్ టికెట్ ఇవ్వడమేంటని బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చాయి. నిజామాబాద్ టికెట్ దక్కిన ధర్మపురి అర్వింద్‌పై స్థానిక నేతలు ఢిల్లీలో మీడియా సమావేశం తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇలా ఎన్నడూ లేనివిధంగా పార్టీ ప్రకటించిన అభ్యర్థులకు వ్యతిరేకంగా అసంతృప్త జ్వాలలు చెలరేగడం కమల దళంలో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. రెండో జాబితా ప్రకటించిన తర్వాత పార్టీలో అసమ్మతి సెగలు మరింత ఎక్కువగా ఉంటాయనే చర్చ జరుగుతోంది. అయితే సొంతంగా బలం ఉన్న నేతలు లేకపోవడంతో ..రాష్ట్రంలో పాగా వేసేందుకు వలసతపై ఆధారపడుతోంది. లోక్‌సభ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో వారే స్వయంగా ఇతర పార్టీల నేతల దగ్గరికి వెళ్లి మంతనాలు జరుపుతున్నారు. పార్టీలో చేరితే టికెట్ పక్కా అంటూ హామీ ఇస్తున్నారు. బీఆర్ఎస్‌కు భవిష్యత్తులో లేదని వివరిస్తూ.. తామే ప్రధాన ప్రత్యర్థి అని నమ్మకం కలిగిస్తూ నేతల చేరికలను ప్రోత్సహిస్తున్నారు. ఈ క్రమంలో బీజేపీ లోక్‌సభ అభ్యర్థుల తొలి జాబితాలో రాష్ట్రంలోని తొమ్మిది సీట్లకు పోటీ చేయబోయే వారి పేర్లను ప్రకటించింది. అందులో జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్, నాగర్‌కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు కుమారుడు భరత్‌కు పార్టీలో చేరిన వెంటనే టికెట్లను ఖరారు చేసింది. దీంతో ఆయా స్థానాలపై ఆశలు పెట్టుకుని పార్టీని నమ్ముకున్న వారు ఆగ్రహంగా ఉన్నారు. బీజేపీ నేడో రేపో విడుదల చేసే రెండో జాబితాలో రాష్ట్రంలోని మిగిలిన సీట్లకూ అభ్యర్థులను ప్రకటించ నుంది. మొత్తం 17 స్థానాల్లో మిగిలిన మహబూబ్‌నగర్, మహబూబాబాద్, ఖమ్మం, ఆదిలాబాద్, వరంగల్, నల్లగొండ, పెద్దపల్లి, మెదక్ సీట్లకు అభ్యర్థులను ప్రకటిస్తారు. ఈ సీట్లలో అభ్యర్థిత్వం గురించి వినిపించే పేర్లలో ఏ ఒక్కరూ కూడా ఏళ్లకుఏళ్లుగా పార్టీని నమ్ముకుని ఉన్నవారు లేకపోవడం గమనార్హం. మహబూబా బాద్ నుంచి సీతారాం నాయక్, ఖమ్మం నుంచి జలగం వెంకట్రావు, ఆదిలాబాద్ నుంచి నగేశ్, నల్లగొండ నుంచి శానంపూడి సైదిరెడ్డి అభ్యర్థిత్వాలు ఖరారైనట్లు బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. ఈ నలుగురూ ఇటీవలే బీఆర్ఎస్ నుంచి కమలం పార్టీలో చేరారు. వరంగల్ టికెట్ బీఆర్ఎస్‌కు చెందిన మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్, పెద్దపల్లి టికెట్‌ను బీఆర్ఎస్‌తో అత్యంత సన్నిహితంగా ఉంటున్న మిట్టపల్లి సురేందర్‌కు ఇస్తారనే ప్రచారం జరుగుతోంది. మెదక్ సీటుకు రఘునందన్‌రావు.. మహబూబ్‌నగర్ స్థానం కోసం డీకే అరుణ, జితేందర్‌రెడ్డి పోటీపడుతుండగా.. వీరెవరూ బీజేపీలో కింది స్థాయి నుంచి పనిచేసుకుంటూ వచ్చిన వారు కాదు. ఇలాంటి పరిస్థితితో బిజెపి బ్రహ్మాండంగా దేశాన్ని అభివృద్ధి చేసిందని అంటే ఎవరు మాత్రం నమ్మగలరు. నిజంగానే అభివృద్ధి చేసివుంటే ..పార్టీ ఎంతగా ప్రజల్లోకి దూసుకోపోవాలి.

## పేటీఎం మాతృసంస్థ షేర్లు

ముంబయి,మార్చి13 : పేటీఎం మాతృసంస్థ వన్97 కమ్యూనికేషన్స్ షేర్లను ఫిబ్రవరిలో ఆరు మ్యూచువల్ ఫండ్లు పూర్తిగా విక్రయించాయి. మరో ఆరు ఫండ్లు కంపెనీలో తమ వాటాలను గణనీయంగా తగ్గించుకున్నాయి. మొత్తంగా గతనెలలో ఎంఎఫ్‌లు దాదాపు రూ.380 కోట్లు విలువ చేసే దాదాపు 91 లక్షల షేర్లను వదులుకున్నట్లు 'మనీకంట్రోల్' పేర్కొంది. ఆర్‌బీఐ ఆంక్షల తర్వాత పేటీఎంషేరు విలువ భారీగా పడిపోయిన విషయం తెలిసిందే. ప్రస్తుతానికి 18 మ్యూచువల్ ఫండ్ల దగ్గర రూ.1,426 కోట్లు విలువ చేసే పేటీఎం షేర్లు ఉన్నాయి. జనవరిలో 24 ఫండ్లు రూ.3,384 కోట్ల షేర్లను హోల్డ్ చేశాయి. ఫిబ్రవరిలో మహీంద్రా మనులైఫ్ మ్యూచువల్ ఫండ్ (15.16 లక్షల షేర్లు), క్వాంట్ ఎంఎఫ్ (6.13 లక్షల షేర్లు), బజాజ్ ఫిన్‌సర్వ్ ఎంఎఫ్ (2.1 లక్షల షేర్లు), జేఎం ÷నాన్షియల్ ఎంఎఫ్ (1.67 లక్షల షేర్లు), యూనియన్ ఎంఎఫ్ (1.15 లక్షల షేర్లు), బరోడా బీఎన్‌పీ పరిబాస్ ఎంఎఫ్ (17,000 షేర్లు) పేటీఎం నుంచి పూర్తిగా తమ పెట్టుబడులను ఉపసంహరించుకున్నాయి. మరోవైపు మోతీలాల్ ఓస్వాల్, ఆదిత్య బిర్లా సన్ లైఫ్, యూటీఐ, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, క్వాంట్, నిప్పన్ తమ వాటాలను గణనీయంగా తగ్గించుకున్నాయి. ఫిబ్రవరిలో పేటీఎం షేరు విలువ 50 శాతానికి పైగా పడిపోయిన విషయం తెలిసిందే. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై ఆర్‌బీఐ ఆంక్షలే అందుకు కారణం. కంపెనీ షేరు బుధవారం (13 మార్చి 2014) ఉదయం 11:44 గంటల సమయంలో 5 శాతం నష్టపోయి రూ.350.95 దగ్గర ట్రేడవుతోంది. ఆర్‌బీఐ ఆంక్షల కారణంగా ఈనెల 15 నుంచి పీపీబీఎల్ కార్యకలాపాలు నిలిచిపోనున్నాయి. ఈ నేపథ్యంలో వినియోగదార్లు యూపీఐ ద్వారా చెల్లింపులు జరిపేందుకు, పేటీఎం యాప్ వాడటాన్ని కొనసాగించేందుకు వీలుగా థర్డ్ పార్టీ అప్లికేషన్ ప్రొవైడర్ (÷ుఖంఖ) లైసెన్సును నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. మార్చి 15లోగా ఆ మేరకు అనుమతులు రావొచ్చని సమాచారం. ఈ విషయంపై ఎన్‌పీసీఐ వర్గాలు, పేటీఎం స్పందించలేదు.

# దేశ ప్రాధాన్యాలు గుర్తించడంలో కాంగ్రెస్ విఫలం

మూడవపేజీ తరువాయి..

భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుస్తుందన్నారు. బుధవారం రూ.1.25 లక్షల కోట్లు విలువైన సెమీకండక్టర్ వీటిని తయారుచేస్తున్నాయి. 21వ శతాబ్దం సాంకేతికత ఆధారంగా పనిచేస్తుంది. ఎలక్ట్రానిక్ చిప్ లేని గ్యా÷-జెడెట్స్‌ను పొందుతారని తెలిపారు. ఏఐ మిషన్‌లో భాగంగా సరికొత్త ఆవిష్కరణల కోసం భారత్ పనిచేస్తోందని, సాంకేతిక అభివృద్ధితోపాటు



ప్లాంట్‌లకు ప్రధాని మోడీ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఇందులోభాగంగా గుజరాత్‌లో రెండు, అస్సాంలో ఒకటి ఏర్పాటు కానున్నాయి. తొలిసారిగా 1960లో సెమీ కండక్టర్ల తయారీ కోసం భారత్ కలలు కన్నది. అప్పటినుంచి దేశాన్ని పాలించిన ప్రభుత్వాలు వాటి ప్రాధాన్యాన్ని గుర్తించలేకపోయాయి. భవిష్యత్తు అవసరాలకు తగినట్లు పెట్టుబడులు పెట్టలేకపోవడంతో ఈ రంగంలో భారత్ చాలా వెనకబడింది. కానీ, మా ప్రభుత్వం అభివృద్ధి చెందిన దేశాలతో సమానంగా సెమీకండక్టర్ల తయారీకి సిద్ధమైంది. ప్రపంచవ్యాప్తంగా కొన్ని దేశాలు మాత్రమే ఊహించడం కష్టం. మేడిన్ ఇన్ ఇండియా, డిజైన్ ఇన్ ఇండియా చిప్ ఎంతో దూరంలో లేదు. ఇతరులపై ఆధారపడకుండా భారత్ స్వయంసమృద్ధిగా ఎదగడంలో ఇది కీలకపాత్ర పోషిస్తుందని ప్రధాని తెలిపారు. భాజపా అధికారంలోకి వచ్చాక.. రక్షణ, బీమా, టెలికాం రంగంలో ఎఫ్‌డీఐలను ఆకర్షించేందుకు సరళతరమైన విధివిధానాలు రూపొందించినట్లు ప్రధాని తెలిపారు. ప్రస్తుతం మొబైల్ తయారీలో భారత్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద దేశంగా నిలిచేందుకు ఇవి ఎంతో దోహదం చేశాయన్నారు. సెమీ కండక్టర్ పరిశ్రమల ద్వారా దేశ యువత అధికంగా లబ్ధి దాన్ని అమలుచేయడంపైనా కేంద్రం దృష్టి సారించిందన్నారు. 2029 కల్లా ప్రపంచవ్యాప్తంగా సెమీకండక్టర్లు తయారుచేస్తున్న తొలి ఐదు దేశాల్లో భారత్ ఉంటుందని కేంద్ర టెలికాం, ఐటీశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. గుజరాత్‌లోని ధోలేలో జరిగిన సెమీకండక్టర్ ఎ÷-లాంట్ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2026 కల్లా తొలి దేశీయ చిప్ టాటా ఎలక్ట్రానిక్స్ ఎ÷-లాంట్ నుంచి ఉత్పత్తి అవుతుందని వెల్లడించారు. ఈ ప్లాంట్ ద్వారా 27 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందని తెలిపారు.

## సిఎఎ చట్టం రాజ్యాంగ విరుద్ధం

### మండిపడ్డ బెంగాల్ సిఎం మమతా బెనర్జీ
### సిఎఎపై అబద్దాల ప్రచారం
### విపక్షాలపై మండిపడ్డ రవిశంకర్ ప్రసాద్

కోల్‌కతా,మార్చి13: పౌరసత్వ సవరణ చట్టం-2019 (-సీఏఏను కేంద్రంలోని బీజేపీ సర్కారు నోటిఫై చేయడంపై బెంగాల్ సీఎం మమతా బెనర్జీ నిప్పులు చెరిగారు. సీఏఏ నిబంధనలు అస్పష్టంగా, రాజ్యాంగ విరుద్ధంగా, వివక్షాపూరితంగా ఉన్నాయని మండిపడ్డారు.. సీఏఏ చట్టబద్ధతపై తనకు నమ్మకం లేదని అన్నారు. ఎన్ఆర్‌సీ అమలుతో సీఏఏ ముడిపడి ఉన్నదని, ప్రజలను నిర్బంధ శిబిరాలకు తీసుకెళ్తారని, రాష్ట్రంలో సీఏఏ అమలును తాను అనుమతించబోనని తెగేసి చెప్పారు. 'సీఏఏ కింద పౌరసత్వం కోసం అప్లై చేసుకొనేటప్పుడు ఆలోచించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. ఇప్పటికే పౌరులుగా ఉన్నవారు మళ్లీ దరఖాస్తు చేసుకుంటే వారు వెంటనే శరణార్థులుగా మారిపోతారు. మళ్లీ కొత్తగా కమిటీ దయతలచి పౌరసత్వం ఇవ్వాల్సి ఉంటుందని మమత పేర్కొన్నారు. ఎవరైతే పౌరసత్వానికి అర్హులు కారో వారిని నిర్బంధ శిబిరాలకు తరలిస్తారని మమతా బెనర్జీ వెల్లడించారు. ఇది పౌరసత్వ హక్కులను లాక్కోవడానికి బీజేపీ పన్నిన పన్నాగమని అభివర్ణించారు. ఈ దేశంనుంచి క్రిస్టియన్లు, ముస్లింలు, నామశూద్రులను వెళ్లగొట్టే కుట్ర జరుగుతున్నదని, బెంగాల్?ను విభజించేందుకు బీజేపీ ప్రయత్నిస్తున్నదని మండిపడ్డారు. దీన్ని తాను జరగనివ్వబోనని స్పష్టం చేశారు. శరణార్థులకు పౌరసత్వం వస్తే తనకు సంతోషమేనని, తిరస్కరించిన వారికి తాను షెల్టర్ ఇస్తానని భరోసా ఇచ్చారు. పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ)పై విపక్షాలు అబద్ధాలను ప్రచారం చేసి.. మతపరమైన విద్వేషాలను సృష్టిస్తున్నాయని భాజపా ఎంపీ, మాజీ కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్ ఆరోపించారు. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఆరోపణలను ఆయన తిప్పికొట్టారు. ఈ చట్టం ప్రకారం ఎవరి పౌరసత్వాన్ని, ఉద్యోగాన్ని బలవంతంగా లాక్కోరని పేర్కొన్నారు. మూడు దేశాల్లో హింసకు గురైనా హిందు, జైనులు, సిక్కులే ఈ చట్టం కింద పౌరసత్వం పొందుతారు. వారికి చట్టబద్ధమైన మార్గాల్లో రక్షణ కల్పించడం నైతికంగా, రాజ్యాంగపరంగా, సాంస్కృతిక పరంగా విషయం కాదా..? ఓట్లపై అత్యాశతో కేజ్రీవాల్ ఎంతదూరం వెళ్లినా.. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఒక విషయాన్ని స్పష్టం చేశారు.

## సమాజం ఛీత్కరించినా కేసీఆర్‌కు బుద్ధిరాలే

మూడవపేజీ తరువాయి..

కెసిఆర్ మ్యాచింగ్ గ్రాంట్ ఎందుకు ఇవ్వలేదని బిజెపి ఎంపి బండి సంజయ్ ప్రశ్నించారు. కేంద్రం నిధులను కెసిఆర్ ఇతర కార్యక్రమాలకు మళ్లించారని, నిధుల మళ్లింపుపై గతంలో కేంద్రం లేఖలు రాసిందని, కేంద్రం రాసిన లేఖలకు అప్పటి ప్రభుత్వం ఎందుకు బదులివ్వలేదని బండి సంజయ్ నిలదీశారు. కరీంనగర్‌కు స్మార్ట్ సిటీ హోదా ఇచ్చిందని బిజెపి అని తెలియజేశారు. కేంద్రం మూడు సార్లు లేఖలు రాసినా కెసిఆర్ ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని అడిగారు. కేంద్రం స్మార్ట్ సిటీ ఇస్తే తామే తెచ్చామని కెసిఆర్ అబద్దాలు చెబుతున్నారని బండి సంజయ్ దుయ్యబట్టారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులే కరువయ్యారని... ఆ పార్టీలోని నేతలంతా ఇతర పార్టీలవైపు చూస్తున్నారని విమర్శించారు. మాజీ ఎంపీ వినోద్ కుమార్ నిజాయితీపరుడైతే రూ.500 కోట్ల విలువైన భూదాన్ భూముల స్వాధీనంపై నోరెందుకు మెదపలేదని కేసీఆర్‌ను సంజయ్ ప్రశ్నించారు. కేసీఆరే పెద్ద అవినీతిపరుడంటూ సంజయ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పాత అంశాలను తోడి సెంటిమెంట్ ను రెచ్చగొట్టేందుకు కేసీఆర్ కుట్ర చేస్తున్నారని ÷రైయ్యారు. భద్రాచలంలోని 7 మండలాలను ఏపీలో విలీనానికి ఓకే చెప్పిందే కేసీఆర్ అంటూ సంజయ్



ఆరోపించారు. అప్పట్రల్ 7 మండలాలు పోతే పోనీ... తెలంగాణ వస్తుంది కదా అన్నదే కేసీఆర్ అని అన్నారు. కరీంనగర్ కు స్మార్ట్ సిటీ నిధులు కేసీఆర్ ఇచ్చిండా?... కేంద్రం కదా మంజూరు చేసిందా అని సంజయ్ ప్రశ్నించారు. కేంద్రం స్మార్ట్ సిటీ కింద కేంద్రం రూ.196 కోట్లు మంజూరు చేస్తే రాష్ట్రం మ్యాచింగ్ గ్రాంట్ కింద అదనంగా రూ.196 కోట్లు ఆనాడు ఎందుకు విడుదల చేయలేదని నిలదీశారు. స్మార్ట్ సిటీ నిధులను కేసీఆర్ ప్రభుత్వం దారి మళ్లిస్తే తాను కేంద్రానికి ఫిర్యాదు చేశానని చెప్పారు.లక్ష ఓట్లతో లక్షణంగా ఓడిపోయిన చరిత్ర వినోద్ కుమార్ ది అని విమర్శించారు బండి సంజయ్. కేసీఆర్ ముఖాన్ని జనం ఛీత్కరించారు.. వినోద్ ముఖానికి ఓట్లు పడే పరిస్థితి లేదన్నారు. పార్లమెంట్ లో 106 సార్లు మాట్లాడి వినోద్ కుమార్ సాధించేదేమిటని ప్రశ్నించారు. కరీంనగర్ -వరంగల్, కరీంనగర్-జగిత్యాల, ఎల్కతుర్తి-సిద్దిపేట జాతీయ రహదారి విస్తరణకు నిధులెందుకు తీసుకురాలేదన్నారు. ఆ రోడ్ల విస్తరణ కోసం కేంద్రాన్ని ఒప్పించి దాదాపు రూ.5 వేల కోట్ల నిధులను తాను తీసుకొచ్చినని బండి తెలిపారు.

## బీజేపీ రెండో జాబితా విడుదల

మూడవపేజీ తరువాయి..

పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఆదిలాబాద్ సిట్టింగ్ ఎంపీ సోయం బాపురావు, మహబూబ్ నగర్ సీటు ఆశించిన జితేందర్ రెడ్డిలకు అధిష్టానం బిగ్ షాకిచ్చింది. మొత్తం 10 రాష్ట్రాలతో పాటు దాద్రా నగర్ హవేలికి సంబంధించిన అభ్యర్థులనూ బీజేపీ ప్రకటించింది. ఢిల్లీ(2), గుజరాత్(7), హరియాణా(6), హిమాచల్ ప్రదేశ్(2), కర్ణాటక(20), మధ్యప్రదేశ్(5), మహారాష్ట్ర(20), త్రిపుర(1), ఉత్తరాఖండ్(2), దాద్రా నగర్ హవేలి(1) స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. బీజేపీ ఇప్పటికే ఈ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితాని విడుదల చేసిన విషయం తెలిసిందే. మొత్తం 195 మంది అభ్యర్థులతో కూడిన ఆ తొలి జాబితాలో తెలంగాణ నుంచి మొత్తం 9 మంది చోటు సంపాదించారు. ఇప్పుడు తాజాగా ఆ పార్టీ 72 మంది అభ్యర్థులతో కూడిన రెండో జాబితాని విడుదల చేసింది. ఇందులో ఆరుగురు తెలంగాణ అభ్యర్థులు స్థానం దక్కించుకున్నారు. ఆదిలాబాద్‌లో సిట్టింగ్ ఎంపిని కాదని బిఆర్ఎస్ నుంచి వచ్చి చేరిన మాజీ ఎంపి గోడం నగేశ్‌కు స్థానం కల్పించారు. అలాగే మహబూబాబాద్‌లో కూడా మాజీ ఎంపి సీతారాం నాయక్ ఇటీవలే బిజెపిలో చేరగా ఆయనకు కూడా టిక్కెట్ కేటాయించారు. నల్లగొండలో మాజీ ఎమ్మెల్యే శానం సైదిరెడ్డికి టిక్కెట్ ఇవ్వడం గమనార్హం. ఇతర పార్టీల నుంచి వచ్చి చేరిన వారికే టిక్కెట్లు కేటాయించారు. అందరూ ఊహించినట్లుగానే మెదక్ ఎంపి సీటును రఘునందన్ రావుకు కేటాయించారు. ఇప్పటికే మల్కాజిగిరి స్థానాన్ని ఈటెల రాజేందర్‌కు కేటాయించారు. లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల రెండవ జాబితా ను భారతీయ జనతా పార్టీ బుధవారంనాడు ప్రకటించింది. 72 మందితో జాబితా విడుదల చేసింది. నితిన్ గడ్కరి, మనోహర్ లాల్ కట్టర్, అనురాగ్ ఠాకూర్, పీయూష్ గోయల్ , తేజస్వి సూర్య వంటి ప్రముఖులకు ఈ జాబితాలో చోటు దక్కింది. హర్యానా సీఎంగా మంగళవారంనాడు రాజీనామా చేసిన మనోహర్ లాల్ ఖట్టర్‌కు పార్టీ అధిష్ఠానం కర్నాల్ లోక్‌సభ సీటు కేటాయించింది. తొలి జాబితాలో చోటు దక్కని కేంద్ర మంత్రి, బీజేపీ దిగ్గజ నేత నితిన్ గడ్కరికి మరోసారి నాగపూర్ సీటు కేటాయించారు. పీయూష్ గోయల్ ముంబై నార్త్ నుంచి పోటీ చేయనున్నారు. కాగా, రెండో జాబితాలో చోటుచేసుకున్న మరికొంత



మంది ప్రముఖులలో అశోక్ తన్వర్ (సిర్సా), చౌదరి ధరమ్‌బీర్ సింగ్ (భివానీ -మహేంద్రగఢ్), రావు ఇంద్రజిత్ సింగ్ యాదవ్ (గురుగావ్), అనురాగ్ సింగ్ ఠాకూర్ (హమీర్‌పూర్), బీవై రాఘవేంద్ర (షిమోగా), బసవరాజ్ బొమ్మై (హవేరి), శోభా కరంద్లాజే (బెంగళూరు నార్త్), తేజస్వి సూర్య (బెంగళూరు సౌత్), భారతి ప్రవీణ్ పవార్ (దిండోరి), పంకజ్ ముండే (బీడ్), డీకే అరుణ (మహబూబ్ నగర్), త్రివేంద్ర సింగ్ రావత్ (హర్ద్వారా) తదితరులు ఉన్నారు. కాగా, 195 మందితో బీజేపీ ఇటీవల ప్రకటించిన తొలి జాబితాలో ప్రధాన మోదీ (వారణాసి), అమిత్‌షా (గాంధీనగర్), రాజ్‌నాథ్ సింగ్ (లక్నో), స్మృతి ఇరానీ (అమేథీ) తదితరులున్నాయి.

## బిఆర్ఎస్ అధ్యక్షపదవికి కోనప్ప రాజీనామా

మూడవపేజీ తరువాయి..

ఆయన బుధవారం రాజీనామా చేశారు. తాను గురువారం మంత్రి సీతక్క సమక్షంలో కాంగ్రెస్ లో చేరుతున్నట్లు చెప్పారు. కోనప్ప ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి, కాంగ్రెస్ లో చేరేందుకు సుముఖత వ్యక్తం చేశారు.

## భారీ నష్టాల్లో ముగిసిన సూచీలు

మూడవపేజీ తరువాయి..

నష్టాల్లోకి జారుకున్నాయి. సెన్సెక్స్ ఓ దశలో 1100 పాయింట్లకు పైగా నష్టపోయి చివరికి 900 పాయింట్ల నష్టంతో ముగిసింది. నిఫ్టీ 22 వేల దిగువకు చేరింది. ముఖ్యంగా రిలయన్స్, ఎన్టీపీసీ, ఎల్అండ్‌టీ వంటి ప్రధాన షేర్లలో అమ్మకాలు సూచీలను పడేశాయి. సెబీ చీఫ్ వ్యాఖ్యల నేపథ్యంలో స్మాల్, మిడ్ క్యాప్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సూచీ 5 శాతం, మిడ్‌క్యాప్ సూచీ 4 శాతం చొప్పున నష్టపోయాయి. బీఎస్ఈలో మదుపరుల సంపదగా పరిగణించే నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ దాదాపు రూ.13 లక్షల కోట్లు ఆవిరైంది. వాటి మార్కెట్ విలువ రూ.372 లక్షల కోట్లకు చేరింది. గత నెలలో దేశంలో




వినియోగదారుల ధరల ద్రవ్యోల్బణం రేట్ స్వల్పంగా తగ్గడంతోపాటు.. అంతర్జాతీయ మార్కెట్ లో ఉన్న పరిస్థితులే దేశీయ స్టాక్ మార్కెట్ల పతనానికి కారణంగా తెలుస్తోంది. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్.. 11 గంటల తర్వాత నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 72,515.71 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 906.07 పాయింట్ల నష్టంతో 72,761.89 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 338 పాయింట్లు నష్టంతో 21, 997.70 వద్ద స్థిరపడింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 82.85గా ఉంది. సెన్సెక్స్ 30లో ఐటీసీ, ఐసీఐసీఐ బ్యాంక్, కోటక్ మహీంద్రా, నెస్లే ఇండియా షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్టీపీసీ, టాటా స్టీల్, టాటా మోటార్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 82.98 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు 2,163 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి. స్టాక్ మార్కెట్లో పలు చిన్న, మధ్య స్థాయి కంపెనీల షేర్ల ధరలు బుడగల్లా పెరుగుతూ వస్తున్నాయని, అవి ఏమాత్రం సహేతుకంగా కనిపించడం లేదని మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ ఛైర్‌పర్సన్ మాధబి పురి బచ్ ఇటీవల పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ మ్యూచువల్ ఫండ్స్ స్మాల్‌క్యాప్ సెగ్మెంట్‌లో కొత్త సబ్‌స్క్రిప్షన్‌ను తాత్కాలికంగా నిలిపివేసింది. కొన్ని బ్రోకరేజీ సంస్థలు, ఇన్వెస్టర్లు కూడా సెబీ చీఫ్ వ్యాఖ్యలను సమర్థించడంతో ఆయా స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. మహదేవ్ బెట్టింగ్ యాప్‌పై దర్యాప్తు చేస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తాజా అడుగు సైతం మార్కెట్ల పతనాన్ని శాసించింది. దుబాయికి చెందిన హవాలా ఆపరేటర్ అయిన హరి శంకర్ టైబర్‌వాలా డీమ్యాట్ ఖాతాల్లో ఉన్న రూ.1100 కోట్లను ఈడీ సీజ్ చేసింది. టైబర్ వాలా, అతడికి చెందిన సంస్థలకు 30 లిస్టెడ్ కంపెనీల్లో పెట్టుబడులు ఉన్నాయి. దీంతో ఆయా స్టాక్స్‌లో అమ్మకాలు వెల్లువెత్తాయి. ఇటీవల కాలంలో స్టాక్ మార్కెట్లు భారీగా పెరిగాయి. ఈ నేపథ్యంలో ఆయా స్టాక్స్‌లో అమ్మకాలు కూడా మార్కెట్ల పతనానికి కారణమని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు.

## మహిళా ఓట్లే లక్ష్యంగా వరాల వర్షం

మూడవపేజీ తరువాయి..

సావిత్రీబాయి ఫూలే హాస్టల్ వంటి ఐదు గ్యారెంటీలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ స్థాయిలో జరిగే కొత్త రిక్రూట్‌మెంట్లలో సగానికిపైగా మహిళలకు ÷ుజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఈ మేరకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వివరాలు వెల్లడించారు. అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికుల నెలవారీ ఆదాయానికి కేంద్ర ప్రభుత్వ సహకారం రెట్టింపు చేయనున్నారు. మహిళలకు వారి హక్కులపై అవగాహనతో పాటు సాధికారత కల్పించేందుకు ప్రతి పంచాయతీలో ఒక పారాలీగల్ ప్రొఫెషనల్‌ను నియమించనుంది. శ్రామిక మహిళలకు సురక్షితమైన ఆవాసం కల్పించేందుకు జిల్లా ప్రధాన కార్యాలయంలో పనిచేసే మహిళలకు ఒక హాస్టల్‌ను నిర్మించనుంది. 'నారీ న్యాయ్' పేరుతో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఈ హామీని ప్రకటించారు. అటు మహారాష్ట్రలో 'భారత్ జోడో న్యాయ్‌యాత్ర'లో ఉన్న రాహుల్ గాంధీ కూడా ఈ గ్యారెంటీకి సంబంధించిన వివరాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇందులో మొత్తం ఐదు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రకటించింది.

## సిఎఎ అత్యంత ప్రమాదకరం

### దేశానికి అనర్థమన్న కేజ్రీవాల్

న్యూఢిల్లీ,మార్చి13:కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సిఎఎ చట్టాన్ని ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ వ్యతిరేకించారు.. బుధవారం ఇండియా కూటమి నేతలో కలిసి నిరసన వ్యక్తం చేశారు. సిఎఎ చాలా ప్రమాదకరమైనదని.. శాంతిభద్రతలు దెబ్బతింటాయని.. దొంగతనాలు, దోపిడీలు,అత్యాచారాలు పెరుగుతాయని అన్నారు. పాకిస్థాన్,బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ నుంచి మైనార్టీలకు పౌరసత్వం ఇవ్వబడుతుందని వ్రాయబడిందన్నారు. ఇండియా పేద దేశం.. స్వాతంత్ర్యానంతరం కంటే సీఏఏ చట్టం వల్ల వలసలు ఎక్కువ కానున్నాయన్నారు. మరోవైపు ఆప్ ప్రభుత్వ హయాంలో ఢిల్లీలో జరిగిన అభివృద్ధి, మౌళిక వసతుల కల్పన గురించి సీఎం కేజ్రీవాల్ మాట్లాడారు. గత తొమ్మిదేళ్లలో ఢిల్లీలో నీటి పైపులైన్లు గతంలో ఎన్నడూ వేయలేదన్నారు. ఆప్ ప్రభుత్వం వచ్చేనాటికి ఢిల్లీలో 4500 బస్సులు ఉండేవని.. ఇప్పుడు 8వేల బస్సులున్నాయన్నారు. అందరికోసం పనిచేస్తున్నాం. ఆస్పత్రులు మెరుగుపర్చామన్నారు కేజ్రీవాల్. ఢిల్లీలోని ప్రతి గల్లీలో మొహల్లా క్లినిక్ ఏర్పాటు చేశామన్నారు. ఇప్పుడు ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు సీఎం కేజ్రీవాల్.



**తెలంగాణ ప్రభుత్వం**
**తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ విభాగం సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం, MB సర్కిల్: ఆదిలాబాద్**
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండర్ నోటీస్ ఎన్ఐటి నం. 15 to 17/ SENB/ADB0/2023-24,Dt: 13.03.2024.**
మొత్తం పనుల సంఖ్య (03 సంఖ్యలు) **పనుల పేరు:** బాసర వద్ద 50 HP VT పంపుసెట్, సోంఖాస్ వద్ద 20 HP పంపుసెట్, ఆదిలాబాద్ BPT& అంకోలి వద్ద గ్రిడ్ కనెక్షన్లు. గ్రాంట్-SDF-2023-24, గ్రాంట్ ఆదిలాబాద్ మరియు నిర్మల్ జిల్లాల్లో మొత్తం **ECV: 39.17 లక్షలు**. కింద సంతకందారు ద్వారా టెండర్లు ఆహ్వానించబడ్డాయి. టెండరుదారులు **14.03.2024 మధ్యాహ్నం 03.00 గంటల నుండి** టెండర్ షెడ్యూల్‌లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు మరియు చివరి తేదీ NIT ఆన్‌లైన్‌లో ప్రచురించబడిన తేదీ నుండి (7) పనిదినాలు. మరిన్ని వివరాలను ఆన్‌లైన్‌లో ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ **www.tendertelangana.govin** లో చూడవచ్చు.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, MB సర్కిల్: ఆదిలాబాద్
**DIPR R.O. No. : 2995-DP/CL/ADVT/1/2023-24, Date: 13-03-2024**

# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 14-03-2024 | సంపుటి: 17 | సంచిక: 05 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## భారీ నష్టాల్లో ముగిసిన సూచీలు

**900 పాయింట్ల నష్టంతో ముగిసిన సెన్సెక్స్**

**దాదాపు రూ.13లక్షల కోట్లు ఆవిరి**



ముంబయి,మార్చి13 : దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ కుదుపునకు లోనయ్యాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. ఒక్కసారిగా భారీ మిగతా 2లో..

## బిఆర్ఎస్ అధ్యక్షపదవికి కోనప్ప రాజీనామా

**నేడు సీతక్క సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక**



కాగజ్‌నగర్,మార్చి13: లోక్ సభ ఎన్నికల వేళ బిఆర్ఎస్ కు దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. తాజాగా ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పార్టీ మారేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్ష పదవికి మిగతా 2లో..






# బీజేపీ రెండో జాబితా విడుదల

జాబితాలో 72 మందికి చోటు

తెలంగాణ నుంచి మరో ఆరుగురికి స్థానం

ఆదిలాబాద్‌లో సిట్టింగ్ ఎంపి సోమం బాపూరావుకు చేయి

మాజీ ఎంపి గోడం నగేశ్‌కు అవకాశం

మహబూబ్‌నగర్‌లో డికె అరుణ, మెదక్‌లో రఘునందన్

మహబూబాబాద్‌లో సీతారాం నాయక్...నల్లగొండలో సైదిరెడ్డి

పెద్దపల్లి నుంచి గోమాస శ్రీనివాస్

జితేందర్ రెడ్డిని పక్కన పెట్టిన బిజెపి అధిష్టానం

రెండో జాబితాలో ప్రముఖులకు చోటు

నితిన్ గడ్కరీకి నాగపూర్ సీటు కేటాయింపు

హర్యానా మాజీ సిఎం ఖట్టర్‌కు అవకాశం



న్యూఢిల్లీ,మార్చి13: బీజేపీ రెండో జాబితా విడుదలైంది. 72 మందితో కూడిన సెకండ్ లిస్టును ప్రకటించగా తెలంగాణ నుంచి ఆరుగురికి చోటు లభించింది. మెదక్ నుంచి రఘునందన్ రావు, నల్గొండ నుంచి సైదిరెడ్డి, పెద్దపల్లి నుంచి గోమాస శ్రీనివాస్, ఆదిలాబాద్ నుంచి గోడం నగేశ్, మహబూబాబాద్ సీతారం నాయక్, మహబూబ్ నగర్ నుంచి డీకే ఆరుణ పేర్లను బీజేపీ ప్రకటించింది. ఇప్పటికే ఫస్ట్ లిస్టులో 9 సీట్లకు అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ తాజా జాబితాతో తెలంగాణలో మొత్తం 15 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. వరంగల్, ఖమ్మం స్థానాలను పెండింగ్ లో పెట్టింది. వరంగల్ నుంచి ఆరూరి రమేష్ పేరు ఖరారు అయినప్పటికీ చివరి నిమిషంలో ఆయన కేసీఆర్ తో భేటీ అయ్యారు. ఇక ఖమ్మం నుంచి జలగం వెంకట్రావ్ పేరును మిగతా 2లో..

## కేంద్ర ఎన్నికల సంఘంలోకి ఇద్దరు కొత్త కమిషనర్లు

డాక్టర్ రాజేష్ కుమార్ గుప్తా, ప్రియాన్ష్ శర్మల నియామకం

కేంద్ర నిర్ణయానికి రాష్ట్రపతి ముర్ము ఆమోదముద్ర

న్యూఢిల్లీ,మార్చి13: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఖాళీగా ఉన్న స్థానాల్లో ఇద్దరు ఎన్నికల కమిషనర్లను ప్రభుత్వం నియమించింది. వీరి నియామకానికి సంబంధించి బుధవారం నాడు కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డాక్టర్ రాజేష్ కుమార్ గుప్తా (రిటైర్డ్ ఐఏఎస్), మిగతా 12లో..




## కాంగ్రెస్‌కు వరుస ఎదురుదెబ్బలు

**ఆదాయపుపన్ను శాఖ నోటీసులపై జోక్యం చేసుకోలేం**

**హైకోర్టు స్పష్టీకరణ**

న్యూఢిల్లీ,మార్చి13: లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. ఆదాయపు పన్ను వివాదంలో కాంగ్రెస్‌కు వరుస ఎదురుదెబ్బలు తగులుతూనే ఉన్నాయి. ఆదాయపు పన్ను మిగతా 12లో..

# ఆరూరి రమేశ్ ఇంటివద్ద హైడ్రామా

రమేశ్ మీడియా సమావేశాన్ని అడ్డగింత

పార్టీ మారవద్దంటూ ఎర్రబెల్లి, సారయ్యల వినతి

బలవంతంగా ఆరూరిని కారులో ఎక్కించుకుని వెళ్లిన ఎర్రబెల్లి

పెంబర్తి వద్ద ఎర్రబెల్లి కారును అడ్డుకున్న బిజెపి కార్యకర్తలు

కేసీఆర్‌తో ఆరూరి రమేశ్ భేటీ

తాను బిఆర్ఎస్‌లోనే ఉన్నానని వెల్లడి

అమిత్‌షాను కలవలేదని స్పష్టీకరణ





హన్మకొండ,మార్చి13: బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ ఇంటి వద్ద హైడ్రామా చోటుచేసుకుంది. బిజేపీలో చేరేందుకు నిర్ణయించుకుని, ప్రెస్ మీట్ పెట్టిన ఆరూరిని బిఆర్ఎస్ నేతలు ఎర్రబెల్లి దయాకరరావు, ఎమ్మెల్సీ సారయ్య తమ కారులో ఎక్కించుకుని తీసుకువెళ్లిపోవడంతో ఆరూరి అనుచరులు నిశ్చేష్టులయ్యారు. ఆరూరి బిజేపీలో చేరతారని కొంతకాలంగా వార్తలు వెలువడుతున్నాయి. వీటిని నిజం చేస్తూ మంగళవారం ఆయన హైదరాబాద్ లో అమిత్ షాను కలుసుకుని, పార్టీలో చేరేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈమేరకు తాను పార్టీలో చేరుతున్న విషయాన్ని మీడియాకు చెప్పేందుకు బుధవారం ఉదయం విలేఖరులను ఆహ్వానించారు. మరికాసేపట్లో సమావేశం మొదలవుతుందనగా, మిగతా స్టేట్ రౌండప్ లో



# దేశ ప్రాధాన్యాలు గుర్తించడంలో కాంగ్రెస్ విఫలం

సెమీ కండక్టర్ తయారీ పరిశ్రమ ఏర్పాటులో జాప్యం

రానున్న రోజుల్లో అగ్రగామిగా నిలవనున్న భారత్

సెమీకండక్టర్ ప్లాంట్‌లకు ప్రధాని మోడీ శంకుస్థాపన

న్యూఢిల్లీ,మార్చి13: దేశ భవిష్యత్తు అవసరాలు, ప్రాధాన్యాలను గుర్తించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ప్రధాని మోదీ విమర్శించారు. అందువల్లే దేశంలో సెమీకండక్టర్ తయారీ పరిశ్రమలు నెలకొల్పడంలో జాప్యం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో ఈ రంగంలో మిగతా 2లో..

## సిఎం కోసం త్వరలో హెల్ప్‌లైన్

**హోంమంత్రిత్వ శాఖ పోర్టల్‌ను సిద్ధం**

ఆన్‌లైన్‌లోనే మొత్తం ప్రక్రియ

న్యూఢిల్లీ,మార్చి13: పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ)-2019 కింద భారత పౌరసత్వం దరఖాస్తుదారుల కోసం త్వరలో హెల్ప్‌లైన్ ప్రారంభించనున్నట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ బుధవారం ప్రకటించింది. మిగతా 12లో..




## రెండు కారిడార్లలో ఢిల్లీ మెట్రో విస్తరణ

కేంద్ర కేబినేట్ ఆమోదం



న్యూఢిల్లీ,మార్చి13: కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఢిల్లీ మెట్రో విస్తరణకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. రెండు కొత్త మెట్రో కారిడార్లకు ఆమోదం తెలిపినట్టు కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ వెల్లడించారు. ఇందుకోసం కేంద్రం రూ. 8400 కోట్లు కేటాయించనున్నట్టు తెలిపారు. లజ్‌పత్ నగర్ నుంచి సాకేత్ ఉ బ్లాక్ వరకూ మొత్తం 8.4 కిలోమీటర్ల మేర ఈ కారిడార్‌లను మిగతా 12లో..

# మహిళా ఓట్లే లక్ష్యంగా వరాల వర్షం

నారీ న్యాయ్ గ్యారెంటీని ప్రకటించిన కాంగ్రెస్

పేద మహిళలకు ఏటా లక్ష రూపాయల బదిలీ

న్యూఢిల్లీ,మార్చి13: మహిళా ఓట్లే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ వరాల వర్షం కురిపించింది. స్త్రీల సంక్షేమమే లక్ష్యంగా నారీ న్యాయ్ గ్యారెంటీని ప్రకటించింది. లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ ఓటర్లను ఆకట్టుకునేందుకు కాంగ్రెస్ పార్టీ హామీల వర్షం కురిపిస్తోంది. తాజాగా మహిళలకు ప్రత్యేకంగా ఐదు గ్యారెంటీలను ప్రకటించింది. పేద కుటుంబాల్లోని మహిళలకు ఏటా రూ.లక్ష నగదును బదిలీ చేయనున్నట్లు వెల్లడించింది. దీంతోపాటు కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో కొత్తగా చేపట్టే నియామకాల్లో నారీమణులకు 50శాతం కోటా ఇవ్వనున్నట్లు తెలిపింది .ఈ పథకాల ద్వారా ఏటా పేద కుటుంబాలకు చెందిన మహిళలకు రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చింది. మహాలక్ష్మి, ఆధి ఆబది పూరా హక్, శక్తి కా సమ్మాన్, అధికార్ మైత్రి, మిగతా 2లో..



## మరో రెండు సీట్లకు కెసిఆర్ అభ్యర్థుల ప్రకటన

చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్‌కు అవకాశం

వరంగల్ స్థానంలో కడియం తనయ డాక్టర్ కావ్యకు ఛాన్స్

పార్టీ ముఖ్యనేతలతో చర్చించి నిర్ణం తీసుకున్న అధినేత

హైదరాబాద్,మార్చి13: వచ్చే లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మరో రెండు లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఖరారు చేశారు. వరంగల్ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ కడియం కావ్యను, చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పేర్లను ప్రకటించారు. మిగతా 12లో..

## సమాజం ఛీత్కరించినా కేసీఆర్‌కు బుద్ధిరాలే

**అబద్ధాలు, అభూత కల్పనలతో మభ్యపెట్టే యత్నం**

కరీంనగర్ సభలో కేసీఆర్ పచ్చిఅబద్ధాలు చెప్పారు

కేంద్రం నిధులిస్తే పక్కదారి పట్టించిన ఘనుడు

మండిపడ్డ బిజెపి ఎంపి బండి సంజయ్



కరీంనగర్,మార్చి13: కేసీఆర్ ను తెలంగాణ సమాజం ఛీత్కరించిన బుద్ధిరాలేదని బీజేపీ ఎంపీ బండి సంజయ్ విమర్శించారు. పచ్చి అబద్ధాలు, అభూతకల్పనలతో మళ్లీ ప్రజలను నమ్మించే యత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కరీంనగర్ కదనభేరి సభలోకేసీఆర్ మాట్లాడిన వ్యాఖ్యలకు సంజయ్ కౌంటర్ ఇచ్చారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బండి సంజయ్ మాట్లాడారు. కేంద్రం నిధులు ఇచ్చినా బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి మిగతా 2లో..

# బండరాయిని తొలగించి 25 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తాం



**రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

- ముంపు గ్రామాల కాళీ స్థలాలలో సోలార్ పవర్ ప్రాజెక్ట్ ను ఏర్పాటు చేస్తాం
- ఎంపీగా చల్లా వంశీ చందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి



మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 13 (ప్రజా జ్యోతి):

అత్యంత వెనుకబడిన మఖ్తల్ నియోజకవర్గం ప్రాంతాన్ని అన్ని విధాల ఆదుకుంటామని,విద్య వైద్యం సాగునీరు వంటి ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అడిగిన ప్రతి సమస్యను తమ సమస్యగా భావించి వాటి పరిష్కారానికై అహర్నిశలు కృషి చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.బుధవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం సంగంబండ గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రులు ఇద్దరిని బికేఆర్ ఫౌండేషన్ అధినేత బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు భారీ గజమాలతో సత్కరించారు. అనంతరం బీమా ప్రాజెక్టులో అంతర్భాగమైన సంగంబండ రిజర్వాయర్ లెఫ్ట్ లో లెవల్ కెనాల్ కోసం 500 మీటర్ల బండ తొలగించే పనులకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్ర రెడ్డితో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం సంగంబండ రిజర్వాయర్ ను సందర్శించి సంగంబండ గ్రామ సమీపంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజా దీవెన సభ స్థలికి చేరుకోగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున మంత్రులను ఎమ్మెల్యేలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ద కాలంగా ఓ చిన్న బండ రాయిని తొలగించలేకపోయిందని బండరాయి కారణంగా 25 వేల ఎకరాల పంట పొలాలకు సాగునీరు అందించలేక పోవడంతో ఈ ప్రాంత రైతులు అనేక ఇబ్బందులకు గురయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి బండ రాయిని తొలగించేందుకై కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి,ఎమ్మెల్యే శ్రీహరి వీరిద్దరూ కలిసి ఇట్టి విషయంలో భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో పాటు తనకు అనేకసార్లు బండరాయి కారణంగా 25 వేల ఎకరాల రైతులకు జరుగుతున్న నష్టాన్ని వివరించారని ఆయన తెలిపారు. కేవలం 12 కోట్ల రూపాయలు మంజూరు చేస్తే బండను పగలగొట్టి 25 వేలకు సాగునీరు అందించడం జరుగుతుందని గత ప్రభుత్వానికి ఎన్ని విధాల విన్నవించుకున్నా ఫలితం లేకపోవడంతోటే నేడు స్థానిక ఎమ్మెల్యే శ్రీహరి మాటను గౌరవిస్తూ ఈ ప్రాంత రైతులకు జరుగుతున్న నష్టాన్ని గుర్తించి



రాష్ట్ర ముఖ్యమంత్రి సూచన మేరకు 12 కోట్ల రూపాయలు మంజూరు



చేయాలని ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క స్థానిక

చేయడంతో పాటు నేడు బండ తొలగింపు పనులకు పూజలు చేయడంతో ఈ ప్రాంత రైతుల కళ్ళల్లో ఆనందం చూస్తుంటే ఇప్పుడే బండను తొలగించి రైతుల పొలాలకు నీరు అందించినంత ఆనందంగా ఉందని మంత్రి బట్టి విక్రమార్క అన్నారు. వాకిటి శ్రీహరి ఎన్నో ఏళ్లుగా శాసనసభ్యులుగా కావాలని ఎదురుచూసినప్పటికీ చూసి చూసి చివరికి ఈ ప్రాంత ప్రజల ఆశీర్వాదాలతో నేడు తన కల నెరవేరే విధంగా శాసనసభ్యులు కావడం హర్షనీయమన్నారు. ఎమ్మెల్యే వాకిలి శ్రీహరి శాసనసభ్యులుగా ఎన్నికైన నాటి నుండి ఏ ఒక్కరోజు విశ్రాంతి తీసుకోకుండా ప్రతిరోజు ముఖ్యమంత్రితో పాటు సంబంధిత ఇరిగేషన్ శాఖ మంత్రి ఆర్థిక శాఖ మంత్రులను కలిసి తమ మఖ్తల్ నియోజకవర్గ సమస్యలను పరిష్కరించవలసిందిగా కోరుతూనే ఉన్నారని తెలిపారు. వారికి తోడు చల్లా వంశీ చందర్ రెడ్డి సైతం మఖ్తల్ నియోజకవర్గ అభివృద్ధికై ఎన్నోసార్లు చెప్పడం జరిగిందని అన్నారు. వారిద్దరి ప్రయత్నానికి ఇందిరమ్మ రాజ్యం వారికి అండగా ఉంటూ మఖ్తల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు ముందుంటుందని తెలియజేశారు. సోనియాగాంధీ రాహుల్ గాంధీకి అత్యంత సన్నితులైనటువంటి వంశీచందర్ రెడ్డి ప్రజా సమస్యలను పరిష్కరించుటలో తానెప్పుడూ వెనుకంజ వేయలేదని అన్నారు. విద్యార్థి దశ నుండి రాజకీయ నాయకుని వరకు తాను ప్రజాసేవ చేస్తూనే వచ్చాడని తెలిపారు. పునరావాస గ్రామంలోని ముంపు గ్రామాలను ఖాళీ చేస్తే అట్టి ప్రాంతంలో సోలార్ పవర్ ప్రాజెక్టును ఏర్పాటు చేయడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తెలియజేశారు. ఎల్లప్పుడూ మీ గుండె చప్పుడు ప్రేమ అభిమానాలు ఇదేవిధంగా ఉండాలని ఆయన కోరారు. సంగంబండలో లెవెల్ కెనాల్ కు అడ్డంగా ఉన్న బండ రాయిని తొలగించి నీరు పాడుతుంటే చూడడానికి మా ఇద్దరిని పిలిచి మీతో పాటు భోజనాలు చేసే విధంగా ఏర్పాటు ఎమ్మెల్యేను కోరారు.

### ఎమ్మెల్యే శ్రీహరికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి...మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

నియోజకవర్గ అభివృద్ధికై ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని మీరు ఎలాంటి ప్రతిపాదనలు వచ్చినా తప్పకుండా వాటిని పరిష్కరించే విధంగా తాను ప్రయత్నం చేస్తానని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో కనివిని ఎరగని విధంగా ఇరిగేషన్ ప్రాజెక్టులను చేపడతామని ఆయన అన్నారు. గత పాలకులు నీళ్ల కోసం కాదు నీటి పేరుతో డబ్బులు దండుకున్న విషయం అందరికీ తెలిసిందే అని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు 2500 కోట్లు ఖర్చు చేసిన ఒక ఎకరాకు సాగునీరు అందించలేని దౌర్భాగ్య స్థితి బీఆర్ఎస్ ప్రభుత్వంలో కొనసాగిందని ఆయన మండిపడ్డారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుతో పాటు అసంపూర్తిగా ఉన్న కల్వకుర్తి బీమా నెట్టెంపాడు ప్రాజెక్టులను ఐదు ఏళ్లలో పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలియజేశారు. ఎన్నో ఏళ్లుగా కలగా మిగిలిన మఖ్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి 3000 కోట్ల నిధులు మంజూరు చేయించడంతో పాటు పనులను శ్రీకారం చుట్టబోతున్నామని తెలియజేశారు. దీంతో మఖ్తల్ నియోజకవర్గంలో మరో 30 వేల ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు అందించబోతున్నామని మంత్రి తెలియజేశారు. 2005 సంవత్సరంలో నాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ప్రాంతము సస్యశ్యామలంగా ఉండాలన్న ఆలోచన విధానంతో జలయజ్ఞం పేరుతో 60 వేల ఎకరాలకు సాగునీరు అందించే విధంగా ప్రాజెక్టును పూజ చేసి ప్రధాన కాలువలు పిల్ల కాలువ ద్వారా సాగునీటిని అందించడం జరిగిందని. కేవలము 500 మీటర్ల బండను తొలగించి 15 గ్రామాల అందించడానికి ప్రయత్నం చేయని అసమర్థ బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజలను ఎన్నో ఇబ్బందులకు గురి చేసిందని ఆయన మండిపడ్డారు. ముంపు గ్రామమైన సంగంబండ గ్రామానికి 18 రోజులలో 12 వేల కోట్లు మంజూరు చేస్తూ వారి ఖాతాలో జమ చేయడం జరిగిందని తెలిపారు. అలాగే ఉజ్జెల్లి గ్రామానికి 13 కోట్ల 34 లక్షల రూపాయలను కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. కొత్త గార్లపల్లికి కోటి 19 లక్షల రూపాయలను త్వరలో వారి ఖాతాలో జమ చేస్తామని కూడా ఈ సందర్భంగా తెలియజేశారు. నేరేడు కొంప గ్రామానికి రావలసిన అన్ని సౌకర్యాలను కల్పిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. అదేవిధంగా ఆర్ అండ్ ఆర్ సెంటర్ లైన్ అనుగొండ అంకెన్ పల్లి దాదన్ పల్లి గడ్డంపల్లి భూత్పూర్ గ్రామాలకు రావలసిన అన్ని బెనిఫిట్స్ ను త్వరలోనే చెల్లిస్తామని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలియజేశారు. సంగంబండ లెఫ్ట్ కెనాల్ కు అడ్డంగా ఉన్న అడ్డుగా ఉన్న బండను తొలగించి 19 సంవత్సరాల ఈ ప్రాంత ప్రజల కల నెరవేరబోతుందని చెప్పక తప్పదని మంత్రి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, పార్లమెంటు అభ్యర్థి సీడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి, జడ్పీ చైర్మన్ వనజ ఆంజనేయులు గౌడ్,డిసిసి అధ్యక్షుడు కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గవినోళ్ళ బాలకృష్ణ రెడ్డి,పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, జి. గోపాల్ రెడ్డి,జి.లక్ష్మారెడ్డి ,గడ్డంపల్లి హనుమంతు,కట్టా సురేష్ కుమార్, కట్ట వెంకటేష్, బోయ వెంకటేష్,బోయ రవికుమార్,బి.గణేష్ కుమార్, చంద్రకాంత్, రాజప్ప గౌడ,ఆనంద్ గౌడ్ గొల్లపల్లి నారాయణ, చెన్నయ్య సాగర్,యగ్నేశ్వర తదితరులు పాల్గొన్నారు.



## మంచి నీటి కోసం
# రోడ్డు ఎక్కిన దోరేపల్లి గ్రామస్తులు



నారాయణపేట జిల్లా ప్రతినిది
ప్రజాజ్యోతి మార్చి13

:నారాయణ పేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని దొరపల్లి గ్రామంలో మిషన్ భగీరథ నీరు రావ్వడం లేదని దొరేపల్లీ గ్రామ ప్రజలు రోడ్డు పై ధర్నా నిర్వహించారు.దొరేపల్లి గ్రామంలో గత10 రోజుల నుండి త్రాగడానికి నీళు రావడం లేదని రోడ్డుపై దాదాపు రెండు గంటల పాటు నిరసన తెలిపారు. ఇతర గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులకు గురయ్యారు.దోరేపల్లి గ్రామానికి పోలీసులు,అధికారులు చేరుకొని సంబదిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ధర్నాను విరమించారు.జిల్లా అధికారులు స్పందించి వెంటనే మిషన్ భగీరథ నీళ్లు వచ్చేలా చూడాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు.

# బాణసంచా కాల్చి,సంబరాలు జరుపుకున్న జోగులాంబ గద్వాల జిల్లా ఆర్యవైశ్యులు



గద్వాల్ (ప్రజా జ్యోతి) మార్చి13:

**జోగులాంబ గద్వాల జిల్లా ఆర్యవైశ్యులు** సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు మేడిశెట్టి బాలస్వామి. పట్టణ అధ్యక్షులు ఆలూరు బిలకంటి రాము మాట్లాడుతూ, ఆర్యవైశ్య కార్పొరేషన్ గురించి ఎన్నో ధర్నాలు,ఉద్యమాలు చేయడం జరిగింది.గత ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూడడం జరిగింది.దీని ఫలితమే ఇప్పుడు ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు.తెలంగాణ రెండవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన100 రోజులు కాకముందే మంత్రివర్గంలో మన ఆర్యవైశ్య కార్పొరేషన్ ఆమోదించడం చాలా సంతోషకరమైన విషయం అని కొనియాడారు. తొందరలోనే విధివిధానాలు ఖరారు చేసి కార్పొరేషనుకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.అందుకు కృతజ్ఞత భావంతో పాత బస్టాండ్ లోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఈరోజు బుధవారం సాయంకాలము 6 గంటలకు పాలాభిషేకంతో. బాణసంచాతో కృతజ్ఞత తెలిపారు.ఈ కార్యక్రమంలో గద్వాల్ పట్టణ ఆర్యవైశ్యులు ,అన్ని ఆర్య వైశ్య సంఘాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మానవపాడులో సీఎం చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం

**–మాట్లాడుతున్న మండల అధ్యక్షుడు జగన్మోహన్ నాయుడు.**



మానవపాడు, (ప్రజాజ్యోతి) మార్చి 13.

జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల కేంద్రంలోని, అలంపూర్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, మరియు ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు, తెలం గాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రప టానికి మాన వపాడు బస్టాండులో బుధవారం మండల అధ్యక్షుడు జగన్మో హన్ నాయుడు ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు.. ఈ సందర్భంగా జగన్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినందుకు ఘనంగా పాలాభిషేకం నిర్వహిం చడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల ప్రకారం కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీల పథకా లను ఒక్కొక్కటి అమలు చేస్తున్నట్లు కాంగ్రెస్ నాయ కులు, కార్య కర్తలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపు తూ సీఎం చిత్రపటానికి పాలా భిషేకం నిర్వ హిం చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రె స్ పార్టీ సీనియర్ నాయకుడు రమేష్ నాయుడు, సీని యర్ నాయకులు యు వెంకటన్న, శేఖర్, పుండుకూర శ్రీను, ప్రభాకర్, కలుకుంట్ల సుందర్ రాజు, కే సుందర్ రాజు, ఏలీయా,ఏ బూడిదపాడు రమేష్, సాగర్, సురేష్, దుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.?

# ముగిసిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు

మల్దకల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి) మార్చి 13 :

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సాధారణ పరీక్షలు ఈరోజుతో ముగిసినట్లు చీఫ్ సూపర్డెంట్ నరసింహులు, డిపార్ట్మెంటల్ అధికారి సత్యనారాయణ తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని ఫ్లయింగ్ స్కాడు తనిఖీ చేసి ప్రశాంతంగా జరుగుతుండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈరోజు ఇంట ర్మీడియట్ పరీక్షల్లో భాగంగా మొదటి సంవత్సరం రసాయ న శాస్త్రం మరియు వాణిజ్య శాస్త్రం పరీక్షలు జరిగినట్లు ఈ పరీక్షలకు గాను మొత్తం 132 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 128 మంది హాజరైనట్లు నలుగురు (4) గైర్హాజరు అయినట్లు తెలిపారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



అలంపూర్ (ప్రజాజ్యోతి) మార్చి 13:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం పాలాభిషేకం పాలాభిషేకం నిర్వహించారు. జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ మండలం భీమవరం గ్రామంలో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల ప్రకారం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీల పథకాలను ఒక్కొక్కటి అమలు చేస్తున్న ట్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తెలిపారు. సీఎం రేవం త్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామంలో సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎం సుధాకర్ రెడ్డి, మహే శ్వర్ రెడ్డి, నారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు, బాబు గౌడు, మధు, మైబులి, చిట్టెమ్మ, జయమ్మ, పుణ్యవతి, రామకృష్ణ, మౌలాలి, మద్దిలేటి, కొండన్న, యుగంధర్, నాగశేషులు, నరసింహ, రాజశేఖర్, రామకృష్ణ, మహిళా కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పట్టించుకోని అధికారులు దుర్వాసనకు రోగాల పాలవుతున్న స్థానిక నివాసులు



రఘునాథపల్లి, మార్చి 13 ప్రజాజ్యోతి : రఘునాథపల్లి మండలం మేకలగాట్టు గ్రామం లో బుధవారం ఉదయం గ్రామం నుంచి వచ్చే మురికి నీళ్లు నెలల తరబడి నుంచి కల్వర్ట్ చెత్త తో నిండి, అధికారులు పట్టించుకోకపోవడంతో బయటకు వెళ్ళవలసిన మురుగు నీళ్లు వెళ్లకుండా తమ ఇండ్ల లో కి వచ్చి తాము రోగాల బారిన పడుతున్నాము అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,అదేవిదంగా ఈ కల్వర్ట్ గ్రామపంచాయతీకి వెళ్లే దారిలోనే ఉంది అధికారులు వస్తూ పోతూ ఉంటారు కానీ ఇంతవరకు ఇది పట్టించుకునే నాధుడే లేడు అని ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేశారు, ఇది వెంటనే అధికారులు చర్య తీస్కొని తాగిన చర్యలు తీసుకోవలసిందిగా గ్రామస్థులు కోరుతున్నారు.

## ఉపాధి హామీ పనులను పర్యవేక్షించిన ఎంపీడీవో జయశ్రీ



మొగుళ్లపల్లి మార్చి 13(ప్రజాజ్యోతి ): మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని మాదిగ కుంటలో ఉపాధి హామీ పనులను పర్యవేక్షించిన ఎంపీడీవో జయ శ్రీ ఉపాధి కూలీలకు తగు సూచనలు చేశారు. ప్రభుత్వం చేపట్టినటువంటి ఉపాధి హామీ పనులను కొలతల ప్రకారం చేయాలని, అలా చేస్తేనే ప్రభుత్వం ప్రకటించిన రెండు వందల డెబ్బై మూడు రూపాయలు మీ ఖాతాలో పడతాయని తెలిపారు. కొలతల ప్రకారము పనిచేయని కూలీలకు ఎంత పని చేస్తే అన్ని రూపాయలు మాత్రమే పడతాయని ఆమె సూచించారు ఇప్పటికైనా ఉపాధి హామీ కూలీలు ప్రభుత్వం ప్రకటించిన కొలతల ప్రకారం పనిచేసి 273 రూపాయలు బ్యాంక్ ఖాతాలో పడేలా చూసుకోవాలని ఉపాధి హామీ కూలీలకు సూచించారు. అలాగే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకమును అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీఓ రాము, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## గుట్టు చప్పుడు కాకుండా అక్రమ ఇసుక రవాణా

**నిఘా కంటికి దొరకడంతో వాహనాలను సీజ్ చేసిన ఎస్సై ప్రసాద్**



భూపాలపల్లి బ్యూరో మార్చి 13 (ప్రజా జ్యోతి): మహాదేవపూర్ మం డల కేంద్రంలో గత కొన్ని నెలలుగా అక్రమ ఇసుక రవాణా చోటు చేసుకుంటుంది. మహాదేవపూర్ మండల కేంద్రంలో నడుస్తున్న క్వారీలలో వే బిల్ తో బయటకు వచ్చి మండల కేంద్రంలో ముంద స్తుగానే డంపు చేసుకున్న ఇసుకను అక్రమంగా అధికంగా లోడ్ చేసు కొని తరచు వెళుతున్నారని సమాచారం మేరకు ఎస్సై కే ప్రసాద్ మంగళవారం రోజున యధావిధిగా అక్రమార్కులు లారీలలో అధిక లోడు చేసుకుంటుండగా సంఘటన స్థలం చేరుకొని ఒడేటి భారత్ రెడ్డి, నంబర్ TS 25 T 2238 గల లారీ పట్టుకొని సీజ్ చేశారు. లారీ లో జేసిబి సహాయంతో లోడ్ చేయగా జెసిబి డ్రైవర్ పోతుగంటి సమ్మయ్య లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి వాహనాలను సీజ్ చేశామని ఎస్సై కే ప్రసాద్ తెలిపారు. ఎస్ ఐ ప్రసాద్ తో పాటు రెండవ ఎస్సై చక్రపాణి మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి చిత్రపటానికి పాలాభిషేకం

చిట్యాల( ప్రజా జ్యోతి)మార్చి 13, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మండల యూత్ అధ్యక్షులు అల్లం కొండ కుమార్ దళిత జిల్లా కన్వీనర్ ఏకు రవీందర్ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందుఇచ్చిన 6 గ్యారంటీల పథకాలను వంద రోజులలో శరవేగంగా అమలు చేస్తుందన్నారు. ఎస్సీ ఎస్టీలకు బీసీ మైనారిటీలకు సంక్షేమాల అమలులో పెద్దపీట వేస్తూ ఆర్థికంగా ముందుకు నడిపిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షులు గూట్ల తిరుపతి,జిల్లా మహిళా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య,ఏకు రవీందర్,మహేష్,నాగరాజు, రాజు, అజయ్, సమ్మయ్య, శ్రీనివాస్, సత్యనారాయణ, కుమార్, సదయ్య, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత గుడుంబా పట్టుకున్న ఎస్సై ప్రసాద్

భూపాలపల్లి బ్యూరో మార్చి 13 (ప్రజా జ్యోతి) : మహాదేవపూర్ మండల కేంద్రంలోని సూరారం గ్రామానికి చెందిన చల్ల శోభ అను ఆమె తన ఇంట్లో అక్రమంగా నిషేధిత గుడుంబాని విక్రయిస్తున్నారనే సమాచారం తో ఎస్సై ప్రసాద్ తన సిబ్బందితో వెళ్లి చల్ల శోభ ఇంట్లో సోదా చేయగా గుడుంబా దొరికినట్టు ఎస్సై తెలిపారు. పట్టుబడ్డ గుడుంబాను స్వాధీనం చేసుకొని చల్ల శోభ పై కేసు నమోదు చేశారు.ఇటువంటి గుడుంబా అమ్మకాలు పునరావృతం అయితే కేసులు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని ఎస్సై హెచ్చరించారు.

# ఘనంగా తెలుగు కవయిత్రి మొల్ల జయంతి



భూపాలపల్లి బ్యూరో మార్చి 13 (ప్రజాజ్యోతి): మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఐబీ గెస్ట్ హౌస్ లో శాలివాహన కుమ్మరి సంఘం నాయకులు సముద్రాల తిరుపతి ఆధ్వర్యంలో కుమ్మర ఆడ పడుచు తొలి తెలుగు కవయిత్రి మొల్ల 583వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించరు.ఈ కార్యక్రమానికి ముఖ్య అధితులుగా జెడ్పీటీసీ గుడాల అరుణ, వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వాలన చేసి, కవయిత్రి మొల్ల చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.మన పూర్వీకుల చరిత్రలు నేటి తరానికి స్ఫూర్తి నిస్తాయని,శాలివాహన కుమ్మర సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని సముద్రాల తిరుపతి అన్నారు.చరిత్రలో కుమ్మర స్థానం గురించి భవిష్యత్తు తరాలకు తెలిపి స్ఫూర్తి పొందలన్నదే మా ప్రయత్నం అన్నారు.

ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గుడాల అరుణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కటకం అశోక్ , పాక్స్ ఛైర్మన్ తిరుపతి రెడ్డి, సీనియర్ నాయకులు వామన్ రావు, కులసంఘం నాయకులు సముద్రాల తిరుపతి, గుడాల శ్రీనివాస్, పోతుగంటి సమ్మయ్య, కుమ్మర సంఘం యువజన నాయకులు పెద్దపెల్లి సందీప్ రాజ్, సముద్రాల రాజశేఖర్, పోతుగంటి నాగరాజు, గనపురం రాజయ్య, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నేతలు



దేవరుప్పుల మార్చి 13, (ప్రజాజ్యోతి): మండలం చిన్న మడూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మడికొండ కుమారస్వామి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ బుధవారం వారి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

వారి వెంట ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్య సజ్జన్ నాయక్, మండల యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు వంగ దశరథ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల సోమనర్సయ్య, ఈదునూరి రామచంద్రారెడ్డి, రాంపల్లి పరమేష్, రాంపెల్లి అశోక్, వాసర్ల వీరస్వామి, బొడిగే సమ్మయ్య, పరిధుల సోమయ్య, మేడ అంజయ్య, రెడ్డి రాజుల రమేష్, తోటకూరి రమేష్, లోడంగి రాజు, మధు, హరీశ్, దుర్గా ప్రసాద్, రాకేశ్, ఆకాశ్, భరత్, తదితరులున్నారు.

## మోడల్ స్కూల్ వద్ద బస్సు షెల్టర్ ఏర్పాటు

* స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన గుర్రాల లక్ష్మణ్



రఘునాథపల్లి, మార్చ్ 13 ( ప్రజాజ్యోతి): రఘునాథపల్లి మండలం వెల్ది మోడల్ స్కూల్ వద్ద విద్యార్థులకు బస్ షెల్టర్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న వారిని చూసి బస్ షెల్టర్‌ను ఏర్పాటుకై వెల్ది గ్రామానికి చెందిన సమాజ సేవకులు గుర్రాల లక్ష్మణ్ ముందుకు వచ్చాడు. బుధవారం వెల్ది గ్రామస్థులతో కలిసి బస్ షెల్టర్ కొరకై శంకుస్థాపన చేశారు. గతంలో గ్రామంలో గుర్రాల లక్ష్మణ్ ఎస్సి స్మశాన వాటికి వద్దా వాటర్ ట్యాంక్, గ్రామ అభివృద్ధికి రూ.10 వేల విరాళం, నేడు మోడల్ స్కూల్ విద్యార్థుల సౌకార్యర్థం బస్ స్టాండ్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పెండ్లి మల్లారెడ్డి, చెంచు రమేష్, పెదగొని ఉప్పలయ్య గౌడ్, పెద్దగోని యాదగిరి, రాసమల్ల కొమురయ్య, సింగపురం రవి, జీడికంటి రాములు, నూనెముంతల యాకస్వామి, గోనే సుధాకర్, మరికుక్కల రాజు, చెంచు మల్లారెడ్డి, భూపాల్ రెడ్డి, గాదెపాక యాదగిరి, కొయ్యడ స్వామి, పెండ్లి భాస్కర్ రెడ్డి, బత్తిని మల్లేష్, యాదిరెడ్డి, జీడికంటి నాగరాజు, గ్రామ పెద్దలు, యువకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మాది పేదల ప్రజల సంక్షేమ ప్రభుత్వం



- భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు
- మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

మొగుళ్లపల్లి, మార్చి 13 (ప్రజాజ్యోతి ): రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని, మాది పేదల ప్రజల సంక్షేమ ప్రభుత్వమని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఇస్సిపేట గ్రామంలో రూ. 20 లక్షలతో లక్కంరెడ్డి సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ.9.90 లక్షలతో శ్రీ రామాంజనేయ భజన మండలి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా రూ.10 లక్షలతో మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు పేద ప్రజల జీవితాలను ఉన్నత స్థాయిలో నిలబెట్టే విధంగా ఉన్నాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడి ఇంటి గడప తట్టాలని, అందుకు ప్రతి కార్యకర్త శ్రమించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎర్రబెల్లి పున్నం చందర్ రావు, తక్కళ్లపెల్లి రాజు,మండ రవీందర్ గౌడ్, పిడిసిల్ల ఎంపిటిసి దండ వెంకటేశ్వర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల సెక్రటరీ జనరల్ నడిగోటి రాము టౌన్ అధ్యక్షులు క్యాతరాజు రమేష్ కాంగ్రెస్ నాయకులు ఎండీ రఫీ, ఏలేటి శివారెడ్డి, పడిదల ప్రకాష్ రావు ఎల్లండి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను కలిసిన పల్లా సుందర్ రాం రెడ్డి



దేవరుప్పుల, మార్చి 13, (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును దేవరుప్పుల మండలం నీర్మల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లా సుందర్ రాం రెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయా కర్ రావుతో కలిసి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు రాజకీయ అంశాలతో పాటు, జిల్లా అధ్యక్ష పదవి నియామకం పై చర్చించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రైతులకు సారీ చెప్తే సరిపోదు నష్టపరిహారం చెల్లించాలి



దేవరుప్పుల మార్చి 13, (ప్రజాజ్యోతి): మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నీళ్ళ పై సరైన అవగాహన లేక రైతులకు సరైన సమయంలో ఎమ్మెల్యే నీళ్లు అందించలేకపోయారు అని ఆరోపించారు. రైతులకు సారీ చెప్తే సరిపోదు వ్యవసాయ అధికారులతో సర్వే చేపించి ఎండిపోయిన పంటలకు ఎకరాకి రూ.20 వేల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్, ధరావత్ రామ్ సింగ్ నాయక్, బస్వ మల్లేష్, చింత రవి, జోగు సోమ నరసయ్య, తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**- రాష్ట్ర మున్నూరు కాపు సంఘాలు**

ఖైరతాబాద్: మార్చి 13 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు ప్రకటిచడం పట్ల మున్నూరు కాపు సంఘాలు హర్షం వ్యక్తం చేసాయి. ఈ మేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ నిర్వహించిన సమావేశంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కొండా దేవయ్య పటేల్ మాట్లాడుతూ.. మున్నూరు కాపు సామాజిక వర్గం ప్రధాన డిమాండ్ అయిన మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయటం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి బిసి మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రులు సీతక్కకు, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, కొండా సురేఖ, మున్నూరు కాపు ముద్దుబిడ్డ ప్రభుత్వ విప్ అది శీనన్నకు, కాంగ్రెస్ పార్టీ 64 మంది ఎమ్మెల్యేలకు ఒక సీపీఐ ఎమ్మెల్యేకు తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కుల బాంధవుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.త్వరలో రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి మున్నూరు కాపు కుల సంఘాల సభ్యులతో నగరంలో పెద్ద ఎత్తున అభినందన సభ ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వాన్ని గౌరవించుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల రవికుమార్ పటేల్ (రాష్ట్ర మున్నూరుకాపు డెవలప్మెంట్ ఫోరం ) టండి సంజీవ్ పటేల్ (రాష్ట్ర మున్నూరుకాపు యువత ) చింతపండు మహేందర్ పటేల్ ( రాష్ట్ర కన్వీనర్ మున్నూరుకాపు సంఘం తెలంగాణ ) తదితరులు పాల్గొన్నారు.

## గౌరవల్లి ప్రాజెక్టును సందర్శించిన జిల్లా కలెక్టర్ మనుచౌదరి

హుస్నాబాద్, మార్చి 13 (ప్రజా జ్యోతి): హుస్నాబాద్ నియోజకవర్గం లోని గౌరవెల్లి ప్రాజెక్టును బుధవారం జిల్లా కలెక్టర్ మను చౌదరి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు డిఇ లు ప్రశాంత్, కరుణ శ్రీ లు ప్రాజెక్ట్ స్టేటస్, నిర్మించాల్సిన డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ మరి వాటికి అవసరమైన భూసేకరణ గురించి వివరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం గౌరవెల్లి ప్రాజెక్టుకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ప్రాజెక్ట్ నిర్మాణం దాదాపు పూర్తయినందున డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ నిర్మాణం ద్వారా అయ్యేల భూసేకరణ త్వరగా పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ అన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పద్మశాలి సంఘాలు కృతజ్ఞతలు



టేకుమట్ల మార్చి 13 ప్రజాజ్యోతి న్యూస్ తెలంగాణ రాష్ట్ర కాం గ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రి వర్గం తెలంగాణలోని పద్మశాలీల అభివృద్ధి కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు ఆడెపు సంపత్ ముఖ్యమంత్రి రే వంత్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలోని చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని వారు కోరినారు.

## సిఐని కలిసిన కాంగ్రెస్ యూత్ నాయకులు



చిట్యాల ప్రజా జ్యోతి)మార్చి 13, సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన డి మల్లేష్ ను మండల యూత్ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం పిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోమండల యూత్ అధ్యక్షులు అల్లం కొండ కుమార్,అందుగుల రాజు,కోపగాని శివ,చిరంజీవి,పటిక రాజు,నాగరాజు,రవీందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో పోషన్ పక్వాడ



చిట్యాల( ప్రజా జ్యోతి )మార్చి 13, మండలంలోని కొత్తపేట గ్రామంలో ఓషన్ పక్వాడ ప్రోగ్రాంలో భాగంగా అంగన్వాడి సూపర్వైజర్ జయప్రద,టీచర్ ఉమాదేవి దళిత కాలనీలో ఇంటింటా గృహ సందర్శనల ద్వారా పోషకాహార లోపాలను రక్తహీనత తగ్గించుటకు తీసుకోవలసిన ఆహార పోషకాలను వివరించారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత, మంచినీటి ప్రాముఖ్యత, కిచెన్ గార్డెన్ గురించి అవగాహన కల్పించారు బడి మానేసి ఇంటి దగ్గరే ఉన్న ముగ్గురు అమ్మాయిలకు తిరిగి స్కూలుకు పంపించేందుకు టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ ప్రిన్సిపాల్ బిక్షపతి తో ఫోన్లో సంభాషించారు. నలుగురు గర్భవతులకు కౌన్సిలింగ్ ఇచ్చి108 వాహనంలో ఆరోగ్య పరీక్షల కోసం న్యూట్రిషన్ కిట్టు కోసం ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. ఐసిపిఎస్రాజ్ కుమార్ టోల్ ఫ్రీ నెంబర్, బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు.

## సైడ్ కాలువ నిర్మాణపు పనులను ప్రారంభించిన ఎంపీపీ కళావతి



సంగెం, మార్చి 13,(ప్రజా జ్యోతి) మండలంలోని కుంటపల్లి గ్రామంలో మండల ప్రజా పరిషత్ 3.60 వేల నిధులతో సైడ్ కాలువ నిర్మాణ పనులను బుదవారం ఎంపీపీ కందకట్ల కళావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కళావతి మాట్లాడుతూ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు కందగట్ల నరహరి ,సొసైటీ డైరెక్టర్ జున్న కోరుమల్ల మాజీ సర్పంచులు కావటి వెంకటయ్య, ఎలుగోయా లింగయ్య, పంచాయతీ కార్యదర్శి ఎండీ వాజిత్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పెంతల ప్రతాప్, కాగితాల జగన్నాథ చారి, జున్న రాజమల్లు, దానం స్వామి, జున్న దేవేందర్, జున్న రాజు, జక్క దుడయ్య, చిర్ర సాంబరాజు, మొగిలి, చిర్ర సునీల్,పులిపాటి మధు,జుక్క చేరాలు, చిర్ర ప్రకాష్ జున్న రమేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం - సామాజిక వేత్త మారం శ్రీనివాస్

మిర్యాలగూడ, మార్చి 13, ( ప్రజా జ్యోతి ):
పద్మశాలీల సంక్షేమం, అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటుపై ప్రకటన చేయడం పట్ల మిర్యాలగూడ పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సామాజికవేత్త మారం శ్రీనివాస్, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు జెల్లా రాంబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి రామా రాంప్రసాద్



లు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం వారు మాట్లాడుతూ ఇప్పటివరకు ఉన్న కార్పొరేషన్లు కేవలం చేనేత ఆధారంగా ఉన్న పద్మశాలి,చేనేత కుటుంబాలకి మాత్రమే అందుబాటులో ఉండేవి. పద్మశాలి జనాభాలో అత్యధిక శాతం వృత్తి వెలువల ఉన్నారన్నారు.వారి సంక్షేమం అభివృద్ధి కోసం పలు చర్యలు తీసుకోవలసిందిగా గత ప్రభుత్వాలను అభ్యర్థిస్తూ వచ్చాం.ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం వృత్తి వెలుపల ఉన్న పద్మశాలీల ఆర్థిక, సామాజిక అభివృద్ధి కొరకు పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్పొరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సుమారు 40 లక్షల మంది పద్మశాలీలకు ఒక భరోసాగా పని చేస్తుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నామన్నారు. పద్మశాలి కార్పొరేషన్ పద్మశాలి కుల బంధువులకి, ప్రభుత్వానికి అనుసంధానంగా పనిచేస్తూ పద్మశాలి సమాజంలో అత్యంత వెనుకబడిన వారికి ఇండ్లు, చిన్నచిన్న వ్యాపారాలు పెట్టుకోవడానికి సబ్సిడీ లోన్లు, పద్మశాలి చేనేత కుటుంబాలకు 500 యూనిట్ల సబ్సిడీ కరెంటు ఉచితంగా కల్పించాలని, పద్మశాలి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలవాలని ఆశిస్తున్నామన్నారు.పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,సహకరించినమంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మాజీ విప్ ఈరవత్రి కుమార్ లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ పట్టణ మాజి ప్రధాన కార్యదర్శి జెల్లా బిక్షం, పట్టణ కోశాధికారి మసరం కృష్ణమూర్తి,తిరందాస్ విష్ణు, రావిరాల నాగేందర్, ముషం నరసింహ ప్రసాద్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టంతో చదివి ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలి - డాక్టర్ మునిర్ అహ్మద్ షరిఫ్

### విద్యార్థులకు ఉచితంగా పరీక్ష సామాగ్రి పంపిణీ

మిర్యాలగూడ, మార్చి 13, (ప్రజాజ్యోతి ):
విద్యార్థులు కష్టం తో కాకుండా ఇష్టం తో చదివి ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలని సామాజికవేత్త, జనయేత్రి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ అన్నారు.బుధవారం పట్టణం లోని బంగారి గడ్డ ప్రభుత్వ



పాఠశాలలో జనయేత్రి ఫౌండేషన్, ఎస్ ఎస్ ఫౌండేషన్ సయుక్తంగా విద్యార్థులందరికీ పరీక్ష ఫ్యాడ్ లు,పెన్నులు,ఐస్ మ్యాట్ లను ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వన్ టౌన్ ఎస్సై శ్రీను నాయక్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీను మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు రాసేందుకు ఏ విధమైన ఆందోళన చెందకూడదన్నారు. ఎగ్జామ్స్ సెంటర్ కి అరగంట ముందే చేరుకొని ఉండాలని అన్నారు.జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మునీర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గవర్నమెంట్ స్కూల్స్ లో తమ ఫౌండేషన్ తరుపున విద్యార్థులకు పరీక్ష సామాగ్రి ఉచితంగా అందజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమం లో ఎస్ ఎస్ ఫౌండేషన్ కార్యదర్శి శశిధర్, పాఠశాల హెచ్ ఎం శ్రీలక్ష్మి, ఉపాధ్యాయులు కాట వీర రాఘవులు, ఇందుమణి, ఎల్లమ్మ, రజని, సుకుమారి, విజయలక్ష్మి, షమీం అఖ్తర్ వెంకటయ్య,బంగారిగడ్డ కౌన్సిలర్ ఫర్జానా మోయిస్, ఖైరాలీ స్కూల్ కరస్పాండెంట్ అహ్మద్,అమీర్అలి,పోగుల సందిప్,యాదగిరి, సాయి, షాహీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఆర్యవైశ్యులు

తుంగతుర్తి మార్చి 13 (ప్రజాజ్యోతి)
ఆర్యవైశ్య సమాజానికి కార్పొరేషన్ ఏర్పాటుపై రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం పట్ల ఆర్యవైశ్య సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గాంధీచౌక్ వద్ద గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఓరుగంటి సత్యనారాయణ మాట్లాడుతూ...కార్పొరేషన్ ఏర్పాటుతో పేద వైశ్యులకు ఆర్థికంగా లాభం చేకూరుతుందని అయన పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ కోసం అనేక ఆందోళన చేసిన స్పందించలేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కార్పొరేషన్ ఏర్పాటుకు అనుకూలంగా నిర్ణయించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల ప్రధాన కార్యదర్శి ఈగ నాగన్న, కోశాధికారి మాశెట్టి వెంకన్న, భవన కమిటీ అధ్యక్షులు పాలవరపు సంతోష్, ఈగ లక్ష్మయ్య, బండారు నాగన్న, బండారు వినయ్, మహిళా అధ్యక్షురాలు, తల్లాడ సూర్య కళ, బిక్షం, ఉపాధ్యక్షులు తల్లాడ కేదారి, తల్లాడ శ్రీహరి, తల్లాడ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## ప్రణాళిక ప్రకారం తాగునీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలి

### ప్రజలందరికీ సక్రమంగా తాగు నీటిని సరఫరా చేసేందుకు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ చర్యలు తీసుకోవాలి

### రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్లగొండ మార్చి 13(ప్రజాజ్యోతి):
వేసవిలో నల్గొండ పట్టణముతో పాటు, జిల్లా ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకుండా ప్రణాళిక ప్రకారం అందరికీ తాగునీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన నల్గొండ సమీపంలోని పానగల్ లో ఉన్న 19.6 ఎం ఎల్ డి నీటి శుద్ధి కేంద్రాన్ని సందర్శించి వాటర్ ట్రీట్మెంట్ పనులను, తాగు నీటి సరఫరాను, పానగల్ నీటి శుద్ధి కేంద్రం ద్వారా సరఫరా చేస్తున్న తాగునీటి కెపాసిటీ, గ్రామాలు, నల్గొండ మున్సిపాలిటీ తో పాటు, ఇతర గ్రామాలకు నీటి సరఫరాను మిషన్ భగీరథ ఎస్ ఈ వెంకటేశ్వర్లు, ప్రజారోగ్య శాఖ అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సంవత్సరం వేసవిలో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని, అందువల్ల ఉన్న నీటితో ప్రజలందరికీ సక్రమంగా తాగు నీటిని సరఫరా చేసేందుకు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ చర్యలు పునరుద్ధరికరించి వాటి ద్వారా కూడా చర్యలు చేపట్టాలని రాష్ట్ర తాగునీటి సరఫరా





తీసుకోవాలని ఆయన ఆదేశించారు. జి. ఎడవల్లి,తెలకంటి గూడెం నీటి శుద్ధి కేంద్రాలను తాగునీటిని గ్రామాలతో పాటు, చండూరు మున్సిపాలిటీకి సరఫరా చేసే విధంగా తక్షణ ఇంజనీర్ ఇన్ చీఫ్ కృపాకర్ రెడ్డిని ఫోన్ ద్వారా ఆదేశించారు. మంత్రి వెంట రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డిఓ రవికుమార్, మిషన్ భగీరథ ఎస్ ఈ వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు ఉన్నారు.

## నల్గొండ మున్సిపాలిటీని ఉత్తమ మున్సిపాలిటీగా అభివృద్ధి

నల్లగొండ మార్చి 13(ప్రజాజ్యోతి):
నల్గొండ మున్సిపాలిటీని ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడంతో పాటు, నల్గొండ ను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం ఆయన నల్గొండ జిల్లా



కేంద్రంలోని నల్గొండ బైపాస్ రోడ్ వద్ద 55 కోట్ల రూపాయల వ్యయంతో విలీన గ్రామాలలో నిర్మించనున్న సిసి రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. ఎన్జీ కాలేజీ వద్ద కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న హెల్త్ అండ్ హైజిన్ స్ట్రీట్ ఫుడ్ కోర్టు పనులకు శంకుస్థాపన చేశారు. నల్గొండ జిల్లా అభివృద్ధికి అనేక పనులను చేపట్టినట్లు మంత్రి తెలిపారు. నల్గొండ మున్సిపాలిటీని ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం.... తాగునీరు, శానిటేషన్, గ్రీనరీపై మున్సిపాలిటీ ప్రత్యేక దృష్టి సారించాలి.... విలీన గ్రామాలలో 55 కోట్ల టిఎఫ్ ఐ డి సి నిధులతో నిర్మించనున్న డ్రైన్లు, సిసి రోడ్ల పనులకు నల్గొండ బైపాస్ రోడ్డులో శంకుస్థాపన పట్టణం తోపాటు చుట్టుపక్కల 326 కోట్ల రూపాయలతో పనులు నల్గొండ అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపడతాం 600 కోట్ల రూపాయలతో చేపట్టనున్న అవుటర్ రింగ్ రోడ్డు పనులకు వచ్చే నెలలో టెండర్లు పిలవనున్నాము 6 లైన్ల ఫ్లయ్ ఓవర్ బ్రిడ్జ్ రహదారి పనులను ఆగస్టు 15 నాటికి పూర్తి చేస్తాం నల్గొండ పట్టణ ప్రజలకు తాగునీరు, వినియోగించుకునే నీటికి ఇబ్బంది లేకుండా 10లక్షల లీటర్లు, 15 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన 2 వాటర్ ట్యాంక్ లను చేపట్టాం 20 కోట్ల రూపాయలతో నైపుణ్యాల అభివృద్ధి సంస్థను నిర్మిస్తున్నాము కోటి రూపాయల వ్యయంతో చేపట్టనున్న హెల్త్ అండ్ హైజిన్ ఫుడ్ స్ట్రీట్ పనులకు ఎన్జీ కళాశాల వద్ద మంత్రి శంకుస్థాపన 2000 మందికి భోజనం అందించే ఏర్పాటు హరే రామ హరే కృష్ణసహకారంతో అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా నార్కెట్ పల్లి లో 25 వేల మంది కూలీలు, విద్యార్థులు,పని చేసుకునే వారికి 5 రూపాయలకె భోజనం అందించే ఏర్పాటు.....ఆరు నెలల్లో ప్రారంభానికి చర్యలు రోడ్లు, డ్రైన్ల పనుల నాణ్యత విషయంలో ఇంజనీరింగ్ అధికారులు రాజీ పడొద్దు మంత్రి ఆదేశం, మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఖాళీలను భర్తీ చేస్తాం.....ఇటీవల నిర్వహించిన జాబ్ మేళాకు 12,000 మంది హాజరుకాగా, 6000 మందికి ఉద్యోగాలు ఇచ్చాము, మే, జాబ్ నెలలో మరో జాబ్ మేళాలను నిర్వహిస్తున్నాం మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, ఆర్ అండ్ బి ఎస్ ఈ రాజేశ్వర్ రెడ్డి ,ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## రైతు శ్రేయస్సే రేవంత్ రెడ్డి లక్ష్యం: ఎమ్మెల్యే మందుల సామెల్

### తుంగతుర్తి లో నూతన సొసైటీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మందుల

తుంగతుర్తి మార్చి 13 (ప్రజాజ్యోతి)
రైతు శ్రేయస్సే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన ధ్యేయమని





తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు.తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో రైతు సేవ సహకార సొసైటీ నూతన కార్యాలయాన్ని బుధవారం ఎమ్మెల్యే మందల సామెల్ ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజానికి ఎంతో సాయం చేస్తున్న అన్నదాతలకు మనమంతా అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. మారుమూల గ్రామంలోని రైతు కుటుంబం నుంచి వచ్చిన తనకు.. అన్నదాతల కష్టాలు తెలుసని చెప్పుకొచ్చారు.
తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక రైతు బిడ్డగా తెలంగాణ ప్రాంత రైతుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. రైతులు పెట్టుబడి కోసం ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించి అప్పులపాలు కాకుండా రుణాలు అందించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే సహకార సంఘాల ముఖ్య ఉద్దేశ్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, ఎంపీపీ గుండగాని కవితా రాములు గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ మోడెం శ్రీలత, సీఈవో వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, మహిళా కమిటీ జిల్లా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, సొసైటీ డైరెక్టర్లు, మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, జిల్లా నాయకులు రేతినేని శ్రీనివాసరావు, తో పాటు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలే నా ప్రాణం... అభివృద్ధి నా ధ్యేయం

### నేను మాటల మనిషిని కాదు.. చేతల మనిషిని

### కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధిలిఎమ్మెల్యే మందుల

తుంగతుర్తి మార్చి10 (ప్రజా జ్యోతి)
నన్ను ఈ ప్రాంత బిడ్డగా ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించిన ఈ నియోజకవర్గ ప్రజలే నాకు ప్రాణమని అభివృద్ధి పథంలో ఈ నియోజకవర్గాన్ని నడిపించడమే నా కర్తవ్యం అని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి సాధ్యపడుతుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ పేర్కొన్నారు.తుంగతుర్తి మండల కేంద్రం నుండి రావులపల్లి ఎక్స్ ఎక్స్ రోడ్డు తండా వరకు ₹20 కోట్ల వ్యయంతో చేపట్టనున్న రోడ్డు వెడల్పు మరియు పటిష్ట పరచుటకు బుధవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. పొట్ట కొచ్చిన వరి చేనుకు నీటికి ఎంత సంబంధం ఉంటుందో.. తుంగతుర్తి కి నాకు అంతటి బలమైన బంధం ఉందని అన్నారు.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.నియోజకవర్గ పరిధిలో గల పెండింగ్ పనుల పూర్తికి అవసరమైన నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని ఆవాసాలు, తండాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు జిల్లా మంత్రుల సహకారంతో కృషి చేస్తానన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఇప్పటివరకు నాలుగు గ్యారంటీలు రేవంత్ రెడ్డి అమలు చేసినట్లు తెలిపారు. ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేయడం కొరకు రాష్ట్రవ్యాప్తంగా ₹2500 కోట్ల రూపాయలను ప్రభుత్వం విడుదల చేసినట్లు తెలిపారు. నేను ఎమ్మెల్యే అయిన తర్వాత ఈ నియోజకవర్గ మొత్తానికి ఇప్పటివరకు ₹13 కోట్ల రూపాయల వ్యయంతో ఈజీఎస్ పథకంలో సీసీ రోడ్లు వేయించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో తుంగతుర్తిని అన్ని రంగాలలో మీ అందరి దీవెనలతో ప్రభుత్వ ఆశీస్సులతో అభివృద్ధి పరుచుకొందామని పేర్కొన్నారు. అనంతరం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల



కళాశాలలో ₹13.50 రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న సైన్స్ ల్యాబ్ కు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుండగాని కవితా రాములు గౌడ్, ఆర్ అండ్ బి జిల్లా అధికారి పద్మావతి, యుగంధర్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, మహిళా జిల్లా కమిటీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, పట్టణ అధ్యక్షులు రాంబాబు యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కిషన్ రావు, రేతినేని శ్రీనివాసరావు, ఓరుగంటి సత్యనారాయణ, మనోహర్ రావు,పెండెం రామ్మూర్తి,కృష్ణమూర్తి, గిరిధర్ రెడ్డి, గంగరాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు చేసి కఠిన చర్యలు

### ఆరోగ్య శాఖకు విరుద్ధంగా పరీక్షలు చేస్తే ఆర్ఎంపీలపై క్రిమినల్ కేసులు

### మంచ్యతండాకు చెందిన ఆర్ఎంపీ కృష్ణ నాయక్ పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన డిఎంహెచ్ఓ

తుంగతుర్తి మార్చి 13 (ప్రజాజ్యోతి)
లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా దావఖానాలో విలేకరులతో మాట్లాడారు.లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని అలాంటివి ఎవరైనా నిర్వహిస్తే ఎంతటి వారైనా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మండల పరిధిలోని మచ్చ తండ గ్రామ కి



చెందిన ఆర్ఎంపీ కృష్ణా నాయక్ చట్ట విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్టు మా దృష్టికి రావడంతో బుధవారం అతని ఇంటి వద్దకు వెళ్లి తనిఖీ చేయగా అక్కడ చట్ట విరుద్ధ పెయిన్ కిల్లర్ టాబ్లెట్ లతో పాటు యాంటీబయోటిక్స్ ఇంజక్షన్లు దొరకడంతో వాటిని సీజ్ చేసి అతనిపై తదుపరి చర్యల నిమిత్తం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈసమావేశంలో సూపరిండెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్, డాక్టర్ లింగమూర్తి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మీడియా అధికారి అంజయ్య ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీటి కొరతను దృష్టిలో ఉంచుకొని అందరూ బాధ్యతగా పనిచేయాలి

నల్లగొండ మార్చి 13(ప్రజాజ్యోతి):
ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు రాకుండా 3 నెలల పాటు మున్సిపల్, మిషన్ భగీరథ,ట్రాన్స్కో అధికారులు, కౌన్సిలర్లు బాధ్యతగా పనిచేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని బుధవారం ఆయన నల్గొండ మున్సిపాలిటీలో తాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరాలపై కౌన్సిలర్లు, అధికారులతో సమావేశమయ్యారు. వర్షాలు లేక ఈ సంవత్సరం బోర్లన్ని ఎండిపోయాయని, 3 నెలలపాటు ఉన్న నీటిని జాగ్రత్తగా వాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.



కర్ణాటకలో సైతం తాగునీటికి తీవ్ర సమస్య ఉందని, బెంగళూరు పట్టణంలో తగు నీటి సమస్య ఉందని, కర్ణాటక నుండి తెలంగాణకు తాగునీటిని తీసుకువచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో త్వరలోనే కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రిని కలవనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పరిస్థితులలో మున్సిపల్ అధికారులు తాగునీటితో పాటు, శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించకల్వర అన్నారు. 25 సంవత్సరాలలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడు రాలేదని, అందువల్ల నీటి కొరతను దృష్టిలో ఉంచుకొని అందరూ బాధ్యతగా పనిచేయాలని కోరారు. తాగునీటి సరఫరా విషయంలో నిధులకు ఎలాంటి ఇబ్బంది లేదని, ఎన్ని ట్యాంకర్లు కావాలన్నా తెప్పిస్తామని, అదే సమయంలో తాగునీటిని వృధా చేయవద్దని, జాగ్రత్తగా వాడాలని, అవసరమైతే ముడి నీటిని కూడా సరఫరా చేస్తామన్నారు. వేసవిలో విద్యుత్ సమస్య రాకుండా ముందే జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా సమస్యలు ఉన్నచోట తక్షణమే పరిష్కరించాలని, విద్యుత్ లైన్లు మార్చాల్సిన చోట, ట్రాన్స్ఫార్మర్లు, ఇతర మెటీరియల్ అవసరమైతే బడ్జెట్ ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని ఆయన విద్యుత్ అధికారులను ఆదేశించారు. పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ కొన్ని వార్డులలో తాగునీటికి ఇబ్బందిగా ఉందని, పట్టణంలో రోజు మార్చి రోజు 20 నుండి 30 నిమిషాలు తాగు నీరు వస్తున్నదని, కొన్నిచోట్ల లీకేజీలు అవుతున్నాయని, వాటిని అరికట్టాలని కోరారు. జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన మాట్లాడుతూ తాగునీటికి సమస్యలు ఉంటే అవసరమైతే అదనపు ట్యాంకర్లను పంపించి తాగునీటిని సరఫరా చేస్తామని, అయితే తాగునీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని, ప్రత్యేకించి తాగునీటిని వృధా చేయవద్దని, తోటలకు, గార్డెన్ కు, ఇల్లు శుభ్రం చేసుకునేందుకు, ఇతర పనులకు తాగునీటిని వాడవద్దని,వీటికి ముడి నీటిని సరఫరా చేస్తామని తెలిపారు. అంతకుముందు మిషన్ భగీరథ ఎస్ ఈ వెంకటేశ్వర్లు జిల్లాలో ప్రస్తుతం తాగునీటి సరఫరా పై వివరించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డిఆర్ఓ డి. రాజ్యలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, ట్రాన్స్కో ఎస్ ఈ చంద్రమోహన్, ఆర్డిఓ రవికుమార్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, కౌన్సిలర్లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## ప్రజల శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం....

ఫోటో : సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

రుద్రూర్, మార్చ్ 13 (ప్రజా జ్యోతి) : ప్రజల శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, బీసిల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని జిల్లా ఓబీసీ కార్యదర్శి పట్ల సురేష్ అన్నారు. బుధవారం రుద్రూర్ మండల కేంద్రంలోని బస్టాండ్



ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఓబీసీ కార్యదర్శి పట్ల సురేష్ మాట్లాడుతూ.. నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి 16 బీసి కులాల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజా శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, పార్వతి ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు ఇందూర్ కార్తిక్, మాశెట్టి శ్రీనివాస్, కుర్మాజీ సాయిలు, నిస్సార్, కమ్మరి శివ గాండ్ల శ్రీనివాస్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

ఫోటో విద్యార్థులకు పండ్లను అందజేస్తున్న దృశ్యం

రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 13 : ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను తాజా మాజీ సర్పంచ్ ఎకర్ పాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం




రెంజల్ మండలంలోని సాతాపూర్ ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో ఎమ్మెల్సీ కవిత జన్మదిన సందర్భంగా కేకులు కట్ చేసి విద్యార్థులకు పండ్ల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచ దేశాలకు పరిచయం చేసి, ప్రజల గొంతుక నిలిచిన తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు ఎమ్మెల్సీ కవిత గొప్పతనం అని చాటారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి హైమద్, గ్రామ అధ్యక్షులు భూమేష్, హైమద్ ,కురుమే సాయిలు, సంతోష్, సురేష్, నరేష్, జాడి సాయిలు, సురేష్, సాయిలు నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## బిడ్డ రాకేష్ రెడ్డి సినిమా డైలాగులు మార్చుకో

**- దమ్ముంటే నియోజకవర్గానికి నిధులు తీసుకురా..?**
**- అభివృద్ధికి సహకరించు.. లేదా నియోజకవర్గంలో తిరుగనీయం ఖబర్దార్.**
**- ప్రెస్ మీట్ లో ఆర్మూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బైండ్ల ప్రశాంత్.**

ఆర్మూర్ పొన్నాల(ప్రజాజ్యోతి ఆర్.సి)మార్చి13: ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం పివిఆర్ భవన్ లో ఆర్మూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బైండ్ల ప్రశాంత్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బైండ్ల ప్రశాంత్ మాట్లాడుతూ.. ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మిమ్మలి ప్రజలు అభివృద్ధి చేస్తారని గెలిపిస్తే మీరు మాత్రం సినిమా డైలాగులు కొడుతూ పబ్బం గడుపుతున్నారని ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ నాయకులను ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకునేది లేదని మీడియా ద్వారా ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డిని హెచ్చరించారు. బిడ్డ రాకేష్ రెడ్డి కాంగ్రెస్ నాయకుల గురించి ఇష్టానుసారంగా మాట్లాడతే నీకు పుట్టగతులు ఉండకుంట చేస్తామన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. నీకు దమ్ము ఉంటే నిధులు తీసుకురావాలని లేకపోతే అభివృద్ధి కి సహకరించాలే తప్ప తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డి గారిని విమర్శిస్తే ఆర్మూర్ నియోజకవర్గంలో మా యువజన కాంగ్రెస్ నాయకులు మిమ్మల్ని తిరగకుండా చేస్తాం అని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశానికి హాజరై టౌన్ ప్రెసిడెంట్ విజయ్ అగర్వాల్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ తిర్మన్ పల్లి నవనీత్ నియోజకవర్గ నాయకులు ఏడ్డిగారినిఖిల్ తోపారం భగత్ శ్రవణ్.రాజ శేఖర్,గుండు హరీష్,అల్జా పూర్ కిరణ్, వినోద్.శుశాంత్.తదితరులు పాల్గొన్నారు

## సీఎం రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మున్నూరుకాపు కోఆర్డినేటర్ మల్యాల నర్సారెడ్డి.

ఆర్మూర్(ప్రజాజ్యోతి ఆర్.సి) మార్చి13: మున్నూరుకాపు ఫైనాన్స్ కార్పొరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిన్న సాయంత్రం రాష్ట్ర క్యాబినెట్ సమావేశం అనంతరం ప్రకటించడం జరిగిందని, అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి అలాగే రాష్ట్ర బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు ఆర్మూర్ వాసి మున్నూరుకాపు కోఆర్డినేటర్ మల్యాల నర్సారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు మీడియా ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా మున్నూరుకాపు కోఆర్డినేటర్ మల్యాల నర్సారెడ్డి మీడియా తో మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల ముందు మున్నూరు కాపు కార్పొరేషన్ గురించి అసెంబ్లీలో మాట్లాడిన దుద్దిల్ల శ్రీధర్ బాబు లకు మున్నూరు కాపు ముద్దుబిడ్డ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కార్పొరేషన్ కోసం కృషి చేశారని మీడియా ద్వారా రాష్ట్ర మున్నూరు కాపు



ముద్దుబిడ్డలకు గుర్తు చేస్తూ వివరించారు. అలాగే దేవదాయ శాఖ మంత్రి కొండా మురళి సురేఖ,శిశు శాఖ మంత్రివర్యులు సీతక్క, కాంగ్రెస్ పార్టీ 64 మంది ఎమ్మెల్యేలల తో పాటు సిపిఐ ఎమ్మెల్యే పది సంవత్సరాల నుండి మున్నూరుకపు కార్పొరేషన్ కొరకై హహర్నిషలు కష్టపడి ఈ కార్పొరేషన్ రావడానికి కారణమై సహకరించిన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్మూర్ ప్రాంతంలో అత్యధిక మున్నరుకాపు కులస్తులు ఉన్న ఆర్మూర్ నియోజకవర్గంలో మున్నురుకాపులకు ఏళ్ళవెళ్ళలో కృషి చేస్తున్న ఆర్మూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి డైనమిక్ లీడర్ ప్రొద్దుటూరి వినయ్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కుల బాంధవులందరి తరపున ఆర్మూర్ నియోజకవర్గ మున్నురుకపుల తరుపున కృతజ్ఞతతో ఋణపడి ఉంటామని మున్నురుకాపు ఆర్మూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ మల్యాల నర్సారెడ్డి తెలిపారు.

## బిఆర్ఎస్ నందిపేట్ మండల అధ్యక్షులు మచ్చర్లసాగర్ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు..

ఆర్మూర్/నందిపేట్ (ప్రజాజ్యోతి ఆర్)మార్చి13: నందిపేట్ మండల భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో నిజాంబాద్ జిల్లా ఎమ్మెల్సీ,భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గారి జన్మదిన సందర్భంగా స్థానిక నందికేశ్వర ఆలయంలో పంచ లోహ ద్రవ్యాలతో అభిషేకం,అర్చన నిర్వహించారు. కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకొని, కార్యకర్తలంతా స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా నందిపేట్ మండల భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు మచ్చర్లసాగర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కూతురుగా విదేశాల్లో ఉండి విలాసవంతమైన జీవితం గడపకుండా ప్రజలతో మమేకమై, ప్రజా సమస్యలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల కోసం నిరంతరం పాటుపడుతూ.. దేశంలోనే ప్రతిభావంతురాలైన నాయకురాలుగా వివిధ భాషల్లో అనర్గళంగా మాట్లాడుతూ తన వాక్చాతుర్యంతో జాతీయ అంతర్జాతీయ సదస్సులో పాల్గొంటూ భారత నాయకుల విశిష్టతను ప్రపంచానికి తెలియచేసిన అద్భుతమైన నాయకురాలు కవిత అని తెలుపడం జరిగింది... దూరదృష్టి, దేశ చరిత్ర ఈ దేశంలోని మేధావులు మహాపురుషుల పట్ల



భక్తి భావన కలిగి దేశ సామాజిక సమరసతను చట్టసభల సాక్షిగా కీర్తించిన వ్యక్తి కవితని తెలిపారు. కవితమ్మ జన్మదినం సందర్భంగా నందిపేట్ మండలం ఉమ్మడ గ్రామంలో దురదృష్టవశాత్తు అగ్నిప్రమాదంలో దుకాణాన్ని కోల్పోయిన వ్యక్తికి చేయూతను అందించడం జరిగింది. ఆయనకు దుకాణ సామాగ్రిని అందించి కవితమ్మ జన్మదినాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నందిపేట్ మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ హుస్సేన్, మాజీ ఉ



పసర్పంచ్ భరత్, హుస్నావుద్దీన్, మాజీ ఎంపీటీసీ హైమత్ ఖాన్,ఫేమస్ జోరుపూర్ ఇమ్రాన్, మైనార్టీ విభాగం అధ్యక్షులు పాషా, హద్వాల వినయ్, చెపుర్ వినీత్, నాగ శివ, రమేష్, చరణ్, బబ్లు, బాలు, శ్రీనాథ్, సంతోష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్మూర్ కాంగ్రెస్ అసెంబ్లీ ఇంచార్జి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర సీఎం, డిప్యూటీ సీఎం, ఆర్టీసీ మంత్రి చిత్రపటానికి పాలభిషేకం.

ఆర్మూర్ పొన్నాల(ప్రజాజ్యోతి ఆర్.సి) మార్చి13: ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ డిపో వద్ద సీఎం రేవంత్ రెడ్డి కి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కు, రాష్ట్ర ఆర్టీసీ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ లకు కాంగ్రెస్ పార్టీ నాయకులు డైనమిక్ లీడర్ ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి ఆర్టీసీ ఉద్యోగులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్లు పాలాభిషేకం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగులకు 21శాతం పిఆర్సి ప్రకటించడం పట్ల సుమారు 53,000 మంది సిబ్బందికి మరియు కార్మికులకు లబ్ధి చేకూరిందని కార్మికులు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఆర్మూర్ మున్సిపల్ ఇంచార్జ్ చైర్మన్ షేక్ మున్ను, ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు సాయిబాబా గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన ఆర్టీసీ కార్మికులు సిబ్బంది పక్షాన ఎప్పుడూ ఉంటుందని చెప్తూ



ఆర్టీసీ ఉద్యోగులకు సుమారు 4000 నుండి 7000 రూపాయల వరకు ఒక్కొక్కరికి లబ్ధి చేకూరుతుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జ్ చైర్మన్ షైక్ మున్ను, ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు సాయిబాబా గౌడ్, శ్యాం గౌడ్, సాజిద్, నల్ల రవీందర్ రెడ్డి, జిమ్మీ రవి,భుపేందర్,నటరాజ్, అభినవ్, భగత్ పిట్టు,ఎస్ కే బబ్లు, మోయిన్, ఆర్మూర్ పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆర్మూర్ ఏసిపి,ఆర్డీవో ల దిష్టి భొమ్మ దగ్ధం

**-ఫ్రెండ్లీ పోలీసింగ్ మరిచిన ఆర్మూర్ ఏసిపి, ముక్కల్ ఎస్సై.**
**-ప్రజాపంథా నాయకుల అరెస్టులను ఖండించండి.**
**-భీంగల్ పోలీష్ స్టేషన్ లోనే ఆహారం తీసుకోకుండా నిరసనకు దిగిన ప్రజా పంథా నాయకులు..**
**-రాష్ట్ర నాయకులు వి.ప్రభాకర్ పై ముక్పల్ ఎస్ఐ దురుసు ప్రవర్తనను ఖండిస్తూ సస్పెండ్ చేయాలి**

ఆర్మూర్ (ప్రజాజ్యోతి ఆర్.సి)మార్చి13: ఆర్మూర్ డివిజన్ కేంద్రంలో ఉన్నటువంటి మోర్తాడ్, కమ్మర్పల్లి, భీంగల్ మండలాల మీదుగా నేషనల్ హైవే మంజూరు అయింది. ఈ రహదారి నీ ప్రస్తుతం ఉన్న రహదారి ద్వారా కాకుండా పంట పొలాలకు నష్టం జరిగే విధంగా సేద్యం చేస్తున్న పొలాల నుండి రోడ్డు వేయడం ద్వారా నష్టం జరుగుతుందని, రైతులు నష్టపోతారని గత కొన్ని రోజులుగా రైతులు ధర్నాలు చేస్తే దానికి మద్దతుగా సీపీఐ ఎం ఎల్ ప్రజాపంథా పార్టీ నిలబడితే,ఆర్డీవో ప్రజాభిప్రాయ సేకరణ అంటూవారి సమక్షంలో సమావేశం నిర్వహించిన సందర్భంలో వారికి అండగా వెళ్లిన సిపిఎంఎల్ ప్రజాపంథా పార్టీ నాయకులను ఆర్డీఓ రెచ్చగొట్టే విధంగా వాక్యాలు చేస్తూ ,పోలీసులు దురుసుగా ప్రవర్తిస్తూ..ఆర్మూర్ ఏసిపి,ఆర్డీవో అధికారులు నాయకులను పోలీసులతో దురుసుగా ప్రవర్తించి వారిని అరెస్టు చేయడం అప్రజాస్వామ్యమైన చర్య కావున దీన్ని వ్యతిరేకిస్తూ ఆర్మూర్ సిపిఐ ఎంఎల్ సబ్ డివిజన్ నాయకులు.. ఎసిపి,ఆర్డీవో గారి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సబ్ డివిజన్ నాయకులు ఆకుల గంగన్న. అనిల్ కుమార్ లు మాట్లాడుతూ.. ఇప్పటికే మోర్తాడ్ ,కమ్మర్పల్లి, ప్రాంత రైతులు రైల్వే కోసము వరుద కలువ,కోసము తమ భూములను త్యాగం చేసి నష్టపోయినప్పటికీ ఇప్పుడు నేషనల్ హైవే పేరు మీద వారి భూములను కూడా అక్కడి నుండే సేకరిస్తామని అనడంతో ఆ విషయాన్ని వాళ్ళు వ్యతిరేకిస్తూ ఊరు మధ్య నుండి పాత రోడ్డు నే నేషనల్ హైవేగా చేసుకోమన్న కూడా చేసుకోకుండా ఒక నియంత ఆదేశాలతో, వాళ్ళు అన్నదే కావాలి అనే ఒక అనలోచలన తో అధికారులు అదే ధోరణితో వాళ్లు పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అన్న విధంగా ప్రజల మాటలు పట్టించుకోకుండా రైతుల బాధను పట్టించుకోకుండా చేస్తున్న విషయాన్ని వ్యతిరేకిస్తూ ప్రజాపంథా సిపిఐ ఎంఎల్




నాయకులు వారికి అండగా నిలబడితే వారిని అరెస్టు చేయించడం, దుర్భాసలాడించడం జరిగింది, అదే విధంగా సిపిఐ ఎంఎల్ ప్రజా పంట రాష్ట్ర నాయకులు వి ప్రభాకర్ పై ముక్కల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చాలా దుర్భసలు అడటం, ఫ్రెండ్లీ పోలీస్ అనే పదానికి విరుద్ధంగా ఫ్రెండ్లీ పోలీస్ అంటే ప్రజలను తిట్టడం ప్రజలను అణిచివేయడం అనే చందంగా చేయడం జరిగింది, ఆర్మూర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ)కూడా అల చేయడం ఇది పూర్తిగా అప్రజాస్వామ్య వ్యతిరేకమని వెంటనే చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఈ సంఘటనలు వ్యతిరేకిస్తూ పోలీసులు వెంటనే సిపిఎంఎల్ ప్రజాపంథా నాయకులకు క్షమాపణలు చెప్పాలి వారి మీద పెట్టిన కేసులను ఎత్తివేయాలి వారిని విడుదల చేయాలని అన్నారు , అదేవిధంగా భీంగల్ పోలీస్ స్టేషన్లో ఈ అరెస్టును నిరసిస్తూ ఆహారం తీసుకోకుండా స్టేషన్లోనే నిరసన వ్యక్తం చేస్తున్నరని అన్నారు
ఆర్మూర్ కేంద్రంలో వారి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగిందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిడిఎస్యూ మండల అధ్యక్షులు ప్రణయ్,సిద్ధార్థ ,మహేష్, రిసెంద్ర, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు

## ఇంటి పనులను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా చెల్లించాలి

ఫోటో టాక్సను వసూలు చేస్తున్న అధికారులు

రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 13 : గ్రామాలలోని ఇంటి పనులను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా చెల్లించాలని ఎంపీడీవో శంకర్ అన్నారు. బుధవారం రెంజల్ మండలంలోని



దుపల్లి గ్రామంలో ఇంటి పన్నుల వసూళ్ల స్పెషల్ డ్రైవ్ కార్యక్రమ నిర్వహించారు. ఇంటి పనులను చెల్లించినట్లయితే గ్రామ అభివృద్ధికి ఆర్థికంగా దోదపడతాయన్నారు. స్పెషల్ డ్రైవ్ లో ఇంటి పనులను వసూలు చేయగా 54వేల రూపాయల వరకు వసూలు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ గౌస్ ఉద్దీన్, సూపర్డెంట్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు సాయిలు, శ్రీకాంత్ ,శివ కృష్ణ, కరోబార్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు ప్రణాళికతో చదవాలి

**-పరీక్షల పట్ల భయాన్ని తొలగించాలి**
**-మండల విద్యాధికారి వెంకటేశం**

నాగిరెడ్డిపేట మార్చి 13 (ప్రజా జ్యోతి) పదవ తరగతి విద్యార్థులు ప్రణాళిక రూపొందించుకొని చదవాలని పరీక్ష పట్ల భయాన్ని తొలగించాలని మండల విద్యాధికారి వెంకటేశం తెలిపారు బుధవారం మండలములోని ఆత్మకూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు



ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలంటే భయం ఒత్తిడికి గురికాకుండా ఇష్టంతో చదవాలని సూచించారు.పరీక్షలకు కొన్ని రోజులే సమయం ఉన్నందున సమయాన్ని వృథా చేయవద్దన్నారుహా పరీక్షలను ఏ విధంగా రాస్తే మంచి మార్కులు వస్తాయో వివరించారు విద్యార్థులకు పదవ తరగతి పునాది లాంటిదని, విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివినప్పుడే ఫలితాలు వస్తాయన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ అబ్దుల్ జబీన్ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లకు నిధులు మంజూరు చేసిన షబ్బీర్ అలీ

మాచారెడ్డి ప్రజాజ్యోతి మార్చి 13. మండలం రాజు ఖాన్ పెట్ లో 10 లక్షల సిసి రోడ్ మంజూరు చేసిన ప్రభుత్వ సలహాదారులు మమ్మద్ అలీ షబ్బీర్ మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ నౌసిలాల్ నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలో 4 గ్యారంటీలు



ప్రజలకు అమలైంది అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అంటే నే పేదల ప్రభుత్వం అన్నారు. సిసి రోడ్ మంజూరు చేసినందుకు ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీకి రాజ్ ఖాన్ పేట్ గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ అధ్యక్షులు సుంకపాక చంద్రం మైసమ్మ చెరువు తండా గ్రామ అధ్యక్షులు మహేష్ నాయక్ బంజేపల్లి గ్రామ అధ్యక్షులు సంజీవ్ కుమార్ జోగులు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి పంపిణీ

నాగిరెడ్డిపేట మార్చి 13 (ప్రజా జ్యోతి) మండలంలోని బొల్లారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు దేశబోయిన సాయిలు పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదవాలని ఎటువంటి ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలు రాయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి,ఉపాధ్యాయులు శివప్రసాద్, నరేష్ రెడ్డి,మండల రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు మిద్దె రాములు తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# నీటి ఎద్దడి రాకుండా చూడాలి

- ఎన్నికలకు ముందే రాజకీయాలు తర్వాత రాజకీయాలు లేవు
- నియోజకవర్గ ప్రజల గౌరవం పెరిగేలా పనిచేస్త
- హుస్నాబాద్ బస్ స్టేషన్ ను 2 కోట్ల రూపాయలతో సుందరీకరణ
- 18 కోట్ల 50 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు
- మండలంలోని గ్రామాలలో 98 లక్షలతో 23 వివిధ పనులకు శంకుస్థాపన
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్, మార్చి 13 (ప్రజా జ్యోతి):** ఎన్నికలకు ముందే రాజకీయాలు ఎన్నికల తర్వాత రాజకీయాలు లేవని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ మనుచౌదరి తోకలిసి 18 కోట్ల 50 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్లు, మురుగుకల్వల నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. హుస్నాబాద్ మండలంలోని గ్రామాలలో 98 లక్షలతో 23 వివిధ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల గౌరవం పెరిగేలా పనిచేస్తా, నా అనుభవం నియోజకవర్గ అభివృద్ధికి ఉపయోగిస్తా అని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి 3 కోట్ల 50 లక్షలు తెప్పించి నా వద్ద ఉన్న ఒకటిన్నర కోట్ల రూపాయలు మొత్తం 5 కోట రూపాయల నిధులతో ఎండాకాలంలో త్రాగునీరు ఎద్దడి రాకుండా రెండు నెలల ముందుగానే అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి చర్యలు తీసుకున్నానని తెలిపారు. జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ 307 హాబిటేషన్స్, 160 గ్రామాలు, హుస్నాబాద్ మున్సిపాలిటీలో ఎక్కడ నీటి ఎద్దడి రాకుండా చూడాలన్నారు.నూతన డిగ్రీ కళాశాల భవనంలోకి పాత భవనం నుంచి షిఫ్ట్ చేసి రేపటి నుంచి డిగ్రీ విద్యార్థులకు అక్కడే విద్యాబోధన జరిగేలా ప్రిన్సిపాల్ ను ఆదేశించారు.మా ప్రభుత్వం ఏర్పడి 90 రోజులు కంప్లీట్ అయిందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో 25 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారు, ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా దేవాలయాల్లో భక్తుల తాకిడి పెరిగి దేవాలయాలకు ఆదాయం పెరిగింది. ప్రజల్లో భక్తి పెరిగిందన్నారు.కొత్తగా రాష్ట్రంలో 1000 ఆర్టిసి బస్సులను కొంటున్నామని,40 ఏళ్లకు క్రితం నిర్మించిన హుస్నాబాద్ బస్ స్టేషన్ ను 2 కోట్ల రూపాయలతో సుందరంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని కాల్వలు నిర్మించి పంట పొలాలకు నీరు అందించినప్పుడే నేను ఎమ్మెల్యేగా సక్సెస్ అయినట్టు అన్నారు. ప్రతి గ్రామంలో వాటర్ ప్యూరిఫైడ్ ప్లాంట్ నిర్మిస్తాం అన్నారు. హుస్నాబాద్ పట్టణంలో గల వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి 250 పడకలుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించానన్నారు. ప్రియాంక గాంధీ మాట ఇచ్చినట్టుగానే త్వరలోనే హుస్నాబాద్లో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయనున్నామన్నారు. కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ప్రకారం 16 కులాలకు కార్పొరేషన్లను ఏర్పాటు చేశామన్నారు. ఎంపీగా పార్లమెంట్లో తెలంగాణ బిల్లు పెట్టడంలో నా పాత్ర ఉంది అలాగే బిసి కులాల కార్పొరేషన్ ఏర్పాటుకు కూడా నా కృషి ఉందన్నారు. హైదరాబాదులోని ఆస్పత్రుల్లో నియోజకవర్గ ప్రజలకు వైద్య సహాయం అందించేందుకు ఒక వ్యక్తిని నియమించానన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న హుస్నాబాద్ మున్సిపల్ ఛైర్పర్సన్ ఆకుల రజిత వెంకన్న, సిద్దిపేట జెడ్పి వైస్ చైర్మన్ రాజిరెడ్డి,ఆర్డీఓ బెన్ షాలేం, ఎంపిపి లకావత్ మానస, స్థానిక కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వెలికట్ట గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక



**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :** కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసరి లింగరావు ఆధ్వర్యంలో బుధవారం వెలికట్ట గ్రామంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో వెలికట్ట గ్రామ కాంగ్రెస్ కమిటీని ఎన్నుకున్నారు. వెలికట్ట కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడుగా పెరుగు తిరుపతి, ఉపాధ్యక్షుడు అమ్ముల కిషన్, ప్రధాన కార్యదర్శిగా దొమ్మాట మహేష్, కార్యదర్శిగా ఆరుట్ల బాబు బిసి సెల్ అధ్యక్షుడుగా పెరుగు ధర్మరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ కొమురవెల్లి శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షుడుగా దొమ్మట ప్రేమ్ కుమార్ , యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్తని మధు, వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్ముల నరేష్, జనరల్ సెక్రెటరీ అమ్ముల రజినీకాంత్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కొండపాక ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు ఎర్ర బోయిన త్రినేష్ యాదవ్ కొండపాక మండల్ సోషల్ మీడియా ఇన్చార్జి మేరుగు ప్రభాస్, పెరుగు శ్రీనివాస్ గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధితుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**తొగుట మార్చి 13 (ప్రజా జ్యోతి):** తొగుట మండల కేంద్రంలో కొద్ది రోజుల క్రితం మరణించిన చింత కుమార్ ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసి వారి కుటుంబానికి కీర్తిశేషులు మాజీ సర్పంచ్ బూస రామచంద్రారెడ్డి తనయుడు ఎన్ఆర్ఐ బుస శ్రీనాథ్ రెడ్డి వారి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బుస నిరంజన్ రెడ్డి మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సిద్ధి శ్రీనాకర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు లచ్చుగారి మధు సూదన్ రెడ్డి బక్కోల్ల నరసింహారెడ్డి చిప్ప భాస్కర్ చింత కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**తొగుట మార్చి 13( ప్రజా జ్యోతి):** తొగుట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవమును ఘనంగా జరుపుకున్నారు. ఉదయం ప్రార్థన నుండి సాయంత్రం ప్రార్థన వరకు విద్యార్థిని విద్యార్థులే టీచర్లుగా వ్యవహరించి తరగతులు నిర్వహించారు.బుధవారం ఈ కార్యక్రమంలో ఐదవ తరగతి విద్యార్థులే ఉపాధ్యాయులై మిగతా తరగతుల పిల్లలకు పాఠాలు బోధించారు. ఉపాధ్యాయులకు వ్యవహరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఓ గా ఎ. సిరి, ఎం ఈ ఓ గా బి పావని, హెచ్ఎం గా బి గా ఆంజనేయులు వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి పర్యవేక్షకులుగా ప్రధానోపాధ్యాయులు ఎస్ శ్రీనివాస్ సార్. మరియు సత్యవతి, రాములు , రామకృష్ణారెడ్డి , భాస్కర్ , మరియు సురేష్ పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ

✲ డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



**రాయపోల్ మార్చి 13( ప్రజా జ్యోతి):** భారత రాజ్యాంగ పిఠిక ను అనాజిపూర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రతిజ్ఞ చేశారు. భారత రాజ్యాంగం పై దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచనపోటిల విజేత లకు బుధవారంనాడు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ మనుషులందరు సమానమెనన్నారు. విద్యార్థులు ఇంగ్లీషు, కంప్యూటర్ నేర్చుకొవాలన్నారు. ప్రభుత్వం పాఠశాలలను కాపాడుకొవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల మేరి,డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి,జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు,గ్రామ నాయకులు నర్సయ్య, రాజయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ మనుచౌదరి

**హుస్నాబాద్, మార్చి 13 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను బుధవారం జిల్లా కలెక్టర్ మను చౌదరి స్థానిక ఆర్డిఓ బెన్ శాలెం తోకలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సతీష్ కుమార్ జిల్లా కలెక్టర్ కు కళాశాలలోని అన్ని రూమ్ లు ల్యాబ్ లను, కళాశాల ఆవరణలోని ఖాళీ స్థలంను చూపించి కళాశాల ముందు సైడు ప్రహరీ గోడ నిర్మాణం, ఖాళీ స్థలంలో గల పెద్ద పెద్ద బండలను తొలిగించి చదును చేపించాలని, కాలేజ్ వరకు డబుల్ లైన్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, అడిషనల్ సెమినార్ హల్ ను నిర్మించాలని కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కళాశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు.

## అగ్నిపత్ పథకం - యువతకీ భరోసా

రిటైర్డ్ ఆర్మీ జవాన్ నీల చంద్రం



**రాయపోల్ మార్చి 13 (ప్రజా జ్యోతి):** ఇండియన్ ఆర్మీ ద్వారా నిర్వహించు అగ్నిపత్ ర్యాలీ యువతకి భరోసా తో పాటు మంచి భవిష్యత్ కి శ్రీకారం చుడుతుంది.17 సంవత్సరాల 6 నెలల నుండి 21 సంవత్సరాల మధ్య వయసులో ఉండి, 10 తరగతి పాసైన నిరుద్యోగులకు నాలుగు సంవత్సరాలు దేశానికి సేవ చేసే అవకాశం కల్పించడంతో పాటు వారి జీవితనికి భద్రత కల్పిస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. నాలుగు సంవత్సరాల సర్వీస్ తర్వాత 25 శాతం మంది యువకులని ఇండియన్ ఆర్మీలో కంటిన్యూ చేస్తూ మిగతా 75 శాతం మందిని పై తరగతి సర్టిఫికెట్ మరియు అగ్ని వీర్ సర్టిఫికెట్ తోపాటు దాదాపుగా 15 లక్షల రూపాయలు ఇస్తారు.

దీనితో యువత చిన్న వయసులో దేశ సేవలో పాల్గొన్నామని సంతృప్తి తో పాటు యువతకి మంచి క్రమశిక్షణ అలబడుతుంది అని ఆజాద్ డిఫెన్స్ అకాడమీ - గజ్వేల్ చైర్మన్ నీల చంద్రం ( రిటైర్డ్ ఆర్మీ ) తెలిపారు. పై తరగతి సర్టిఫికేట్ తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వెలుపడే నోటిఫికేషన్లలో రెగ్యులర్ సర్టిఫికెట్స్ కి సమానమైన వ్యాల్యూ ఉండగా, అగ్ని వీర్ సర్టిఫికెట్ వారికి జాబు సాధించడంలో అద నంగా ఉపయోగపడుతుందని తెలిపారు. సెంట్రల్ గవర్నమెంట్ ద్వారా వెలుపడే రక్షణ దళాలలో అగ్ని వీర్ కోట ఉంటుందని, తద్వారా అగ్ని వీర్ సర్వీస్ చేసి వచ్చిన యువత సునాసాయంగా ఉద్యోగం సంపాదించవచ్చు. ఎంతో చదువుకోవాలని ఉన్నా, అవకాశాలు లేవు అని బాధపడే యువత అగ్ని వీర్ పథకం ద్వారా ఇండియన్ ఆర్మీలో చేరి తమ బ్రతుకులు బాగు చేసుకోవాలని, ఒక క్రమశిక్షణ కలిగిన, దేశభక్తితో కూడిన యువకులుగా మారాలని ఆజాద్ డిఫెన్స్ అకాడమీ- గజ్వేల్ చైర్మన్ నీల చంద్రం ఆకాంక్షించారు. ఇండియన్ ఆర్మీ ద్వారా వెలువడిన నోటిఫికేషన్ 2024-2025 ది ఈ నెల 22 మార్చ్ తో ముగుస్తుందని తెలిపారు. ఆసక్తిగల యువత www. Jionindianarmy.nic.in వెబ్సైట్ ద్వారా ఆన్లైన్ అప్లై చేసుకోవాలని కోరారు. ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు, 9392691069, 9948643620.

## రాజ్యాంగ హక్కులతో పాటు బాధ్యతలపై అవగహన పెంపొందించుకొవాలి

యంజెపి బాలికల ప్రిన్సిపాల్ శీరిష



**రాయపోల్ మార్చి 13 (ప్రజా జ్యోతి)** భారత రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు బాధ్యతల పై సైతం అవగాహన పెంపొందించుకొవాలని దౌల్తాబాద్ మహాత్మా జ్యోతి రావు పూలే బాలికల గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ శీరిష అన్నారు. భారత రాజ్యాంగం పై డిబిఎఫ్ అధ్వర్యంలో నిర్వహించిన వ్యాస రచన పోటిలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థినిలకు బుధవారం నాడు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శీరిష మాట్లాడుతూ హక్కుల తో పాటు బాధ్యతలను పాటించాలన్నారు.డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ విద్య నిరాకరించి బడిన మహిళలకు,అణగారిన వర్గాలకు ఉచిత నిర్బంధ విద్యను అందించాలని భారత రాజ్యాంగం అమలు తో చదువుకునె హక్కు వచ్చిందన్నారు.అన్ని రంగాలలో బాలికలు,మహిళలు అనె తేడా లేకుండా సమాన అవకాశాలు కల్పించాలని రాజ్యాంగం ఆదేశిస్తుందన్నారు. బాలికలపై చిన్న చూపును ఎదిరించి అన్ని రంగాలలో దూసుకపొవాలన్నారు.ఈ సందర్భంగా భారత రాజ్యాంగ పిఠికను ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు పాల్గొన్నారు.

## లింగాయత్ కార్పొరేషన్ ఏర్పాటుతో వీరశైవ లింగాయత్ బలిజ సమాజానికి ఎంతో మేలు

కాంగ్రెస్ నాయకులు శివప్ప




**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** లింగాయత్ కార్పొరేషన్ ఏర్పాటుతో వీరశైవ లింగాయత్ బలిజ సమాజానికి ఎంతో మేలు చేకూరుతుందని కాంగ్రెస్ నాయకులు శివప్ప అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వీరశైవ లింగ బలిజ సమాజం అధ్యక్షుడు యాదగిరి తో కలిసి ఆయన మాట్లాడారు. ఎన్నో ఏళ్ళుగా లింగాయత్ కార్పొరేషన్ ఏర్పాటుకు డిమాండ్ ఉన్నప్పటికీ ఏ ప్రభుత్వం కార్యరూపం దాల్చలేదని తమ సమాజానికి చెందిన నాయకులు సురేష్ షెట్కర్ ప్రత్యేక చొరవ చూపడంతో కార్పొరేషన్ ఏర్పాటు సాధ్యమైందన్నారు.ఆర్థికంగా వెనుకబడి ఉన్న లింగాయత్ కుటుంబాలకు ఈ కార్పొరేషన్ ద్వారా లబ్ధి చేకూరుతుందని వారు చెప్పారు.లింగాయత్ కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించినందుకు మంత్రులు పొన్నం ప్రభాకర్, బట్టి విక్రమార్కలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే కామారెడ్డి జిల్లా గుడిమెట్ నుండి కొలనుపాక వరకు జరిగే రేణుక చారి జయంతి పాదయాత్ర ఈనెల 19న సిద్దిపేటకు చేరుకుంటుందన్నారు. అదే రోజున సిద్దిపేట కోటిలింగేశ్వర ఆలయంలో మహాస్వామి ప్రవచనాలు ఉంటాయని... కార్యక్రమంలో సిద్దిపేట వీరశైవ లింగాయత్ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింగ బలిజ సమాజం నాయకులు శివకుమార్,రాజమౌళి, నాగరాజు, అరుణ్, శ్రీనివాస్, అనిల్, రంజిత్,బద్రి పలువురు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగమే దేశానికి రక్ష

✲ డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



**తొగుట మార్చ్ 13 (ప్రజాజ్యోతి ):** స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం సామాజిక,ఆర్థిక,రాజకీయ న్యాయం పునాదిగా ఏర్పడ్డ భారత రాజ్యంగమే దేశానికి రక్ష అని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి .శంకర్ అన్నారు.తొగుట మండలం వెంకట్రావు పేటలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో భారత రాజ్యాంగంపై డిబిఎఫ్ నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను బుధవారం నాడు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ కుల,మత,జెండర్,రంగు, ప్రాంతం పేరుతో తేడాలు చూపించవద్దన్నారు.విద్యార్థులు చదువు పై దృష్టి సారించి జ్ఞానాన్ని పొందాలన్నారు.రుభారత రాజ్యాంగం పై అవగాహన పెంచుకొవాలన్నారు.ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు,గ్రామ నాయకులు జీడి పల్లి రాంరెడ్డి, వడ్డె కిష్టయ్య,జర్నలిస్టు పోతరాజు రవిందర్ ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు. రాజ్యాంగ పిఠిక ను ప్రతిజ్ఞ చేశారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాద శక్తులను ఒడిద్దాం




✲ దేశ రక్షణకై యువత హక్కులను సాధిద్దాం

✲ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల శంకర్

**హుస్నాబాద్, మార్చి 13 (ప్రజా జ్యోతి ):** సర్దార్ భగత్ సింగ్ రాజ్ గురూ సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతిని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా యువజన క్రీడోత్సవాలు సదస్సులు సాంస్కృతిక కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బుధవారం హుస్నాబాద్ పట్టణం లోని స్థానిక అనబేరి సింగిరెడ్డి అమరుల భవన్ సీపీఐ ఆఫీస్ లో యువజన సంఘం పోస్టర్లు ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ భగత్ సింగ్ రాజ్ గురూ సుఖ్ దేవ్ ల ఆశయాలను కొనసాగిస్తూ 93వ వర్ధంతి కార్యక్రమాలను జిల్లా వ్యాపితంగా ప్రతీ మండల కేంద్రాల్లో నిర్వహించాలని వారి ఈ దేశం మతం పై నిర్మితమైనది కాదు.మానవ చెమట చుక్కల శ్రమను గుర్తించబడాలని అన్నారు. మనిషి హక్కులసాధనకై ఎందరో మహా వీరులు ఉరి కంబాలకు వేలాడితేగాని నిర్మితమవ్వలేదని గుర్తు చేశారు. నేటి యువతకు వారి త్యాగలను ప్రతి ఒక్కరీ గుండెను తట్టిలేపేలా యువజన పోరాట నాయకులు యువ విద్యార్థులు కార్యాచరణతో ముందుకు సాగాలని పిలునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మాజీ నాయకులు యెడల వనేష్,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు హుస్నాబాద్ మండల అధ్యక్షురాలు తొంధురి రేవతి, అక్కన్నపేట మండల కార్యదర్శి బిచ్చాల శ్రీనివాస్, దొంతరబోయిన రజిత తగురం స్వామి, రాయ కుంట సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రకటన పట్ల హర్షం ప్రకటించిన ఆర్యవైశ్య నాయకులు



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కోరిక మేరకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి క్యాబినెట్లో ప్రవేశపెట్టి ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయుటకు ఆమోదించడం సంతోషకరమని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి గంప శ్రీనివాస్ మహాసభ కార్యవర్గ సభ్యులు అయిత రత్నాకర్ తెలిపారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జిల్లాకు చెందిన గౌరవ మంత్రి పొన్నం ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలుపుతూ గతంలో టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి అమలు చేయలేదని కానీ ఇప్పుడు క్యాబినెట్లో ఆమోదించడం సంతోషంగా ఉందని అతి త్వరలో కార్పొరేషన్ పాలక వర్గాన్ని ఏర్పాటు చేసి ఒక వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించలని కోరారు రాష్ట్రంలో ఉన్న నిరుపేద ఆర్యవైశ్యులకు ఇది ఎంతో దోహదపడుతుందని ప్రకటనకే పరిమితం కాకుండా త్వరలో కార్పొరేషన్ ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నామని ఆర్యవైశ్యులకు ఎవరైతే న్యాయం చేస్తారో వారికి తప్పకుండా ఆర్యవైశ్యుల మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలోవాసవి సేవాదళ్ జిల్లా అధ్యక్షులు గుజ్జ చంద్రశేఖర్, కోశాధికారి చింతా రాజేంద్ర ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ గంప కృష్ణమూర్తి, సేవాదళ్ నాయకులు కటకం మౌనయ్య, మర్యాల వీరేశం, అవొప రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయిత కిషోర్ కుమార్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మర్యాల వాణి, వాసవి క్లబ్ సిద్దిపేట అధ్యక్షులు చేకిలం రవి, సిద్దిపేట పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు పుల్లూరు సుష్మ, వాసవి క్లబ్ క్యాబినెట్ ట్రెజరర్ పుల్లూరు శ్రీనివాస్, పాల్గొన్నారు

## ఆర్యవైశ్యులకు అండగా తెలంగాణ ప్రభుత్వం

**చేర్యాల ప్రజాజ్యోతి:** ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రకటించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి చేర్యాల పట్టణంలో ఆర్యవైశ్య మహసభ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తడక లింగమూర్తి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు మంచాల అంజనేయులు పట్టణ వైశ్య సంఘం మాజీ అధ్యక్షులు నీల శివకుమార్ కిరాణ వర్తక సంఘం అధ్యక్షులు శేరి బాలనారాయణ వైశ్య నాయకులు తాళ్లపల్లి నర్సయ్య ఉప్పల నాగరాజు బాశెట్టి బుచ్చిరాంలు కందుకూరి సిద్ధిలింగం మంకాల రాజు మంచాల చిరంజీవులు తాళ్లపల్లి రమేష్ గారు పెద్ది రమేష్ పిన్న మౌళి పట్టణ ఆర్యవైశ్య సభ్యులు వెల్దె శ్రీనివాస్ మెత్కు సుధాకర్ మంచాల నారాయణ పిన్న వీర మల్లయ్య పడకంటి నరేందర్ ఉప్పల రవీందర్ శేరి ప్రసాద్ యెర్రం హరి పాత భాస్కర్ తేరాల రాజు అయిత శంకర్ పాల్గొన్నారు.

## కనీస వసతులు లేని నవాబుపేట్ బస్టాండ్

- వేసవిలో త్రాగునీరు లేక ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు.
- నిరుపయోగంగా ఉన్న బస్టాండ్ గదులు.

నవాబుపేట్ మార్చి 13 (ప్రజా జ్యోతి)

నవాబుపేట్ మండల కేంద్రంలోని బస్టాండ్ లో కనీస వసతులు కూడా లేవని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రయాణికులు వికారాబాద్ శంకర్ పల్లి వెళ్లడానికి ఈ బస్టాండ్లో సేద తీర్చుకోవడం జరుగుతుంది. బస్టాండ్ లో ఉన్న గదులు



ఏ ఒక్కటి కూడా ఉపయోగములో లేకుండా ఉన్నాయని తెలిపారు.ఆ గదులలో ఆర్టీసీ అధికారులు కూర్చోవడానికి కూడా ఎలాంటి కుర్చీలు కానీ టేబుల్స్ కానీ లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బస్టాండ్ కిటికీలు కూడా పగిలిపోయి ఉన్నాయని వాటిని సరి చేయవలసిన అవసరం ఉందని ప్రయాణికులు తెలిపారు బస్సు ప్రయాణం కోసం బస్టాండ్ లో వేచి ఉన్న ప్రయాణికులు మల మూత్ర విసర్జన కోసం అనేక రకమైన ఇబ్బందులు పడుతున్నామని ఉన్నత స్థాయి అధికారులు స్పందించాలని తెలిపారు.ఈ వేసవికాలంలో బస్టాండ్లో సేద తీర్చుకుంటున్నప్పుడు దాహం వేస్తే త్రాగడానికి కనీసం మంచినీరు సౌకర్యం లేదని ఆరోపిస్తున్నారు.ఆర్టీసీ అధికారులు మరియు మండల స్థాయి అధికారులు ఒకసారి ప్రయాణికుల గురించి ఆలోచించి తగిన కనీస అవసరాలు సమకూర్చాలని ప్రయాణికులు తెలియపరిచారు.ఈ వేసవి కాలం ఉన్నంతవరకైనా మంచినీరును త్రాగడానికి ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## ఆర్థిక పరిస్థితి బాగాలేక ఉరి వేసుకొన్న గోంగళ్ళ వ్యాపారి

పరిగి, మార్చి 13 : (ప్రజా జ్యోతి)

పరిగి మున్సిపల్ పరిధిలోని నాయికోటి వాడకు చెందిన కుర్వ చిన్న నరసింహులు (46) పట్టణంలోని బీజాపూర్ జాతీయ రహదారి పక్కన ఉన్న బ్రిడ్జ్ దగ్గర ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య కుర్వ సత్యమ్మ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు చిన్న నరసింహులుతో కలిసి



తను కూడ గోంగళ్ళ వ్యాపారము చేసేవాళ్ళు అని, కొన్ని రోజుల నుండి వ్యాపారంలో నష్టాలు రావడంతో ఆర్థిక పరిస్థితి బాగాలేని కారణంగా తన భర్త తాగుడుకు బానిస అయ్యాడని తెలిపింది. గత రాత్రి 2 గంటలకు తన భర్త ఇంటి నుండి బయటికి పోయి ఎంత సేపటికి తిరిగి రాకపోవడంతో వారి చిన్న కుమారుడు చుట్టుపక్కల వెతక సాగాడు. తన తండ్రి కనిపించడం లేదని హైదరాబాద్లో ఉన్న తల్లికి తెలపడంతో ఆమె కూడా పరిగి వచ్చి వెతక సాగింది. ఈ క్రమంలోనే పరిగి పట్టణంలోని పాత బ్రిడ్జ్ దగ్గర వెతకగా అక్కడ తాడుతో ఉరి వేసుకొని చనిపోయి వున్నాడని తెలిపింది. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి మృత దేహాన్ని పోస్ట్ మార్టం కొరకు పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆర్థిక పరిస్థితులు బాగా లేక వ్యాపారంలో నష్టాలు కావడంతో బాధతో తాగుడుకు బానిసై తన భర్త ఉరి వేసుకొని మరణించాడని, తన భర్త మరణం పై ఎటువంటి అనుమానం లేదని మృతుడి భార్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపింది.

## ఘనంగా కవయిత్రి మొల్లమాంబ జయంతోత్సవము

కొడంగల్ ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి న్యూస్

కొడంగల్ నియోజకవర్గం బొమ్రాస్పేట్ మండల పరిధిలోని రేగడి మైలారంలో కవయిత్రి మొల్లమాంబ జయంతోత్సవము ఘనంగా



నిర్వహించడం జరిగిందని శాలివాహన సంఘం అధ్యక్ష కార్యదర్శులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాలివాన సంఘంయూత్ మండల అధ్యక్షుడు కుమ్మరి రమేష్, కుమ్మరి వెంకటయ్య, కుమ్మరి కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం చేసిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

పరిగి, మార్చి 13 : (ప్రజా జ్యోతి)

పరిగి మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డు ఇంద్ర నగర్ కాలనీ నివాసి గుండు గోపాల్ చెందిన కూరగాయలు దుకాణం అగ్ని ప్రమాదంలో కాలిపోవడం జరిగింది. తక్షణ సహాయం కింద పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆదేశాల మేరకు కౌన్సిలర్ అర్చన రవికుమార్ 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శీను తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి

- వాల్ రైటింగ్స్ ఫ్లెక్సీలు ఫ్లాగ్ లు ఉండటానికి వీల్లేదు
- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

వికారాబాద్ ప్రతినిధి మార్చి 13(ప్రజా జ్యోతి):

జిల్లాలో ఎన్నికల నియమ నిబంధనలు అమలు లో ఉన్నందున ఎక్కడ కూడ వాల్ రైటింగ్,పోస్టర్లు, ఫ్లెక్సీ లు, ఫ్లాగ్ లు ఉండడానికి వీలు లేదని, మున్సిపాల్టి తో పాటు గ్రామ పంచాయతి పరిదిలో అన్నింటిని తొలగించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం టెలి కాన్ఫరెన్సు నిర్వహించి అధికారులను ఆదేశించారు. జిల్లా లో ఎన్నికల నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని , మున్సిపాలిటి గ్రామ పంచాయతి పరిధి లో వాల్ రైటింగ్,పోస్టర్లు ,ఫ్లెక్సీ లు, ఫ్లాగ్ లు ఎక్కడ కూడా ఉండరాదని, ఫీల్డ్ సిబ్బంది చే తొలగించాలని అధికారులకు ఆదేశించారు. సి సి రోడ్ల నిర్మాణ పనులలో పురోగతి బాగుందని, అన్ని మండలా లలో సి సి రోడ్ల నిర్మాణ పనులు ఈ నెల 20 వరకు పూర్తి చేయాలనీ, పూర్తి అయిన వాటికీ ఎఫ్ టి ఓ జనరేట్ చేయాలనీ అన్నారు. బొమ్రాష్ పెట్ , తాండూర్ , బషీరాబాద్ , కోడంగల్ మండలాల వారిగా ఇప్పటి వరకు ఎన్ని పనులు పూర్తి అయ్యాయి, ఇంకా ఎన్ని పనులు చేయాల్సి ఉంది , ఇంకా



చేయాల్సిన నిర్మాణ పనుల పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామా పంచాయతి బిల్డింగ్ నిర్మాణ పనులు పూర్తి చేసి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతి బిల్డింగ్స్, స్కూల్స్ కాంపౌండ్ వాల్స్, కిచెన్ షెడ్స్ నిర్మాణ పనులు ఏవైతే ముందే ప్రారంభించి పూర్తి కాని పనులను సత్వరమే పూర్తి చేసి , పూర్తి అయిన వాటికీ తప్పని సరిగా ఎఫ్ టి ఓ జనరేట్ చేయాలనీ, ఉపాది హామీ కూలీల సంఖ్య పెంచాలని, అనుకున్న అంచనాల మేరకు పనులు పూర్తి అయ్యేలా చూడాలన్నారు. టెలి కాన్ఫరెన్సు లో డి ఆర్ డి ఎ శ్రీనివాష్ , పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు డి ఇ లు , ఇ ఇ సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## భగవద్గీత శ్లోకాల పోటీల్లో సత్తా చాటిన సంకల్ప్ విద్యాపీఠం విద్యార్థులు

వికారాబాద్, మార్చి 13(ప్రజా జ్యోతి):

ఇటీవల ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి భగవద్గీత శ్లోకాల పోటీలో వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సంకల్ప్ విద్యాపీఠం విద్యార్థులు 7 వ తరగతికి చెందిన తిరుమల్ తనుశ్రీ కి మొదటి బహుమతిగా సైకిల్ ను, అదేవిధంగా 9 వ తరగతికి చెందిన భువనకృతి, 10వ తరగతికి చెందిన ప్రణవి రెడ్డి, ద్వితీయ, తృతీయ బహుమతులను సాధించారు. బహుమతులు పొందిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ ధనశెట్టి, ప్రిన్సిపాల్ ప్రభాకర్, ఉపాధ్యాయులు అభినందించారు.



## కొడంగల్ లో ఆర్యవైశ్యుల సంబరాలు

ఆర్యవైశ్యుల కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి క్షీరాభిషేకం

కొడంగల్ ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి న్యూస్:

ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు



సహచర మంత్రులు క్యాబినెట్లో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం తెలపడంతోతెలంగాణ లోని ఆర్యవైశ్యులు సంబరాలు జరుపుకున్నారు. కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో కొడంగల్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వికారాబాద్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కటకం శివకుమార్ గుప్తా , కొడంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా, హాజరై ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి క్షీరాభిషేకం లో పాల్గొని క్షీరాభిషేకం చేశారు. అంతకుముందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు పది సంవత్సరాల కాలంలో ఆర్యవైశ్యులకు హామీలు ఇచ్చి మోసం చేశారని, ఎద్దేవా చేశారు ఆర్యవైశ్యులలో కూడా ఎంతోమంది పేద కుటుంబాలు ఉన్నారని వారందరికీ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఎంతో చేయూతనిస్తుందని ఆర్యవైశ్యుల కష్టసుఖాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి ఆర్యవైశ్య కార్పొరేషన్ కు క్యాబినెట్లో ఆమోదం తెలిపినందుకు ఎనుముల రేవంత్ రెడ్డికి మరియు సహచర మంత్రులు అందరికీ కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి క్షీరాభిషేకంలో ఎంపీపీ ముద్దప్ప దేశముఖ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని మాట్లాడుతూ తమ కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్యవైశ్యులకు అండగా ఉంటుందని తెలియజేశారు. అనంతరం బాణాసంచా పేల్చి తమ అభిమాన నాయకునికి అక్కడున్న వారందరికీ స్వీట్లు పంచిపెట్టి సంతోషాన్ని తెలియపరిచారు . అనంతరం కొడంగల్ మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు%జ% మాట్లాడుతూ ఆర్యవైశ్య కార్పొరేషన్ కు ఆర్యవైశ్యుడే చైర్మన్ గా ఉండేటట్లు చూడాలని ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా కొడంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా కు అవకాశం కల్పించాలని మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు తెలిపారు . కార్యక్రమంలో ఆకుల ప్రవీణ్ , కొత్త ఎల్లయ్య, విశ్వనాథం గుప్తా , కోట్రికే లక్ష్మీనారాయణ గుప్తా, నందారం వెంకటరత్నం గుప్తా , కటుకం గౌరీ శంకర్ గుప్తా , అన్నారం మురళీకృష్ణ గుప్తా , కొక్కోళ్ల చందు, కటకం వెంకటేశం గుప్తా , బిచ్చయ్య గుప్తా , శ్రీనివాస్ గుప్తా , వెంకటేశం గుప్తా , చంద్రశేఖర్ గుప్తా తదితర ఆర్యవైశ్య సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిజేపీ జెండా పండగ కార్యక్రమంలో పాల్గొన్న కొండా విశ్వేశ్వర రెడ్డి

శేరిలింగంపల్లి,మార్చి13(ప్రజాజ్యోతి):

రంగారెడ్డి చేవెళ్ల పార్లమెంట్ బిజేపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గం షాబాద్ మండలం, బోడం పహాడ్ గ్రామంలో బిజేపీ జెండా ఆవిష్కరణ చేసి, జెండా పండగ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చేవెళ్ళ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ..మన గ్రామాల్లో ఇప్పటి వరకూ జరిగిన అభివృద్ధి పనులు మొత్తం చేసింది మోడీ ప్రభుత్వం అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాల అభివృద్దిని పూర్తిగా విస్మరించినాయి అని అన్నారు, మరోసారి మనం అందరం కమలం గుర్తుకు ఓటు వేసి ఎక్కువ ఎంపి సీట్లను మోడీకి బహుమతిగా ఇవ్వగలిగితే మన దేశంతో పాటు ప్రతి గ్రామం పూర్తి స్తాయిలో అభివృద్ధి చెందుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు రాజ్ కుమార్, రాఘవేందర్, బీజేపీ మండల అధ్యక్షుడు కిరణ్ కుమార్, శ్రీధర్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి, నాయకులు రాము, కూతురు మహేందర్, మనేయ్య, రవీందర్ రెడ్డి, రవి గౌడ్, బర్క మహేందర్, హరి కృష్ణ, రాకేష్, సందీప్, నరేందర్, సురేష్ గౌడ్, ఇతర నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి విద్యార్థికి పదవ తరగతి ఎంతో ప్రముఖం

మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు గన్నేపాగ నర్సింగ్ రావు

మొయినాబాద్, మార్చి 13 (ప్రజా జ్యోతి):

ప్రతి విద్యార్థి దశలో 10వ తరగతి అత్యంత ప్రముఖ మైందని, వారి భవిష్యత్ ను నిర్ణయించేది 10వ తరగతి అని నొక్కి చెప్పారు.

తన సంపాదనలో నుండి కొంచెం వెచ్చిస్తూ తను చిన్నపుడు చదుకున్న తన స్వంత గ్రామంలోని పాఠశాలకు ప్రతి



మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు గన్నేపాగ నర్సింగ్ రావు అన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిన్న మంగళారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10 వ తరగతి విద్యార్థులతో బుధవారం నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న గన్నేపాగ నర్సింగ్ రావ్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్ లో బాగా రాణించాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు,జామెట్రీ బాక్స్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ మాజీ ఉప సర్పంచ్ బ్యాగారి గోపాల్ మాట్లాడుతూ విద్యార్థులందరు మంచిగా పరీక్షలు రాసి, ఉత్తీర్ణత సాధించి మీ బంగారు భవిష్యత్ ను నిర్మించుకొని భవిష్యత్ లో మంచిగా రాణించాలి సంవత్సరం ఏదోఒక ఆర్థిక సహాయం అందిస్తూ గ్రామంలో విద్యావ్యాప్తికై గన్నేపాగ నర్సింగ్ రావు చేస్తున్న కృషిని గ్రామస్తులందరు ముక్త కంఠంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. వెంకటయ్య, ఉపాధ్యాయ బృందం, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల పల్లి రాములు, ఓబీసీ సెల్ అధ్యక్షులు ప్రొద్దటూరి భిక్షపతి, కాంగ్రెస్ నాయకులు అవిషిపేట ఆంజనేయులు గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు నడిమింటి పద్మారావు, ఉపాధ్యక్షులు చేగురి వినోద్ కుమార్, గ్రామ కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జ్ గన్నేపగ శేఖర్, నాయకులు అవిషిపేట వెంకటేష్, జాఫర్, నాగుల పల్లి హరి శంకర్, వడ్డే భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## తాండూరు నియోజకవర్గంలో మరో 8 పోలింగ్ కేంద్రాలు

-స్థానిక సంస్థల ఎన్నికలతో జిల్లాలో కోడ్ ప్రభావం
-గోడలపై రాతలు వాల్ పోస్టింగులు వేస్తే చర్యలు
-తాండూర్ ఆర్డీవో శ్రీనివాస్ రావ్

తాండూర్ మార్చ్ 13 ప్రజా జ్యోతి :

తాండూర్ నియోజకవర్గంలో రానున్న పార్లమెంటు ఎన్నికల దృశ్య 8 పోలింగ్ కేంద్రాలను పెంచినట్లు తాండూర్ ఆర్డీవో శ్రీనివాస్ రావ్ వెల్లడించారు. ప్రస్తుతం నియోజకవర్గంలో 269 పోలింగ్ కేంద్రాలు



ఉండగా అందులో 8 పోలింగ్ కేంద్రాలు నూతనంగా ఏర్పాటు కావడంతో 277కి పెరిగినట్లు తాండూర్ ఆర్డీవో పేర్కొన్నారు. బుధవారం రోజు తాండూర్ ఆర్డీవో కార్యాలయంలో 056-తాండూర్ నియోజకవర్గ వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇట్టి సమావేశంలో తాండూర్ సబ్ డివిజన్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ రెండు కిలోమీటర్లు పైబడి ఉన్న అనుబంధ గ్రామాలు, తండాలలో నూతనంగ మరో 8 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడమైనదని చెప్పారు . వికారాబాద్ జిల్లాలోని కోడంగల్ నియోజకవర్గం మహబూబ్ నగర్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్నందున వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎన్నికల కోడ్ వర్తిస్తుందని చెప్పారు. కావున రాజకీయ పార్టీలకు చెందిన ఎలాంటి వాల్ రైటింగ్స్ పోస్టర్లు బ్యానర్లు ఉన్న వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలు,తాహసిల్దార్లకు ఆదేశాలు జారీ చేశారు. ఇట్టి సమావేశంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు, తాండూరు తాహసిల్దార్ తారా సింగ్ , రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు .

## గ్రామాల్లో అభివృద్ధి పనులు

-ఇష్టానుసారంగా కాంట్రాక్టర్ల వ్యవహారం
-కనిపించని క్వాలిటీ కంట్రోలింగ్ అధికారులు
-పర్యవేక్షించాల్సిన అధికారుల జాడ ఏది!

తాండూర్ మార్చ్ 13 ప్రజా జ్యోతి :

గ్రామాలలో అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నప్పటికీ పనులను పర్యవేక్షించాల్సిన సంబంధిత అధికారుల జాడ మాత్రం కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈనెల 15 వరకు ఎన్ఆర్ఇజిఎస్



నిధులతో చేపట్టాల్సిన పనులను ఈనెల 15 వరకు పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించిన విషయం తెలిసింది . తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రత్యేక చొరవతో ముందుకొచ్చిన కాంట్రాక్టర్లు మాజీ ప్రజా ప్రతినిధులచే పలు గ్రామాలలో సిసి రోడ్లు సైడ్ డ్రైనేజీ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. పనుల నాణ్యత రోడ్ల నిర్మాణం వంటి పనులను పర్యవేక్షించాల్సిన సంబంధిత శాఖ అధికారులు మాత్రం కనిపించడం లేదని విమర్శలు ఉన్నాయి. పనుల నాణ్యత లోపించడంతోనే మూణాళ్ళకే రోడ్లు డ్రైనేజీ కాలువలు పాడైపోయి ఇబ్బందులకు గురిగాక తప్పదని హెచ్చరిస్తున్నారు. నాణ్యత తో పాటు సిమెంటు ఇసుక వంటి వాటిపై క్వాలిటీ కంట్రోలింగ్ అధికారులతో పాటు ఆయా శాఖ అధికారులు పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఇవేవీ పట్టనట్లు కమిషన్ల కోసం కక్కుర్తి పడి అధికారులు కార్యాలయాలకే పరిమితమయ్యారని విమర్శలు వినిపిస్తున్నాయి.

## ఆరోగ్యకరమైన జీవనానికి క్రీడలు దోహదం చేస్తాయి

- చేవెళ్ళ బిజెపి ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, మార్చి 13(ప్రజా జ్యోతి):

ఆరోగ్యకరమైన జీవన విధానానికి క్రీడలు దోహదపడతాయని భారతీయ జనతా పార్టీ చేవెళ్ళ లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్‌కు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ చాలా



మంది క్రీడల విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. క్రీడలు క్రమశిక్షణను నేర్పుతాయన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంచుతాయని చెప్పారు. సామాజిక నిర్మాణంలో భాగంగా గ్రామాలలో రోడ్లు, లైట్లు వలే ఒక ఆట స్థలం కూడా ఉండాలన్నారు. గోధుమ గూడ గ్రామంలో క్రీడలు బాగా ఆడతారన్నారు. ఈ క్రీడలను గ్రామస్తులు ఆసక్తిగా చూస్తారన్నారు. జెకెఎంఆర్ ఫౌండేషన్ ద్వారా ఏడాదికి మూడు, నాలుగు సార్లు క్రీడలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఎంపిగా ఉన్నప్పుడు దాదాపు ఐదు వందల టేబుల్ టెన్నిస్ టేబుల్స్ చాలా పాఠశాలలకు ఇచ్చానన్నారు. ఇరవై మూడు యూత్ క్లబ్‌లు ఏర్పాటు చేశానన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. అందుకే ఇటీవల జరిగిన ఆసియన్ గేమ్స్‌లో వంద పతకాలు వచ్చాయన్నారు. గతంలో కేవలం ఐదు నుంచి పది పతకాలు మాత్రమే వచ్చేవన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు సదానంద్రెడ్డి, నాయకులు నవీన్ కుమార్, అమరేందర్ రెడ్డి, అనంత్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకం అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలి



మెట్‌పల్లి ప్రతినిధి మార్చి 13 (ప్రజా జ్యోతి) : జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకంలో భాగంగా జీరో బిల్లు కార్యక్రమాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకం ప్రభుత్వం కల్పిస్తుందని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగము చేసుకోవాలని, ఎవరికైనా సాంకేతిక లోపంతో జీరో బిల్లు రాకపోతే తమ దృష్టికి తెస్తె సంబంధిత అదికారుల తో తమకు జీరో బిల్లు వర్తించేల చుస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ లైన్ మెన్ కోళిపాక రాజు,మీటర్ రిడింగ్ సిబ్బంది కిషోర్, కాంగ్రెస్ పార్టీ మండల సేవదల్ అధ్యక్షుడు నాంపెల్లి వెంకటాద్రి, నాయకులు గుమ్మల రమేష్, బుర్రి ముత్యం, గుమ్మల నరేష్,బస సోమన్న,తరి రామనుజం,మాట్ల రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



సుల్తానాబాద్ మార్చ్ 13( ప్రజా జ్యోతి) నాలుగు నెలలకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్యవైశ్య ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల ఎలిగేడు మండల ఆర్యవైశ్య సంఘం కృతజ్ఞతలు తెలుపుతూ బుధవారం ఎలిగేడు మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీ మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్ స్థానిక శాసన సభ్యులు చింతకుంట విజయ రమణారావు చిత్రపటమునకు పాలాభిషేకం చేసి అనంతరం మిఠాయి పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎల్లంకి రాజేశం, తాటిపల్లి సతీష్ బాబు, సింగిల్ విండో డైరెక్టర్ తాటి పెల్లి రమేష్ బాబు, భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అక్కినపల్లి నాగరాజు, సంఘ నాయకులు కేశెట్టి విద్యాసాగర్, లింగమూర్తి, నాగభూషణం, లక్ష్మణ్ కుమార్, రాజేంద్రము, గంప రాజశేఖర్, శ్రీనివాసు, పాత తిరుపతయ్య, శ్రీనివాసు, జనార్ధన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## విద్యాభ్యాసం అంగన్వాడి కేంద్రంలోనే ప్రారంభం కావాలి

– సూపర్వైజర్ హేమలత



కోరుట్ల మార్చ్ 13 ప్రజాజ్యోతి: విద్యార్థుల విద్యాభ్యాసం అంగన్వాడి కేంద్రాలలోనే ప్రారంభం అవ్వాలని కోరుట్ల పట్టణ అంగన్వాడీ సెక్టార్ వన్ సూపర్వైజర్ హేమలత అన్నారు. బుధవారం పట్టణంలోని భీముని దుబ్బ అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన తల్లిదండ్రుల అవగాహన కార్యక్రమంలో సూపర్వైజర్ మాట్లాడుతూ మూడు సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ పిల్లల తల్లిదండ్రులతో ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టారు. పిల్లల విద్యాభ్యాసం ప్రశాంత వాతావరణంలో ప్రారంభం అవ్వాలని ఆటపాటలతో విద్య పట్ల ఆకర్షితుల విద్యను నేర్పాలని ఆవేశ సూచించారు. అదేవిధంగా విద్యతోపాటు అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం అందజేయబడుతుందని చిన్నతనంలో పిల్లలకు కావాల్సిన పోషకాహారం అంగన్వాడి కేంద్రాల్లోనే లభిస్తుందని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అన్నం లక్ష్మి , కల్వకోట ప్రేమలత, హిమగిరి, ప్రసన్న, చింత అరుణ తదితరులు పాల్గొన్నారు.ఖ

### ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ
## ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబుకు పాలాభిషేకం



ముత్తారం మార్చి,13 (ప్రజాజ్యోతి) ముత్తారం మండలంలోని ఖమ్మం పల్లి గ్రామం నుండి వయా అడవి శ్రీరాంపూర్ ఓడేడు వరకు15 కిలోమీటర్ల రోడ్డు సి ఆర్ ఐ ఎఫ్, నిధులతోని మంజూరు చేసిన ఐటీ పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు కి కృతజ్ఞతలు తెలుపుతూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి నాగిని జగన్మోహన్రావు ముత్తారం మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెలరాజయ్య మాట్లాడుతూ..బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులను మంజూరు చేపిస్తూ రాష్ట్రంలోనే మంథని నియోజక వర్గాన్ని ఉన్నత స్థానంలో ఉంచడానికి మరియు అనేక అభివృద్ధి కార్యక్రమాలు మంజూరు చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### మున్నూర్ కాపు కార్పోరేషన్
## ఏర్పాటుతో నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకాలు



జగిత్యాల టౌన్, మార్చి 13 (ప్రజాజ్యోతి): జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తాలో మున్నూరు కాపు సంఘం అధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్ర పటాలకు పాలభిషేకాలు చేశారు. మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి బండారి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞత సమావేశాన్ని నిర్వహించారు. సంఘ నాయకులతో ర్యాలీగా వెళ్లి మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు వొద్నాల రాజశేఖర్, హరిఅశోక్ కుమార్ మాట్లాడుతూ మా ప్రభుత్వం వస్తే మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టి వంద రోజుల్లోనే కార్పొరేషన్ కు సహకరించిన మంత్రి వర్గానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దీటి అంజయ్య పటేల్, ముసిపట్ల లక్ష్మినారాయణ, చిట్ల అంజన్న, ఆకుల నాగరాజు, బండారి విజయ్, తోట నరేష్, గోపు రాజేష్, జంగిలి చంద్రమౌళి, బాస మహేష్, ముస్కె శ్రీనివాస్, పిట్ట రాజన్న, వొద్నాల జగన్, భూమన్న, కడారి రాజేందర్, దేవెందర్, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు భూమి పూజ



కథలాపూర్, మార్చి 13(ప్రజాజ్యోతి): మండలంలోని చింతకుంట గ్రామంలో ఈజీఎస్ నిధులు రూ. 10 లక్షలతో సీసీ రోడ్ నిర్మాణానికి గ్రామ మాజీ సర్పంచి భైర హేమలత మల్లేష్ భూమిపూజ చేశారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంజూరుతో నాగదేవత గుడి వద్ద సీసీ రోడ్డు నిర్మాణానికి పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎన్నారై భైర దేవ్ యాదవ్, చెదలు సత్యనారాయణ, గాజ ప్రభాకర్, లోక నర్సారెడ్డి, కాటిపెల్లి పెద్ద భూమా రెడ్డి, కట్ట శంకర్, మహేష్ తదితరులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల అభివృద్ధికి చర్యలు

– అదనపు కలెక్టర్ జివి శ్యామ్ ప్రసాద్ లాల్





పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మార్చి -13: జిల్లాలో ఉన్న వివిధ సహకార సంఘాల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. బుధవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశాన్ని కమిటీ సభ్యులతో నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ సహకార రంగాలలో అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని, డైరీ, మత్స్య, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో ప్రభుత్వం ద్వారా చేపడుతున్న వివిధ పథకాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని, ప్రభుత్వం అందించే పథకాలను వినియోగిస్తూ సహకార సంఘాలను ఆర్థిక సంస్థలుగా శక్తివంతం చేయాలని అన్నారు. పంచాయతీ స్థాయిలో ప్రాథమిక వ్యవసాయ సంఘాలలో అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని, 20 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లోని సాధారణ సేవా కేంద్రం ద్వారా రైతులకు అన్ని సౌకర్యాలు అందుబాటులోకి తేవడం కొరకు సహకార సంఘాలు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి శ్రీ మాల, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రవీందర్, జిల్లా మత్స్యశాఖ అధికారి, కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్, తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడీ కేంద్రాలలో
## పోషకాహార విలువలపై అవగాహన సదస్సు



బీరుపూర్, మర్చి 13 (ప్రజాజ్యోతి): బీరుపూర్ మండలం తాళ్లధర్మారం గ్రామంలో 1,2 అంగన్వాడి కేంద్రాలలో పోషక ఆహారంపై మరియు ప్రీ స్కూల్ కార్యక్రమాలపై గర్భిణీలకు ప్రీస్కూల్ పిల్లల తల్లులకు కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ నీలిమ మాట్లాడుతూ బాలికలు బాల్యఆరంభ విద్యపై అవగాహన కల్పించడంతో పాటు పరిశుభ్రమైన ఆహారపు అలవాట్లు పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలపై అవగాహన కల్పించి రక్తహీనత వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ వాటిని అధిగమించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వ్యక్తిగత పరిశుభ్రత గురించి తల్లులు పిల్లలతో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ టీచర్స్ సీతాబాయ్ హనుమక్క, హెల్త్ సిబ్బంది నీరజ, జ్యోతి, సీత, రాజేశ్వరి, అంగన్వాడి ఆయా ఇందిరా మరియు తల్లులు పాల్గొన్నారు.

## మైనర్ల డ్రైవింగ్ పై పట్టించుకునే వారు లేరా..!

- మైనర్లకు వాహనాలు ఇస్తు ప్రోత్సాహిస్తున్న తల్లిదండ్రులపై చర్య లేవి
- వాహన యజమానులపై చట్ట ప్రకారం కేసులు పెట్టకపోవడం గమనార్హం
- మండల వ్యాప్తంగా మైనర్ల డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ కరువు





మల్లాపూర్ మార్చ్ 13 ప్రజా జ్యోతి మల్లాపూర్ మండల వ్యాప్తంగా మైనర్ల డ్రైవింగ్ లపై ప్రత్యేక శ్రద్ధ లేదని పలువురు ఆరోపణలు ఉన్నప్పటికీ పట్టించుకునే నాథుడే కరువయ్యారు. వాహన యజమానులు అలాగే తల్లిదండ్రులు ప్రోత్సహిస్తూ వాహనాలు ఇస్తున్నప్పటికీ వారి పైన చర్యలు తీసుకోవడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందనే చెప్పొచ్చు. తల్లిదండ్రులు,వాహన యజమానులు మైనర్ పిల్లలకు వాహనం ఇవ్వకుండ ఉండేందుకు, వాహనం ఇస్తే వారు తెలిసి తెలియని డ్రైవింగ్ తో వాహనం నడపటం వల్ల ప్రమాదాలు జరుగుతయని, దీన్ని దృష్టిలో ఉంచుకొని మైనర్ డ్రైవింగ్ పై మండలంలో స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాల్సిన అధికారులు పట్టి పట్టనట్లు ఉండడంతో మైనర్ల డ్రైవింగ్ కి అడ్డు అదుపు లేకుండా పోయింది. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే కఠినంగా వ్యవహరిస్తు చట్టప్రకారం చర్యలు తీసుకుంటారనే అవగాహన సదస్సులు నిర్వహించకపోవడంతో తల్లిదండ్రులకు సైతం మైనర్ బాలులపై శ్రద్ధ లేదన్నట్లుగానే మండలంలో కనిపిస్తుంది.ఏ కారణం లేని మరణం ఒక రోడ్డు ప్రమాదమే మాత్రమేనని మైనర్లకి ట్రాఫిక్ నిబంధనలపై ఇటు తల్లిదండ్రులు అటు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని పలువురు విద్యావంతులు అన్నప్పటికీ ఏమరు పాటు లేని మైనర్ డ్రైవింగ్ వల్ల ఎన్నో ప్రమాదాలు జరిగి మృత్యువాత పడినప్పటికీ చర్యలు శూన్యంగానే మిగిలాయి. బాధ్యత అధికారులకి ఎంతైనా ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. ఏదైనా జరగరాని సంఘటన జరిగితే కుటుంబం జీవితాంతం బాధపడవలసి వస్తుంది మైనర్ డ్రైవింగ్, రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు గురించి మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ క్లాసెస్ కార్యక్రమం ద్వారా విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనలు, మైనర్ డ్రైవింగ్ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కార్యక్రమాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

**– తల్లిదండ్రులు అలర్ట్... తస్మాత్ జాగ్రత్త**

ఇటీవల కాలంలో రోడ్డుప్రమాదాల సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. దీనికి ముఖ్యకారణం చాలామంది మద్యం తాగి వాహనాలు నడపడం కాగా.. మరొకటి మైనర్ల డ్రైవింగ్. కొద్దిరోజుల నుంచి విద్యార్థులు, మైనర్లు బైకులు, కార్లు నడుపుతూ వరుసగా ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం అని ప్రశ్నలు వేలువత్తుతున్నాయి. వారికి వాహనాలు ఎవరు ఇస్తున్నారు? వాహనాలు నడపడంలో అనుభవం ఉందా?.. రాత్రివేళల్లో బైకులు, కార్లు నడిపేప్పుడు మద్యం తాగుతున్నారా? అన్న అంశాలపై అధ్యయనం చేస్తున్నారు.మైనర్లకు తల్లిదండ్రులు, ప్రైవేటు సంస్థలు, మొబైల్‌యాప్‌ల ద్వారా బైకులు, కార్లు కిరాయికి వాహనాలు ఎక్కడ నుండి వస్తున్నాయని గుర్తించాల్సిన బాధ్యత అధికారులపైనే ఉంది.బైకులు, కార్లు నడుపుతున్న యువకులు, మైనర్లు కొంతమంది తల్లిదండ్రులతో పోట్లాడి ద్విచక్రవాహనాలను కొనాలంటూ ఒత్తిడి తీసుకువస్తూ తల్లిదండ్రులు కొనలేని స్థితిలో ఉంటే బలవత్ మరణానికి దారి తీసిన సంఘటనలు మండలంలో లేకపోలేదు. తాము కాలేజీకి బస్సులో వెళు న్నామని, స్నేహితులంతా బైకుల్లో వస్తుండటంతో తమ పరువు పోతోందని ఇంట్లో గోల పెడుతున్నట్లు ఓ సర్వేలో బైకులపై లైసెన్స్ లేకుండానే తిరిగినప్పటికీ అధికార యంత్రాంగం మాత్రం మైనర్ డ్రైవింగ్ పై శ్రద్ధ చూపకపోవడం పలు ప్రశ్నలకు తావిస్తుంది. అలాంటివారు తొలిసారి పోలీసులకు పట్టుబడితే మైనర్లతో పాటు వారి తల్లిదండ్రులనూ జైలుకు పంపుతామంటు మైనర్ బాలులను వదిలేయడమే అలుసుగా తీసుకుంటున్నట్లు వినిపిస్తోంది.మైనర్ పిల్లల విషయంలో తల్లిదండ్రులు పట్టింపుగా లేకపోతే అనవసరంగా జైలుకెళ్లాల్సి వస్తుందని గుర్తు చేయాల్సిన బాధ్యత అధికారులపైనే ఉంటుంది.

**– ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్య తప్పవు**
**– మైనర్ డ్రైవింగ్‌పై స్పెషల్ డ్రైవ్ ఉంటుంది**
**– మల్లాపూర్ ఎస్ ఐ పబ్బ కిరణ్ కుమార్**

మల్లాపూర్ మండల పరిధిలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి మల్లాపూర్ మండల ఎస్ ఐ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మండల పోలీసులు ముఖ్యమైన ప్రదేశాలలో మైనర్ డ్రైవింగ్ లపై ప్రత్యేక దృష్టి సారించి మోటారు వాహనాల చట్టం ఉల్లంఘనల పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా మండలంలోని ఓబులాపూర్, గొర్రెపల్లి, రేగుంట, సాతారం, చిట్టాపూర్, నడికుడ, రాఘవపేట్, ముత్యంపేట గ్రామాలలో వాహనాలపై ట్రిపుల్ రైడింగ్ , డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడిపే మైనర్ల పై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రత్యేకంగా మైనర్ డ్రైవింగ్ చేసిన వాహన చోదకుల తల్లిదండ్రులను పిలిపించి వారికి పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని చెప్పడంజరిగిందన్నారు .అంతే కాకుండా మైనర్లు ఇంకెప్పుడు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించము అని ప్రతిజ్ఞ చేపిస్తామని వివరించారు. మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా సౌండ్ పొల్యూషన్ కారణంగా రెండు ద్విచక్ర వాహనాలను పట్టుకోవడం జరిగింది. మండల ప్రజలు మైనర్ డ్రైవింగ్ చేస్తున్న సమయంలో వారి ఫోటోలను పంపి సహకరించగలరని వారికి తగిన పద్ధతిలో శిక్షణ ఇచ్చి మార్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు జాప్యంగా ఉంచుతామన్నారు.

### సజ్జ పంటలో
## సంరక్షణ చర్యలు చేపట్టాలి



మెట్‌పల్లి ప్రతినిధి ( ఇబ్రహీంపట్నం) మార్చి 13 ( ప్రజా జ్యోతి) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని యమాపూర్ గ్రామంలో వ్యవసాయ అదికారి దీపిక బుధవారం సజ్జ పంటల ను పరిశీలించారు ఈసందర్భంగా పంట సంరక్షణ పద్దతులను రైతులకు వివరించారు.ప్రస్థుత పరిస్థితులలో సజ్జ పంట 15-20 రోజుల వ్యవధిలో ఉందని ,ప్రస్తుతం పంటకు మొగిపురుగు కత్తెర పురుగు ఉధృతి ఎక్కువగా ఉందని. దీని నివారణకు ఇమా మెకిన్ బెంజుయేటి 0.3 గ్రాములు / ఒక లీటర్ నీటికి మరియు వేపనూనె 5 మి.లీ. ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవలె నన్నారు. కత్తె శ్రీవ్రత అధికంగా ఉన్నట్లయితే క్లోరంత్రానిలిప్రోల్ 60 మి.లీ. ఒక ఎకరాకు, స్పినటోరమ్ 100 మీ. ఆ. ఒక ఎకరాకు పిచికారి చేసుకోవలని సూచనలు అందచేశారు.ఈ కార్యక్రమంలో ఎఇఒ రవళి, నాయకులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్ల నిషేధం పై ర్యాలీ




ప్రజా జ్యోతి మర్చి 13 సైదాపూర్ ప్లాస్టిక్ కవర్ల వాడడం వల్ల పర్యావరణానికి పెను ప్రమాదం సంభవిస్తుందని, ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని నిషేధించాలని, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. బుధవారము మండలంలోని లస్మన్నపల్లి గ్రామంలో వివిఎస్ఆర్ డిగ్రీ కళాశాల కు చెందిన ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు ర్యాలీ నిర్వహించి, లస్మన్నపల్లి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ క్యాంపు నిర్వహణలో భాగంగా మూడవ రోజు గ్రామంలోని ప్రధాన వీధులు , రహదారులను శుభ్రము చేసి గ్రామంలోని నర్సరీ కేంద్రంలో కలుపు మొక్కలను ఏరివేశారు. తదనంతరము ర్యాలీ నిర్వహించి ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మి, మాజీ సర్పంచ్ కాయిత రాములు, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తిరుపతి ,కోమల, హరీష్, వాలంటర్లు పాల్గొన్నారు.

### మంథని నియోజకవర్గంలోని
## రోడ్లకు 60 కోట్లు మంజూరు

– హర్షం వ్యక్తం చేస్తున్న మంథని ప్రాంత ప్రజలు



మంథని, మార్చి 13 (ప్రజాజ్యోతి) మంథని నియోజకవర్గంలోని కాటారం మండలం ధన్వాడ – దామెరకుంట, ముత్తారం మండలం ఖమ్మంపల్లి – ఓడేడు రోడ్డు వెడల్పు కొరకు సెంట్రల్ రోడ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కింద 60 కోట్ల నిధులు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసినట్లు రాష్ట్ర ఐటి పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంథని క్యాంప్ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. రోడ్ల వెడల్పు వరకు నిధులు విడుదల కావడం పట్ల ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిధులు మంజూరు చేయించిన ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా పోషణ పక్వాడా

కొడిమ్యాల,మార్చి 13,(ప్రజాజ్యోతి):.పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలో అంగన్వాడీ-4 టీచర్ అర్చన పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి, తల్లులకు పోషకాహారం పై అవగాహన కల్పించారు. ఆయా మాలతి,ఆశ కార్యకర్త



వర్ష,పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం





**మందమర్రి , మార్చి 13(ప్రజాజ్యోతి) :**
కాంగ్రెస్ ప్రభుత్వం మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని మందమర్రి పట్టణ మున్నూరు కాపు సంఘం నాయకులు అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. మున్నూరు కాపుల అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్పొరేషన్ వల్ల మున్నూరు కాపు కులస్తులు అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్నూరు కాపు మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టణ అధ్యక్షుడు మిట్ట లక్ష్మణ్ పటేల్, పట్టణ ప్రధాన కార్యదర్శి పార్వతి రాజిరెడ్డి పటేల్, పట్టణ అధికార ప్రతినిధులు మాదాసు కుమారస్వామి పటేల్, సారం సతీష్ పటేల్, పట్టణ ఉపాధ్యక్షుడు దాసరి జనార్ధన్ పటేల్, కార్యనిర్వాహక కార్యదర్శి సాతాని శ్రీనివాస్ రెడ్డి పటేల్, కార్యదర్శి పాదం రవీందర్ పటేల్, పట్టణ యువజన అధ్యక్షుడు గాండ్ల సంజీవ్ పటేల్, సంయుక్త కార్యదర్శి జాడ క్రాంతి కుమార్ పటేల్, జిల్లా యూత్ అధ్యక్షుడు తేండ్రా శ్యామ్ పటేల్, కాసీపేట మండల అధ్యక్షుడు అగ్గి సత్తయ్య పటేల్, కాసీపేట మండల మాజీ అధ్యక్షుడు సిద్ధం బాపు పటేల్,పట్టణ యూత్ కార్యదర్శి సాతాని సంజీవ్ పటేల్,తదితరులు పాల్గొన్నారు.

## బస్ షెల్టర్ నిర్మించండి



**మందమర్రి , మార్చి 13(ప్రజాజ్యోతి) :**
మందమర్రి పట్టణం యాపల్ ప్రాంతంలో రహదారికి ఇరువైపులా బస్ షెల్టర్ నిర్మించాలని మంచిర్యాల ఎన్ హెచ్ ఏ ఐ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఇన్చార్జ్ కు పట్టణ బిఆర్ఎస్ నాయకులు ఎండి. అబ్బాస్, వీ. నరసయ్య, ఎన్. శ్రీధర్ లు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మందమర్రి మున్సిపల్ పరిధిలో జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా ఇరువైపులా బస్ షెల్టర్ తొలగించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం జాతీయ రహదారి నిర్మాణం పూర్తయినా.. మంచిర్యాల, బెల్లంపల్లి ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు యాపల్ ప్రాంతంలో బస్ షెల్టర్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా స్పందించి బస్ షెల్టర్‌ను నిర్మించాలని కోరారు.

## కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలు అందజేత




**మందమర్రి , మార్చి 13(ప్రజాజ్యోతి) :**
మందమర్రి ఏరియా జిఎం కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మెడికల్ ఇన్ వాలిడేషన్ డిపెండెంట్లు 11 మందికి జనరల్ మేనేజర్ ఎ. మనోహర్ చేతుల మీదుగా కారుణ్య నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ ఎ. మనోహర్ మాట్లాడుతూ.. మందమర్రి ఏరియాలో ఇప్పటివరకు కారుణ్య నియామకాల ద్వారా 1708 మందికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగింద



న్నారు. నూతనంగా ఉద్యోగాలు పొందిన యువకులు సీనియర్ల వద్ద పని మెళుకువలు నేర్చుకుని సంస్థ పురోభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఇతర పరిశ్రమలతో పోలిస్తే సింగరేణిలో పని స్థలాలు సమయాలు భిన్నంగా ఉంటాయని విధులకు గైరు హాజరు అయితే ఉద్యోగ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని కావున కష్టించి పనిచేసి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ, సీఎంఓఏఐ ప్రెసిడెంట్ రమేష్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, మైత్రేయ బంధు డివైపిఎం రాజలింగు (ఒఎస్) పాల్గొన్నారు.

# కడం మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జొన్నల చంద్రశేఖర్‌పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి.

**నిర్మల్ మార్చ్ 13 ( ప్రజాజ్యోతి)**



ఎస్సీ ఎస్టీల పేరిట 4 ప్రొక్లైన్లు 1జెసిబి, 3 టిప్పర్లు1 అజాక్స్ కాంక్రీట్ మిక్సర్ తదితర వాహనాలు తీసుకొని సబ్సిడీ లబ్ధి పొందుతూ కోట్లకు పడగలెత్తిన కడెం మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జొన్నల చంద్రశేఖర్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని దీనిపై ప్రభుత్వ అధికారులు విచారణ జరిపి ఆ వాహనాలను తిరిగి ఆ లబ్ధిదారులకు ఇప్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం , జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన కుమార్, జిల్లా అధ్యక్షులు డాకూరు తిరుపతి ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ కి బుధవారం రోజు దరఖాస్తు ఇవ్వడం జరిగింది. జొన్నల చంద్రశేఖరు దాదాపు ఒక 15 వాహనాలు ఎస్సీ ఎస్టీల పేరిట తీసుకొని లబ్ధి పొందుతున్నాడు దీనితో ఆగకుండా చివరికి ఆ ఊర్లో పోచమ్మ గుడిని కూడా వదలలేదు 6 లక్షల రూపాయలు తీసుకొని గుడి పేరిట లబ్ధి పొందాడు. కానీ ఆ గుడిని నిర్మించింది ఆ గ్రామ ప్రజలు. వాళ్ళు చందాలు వేసుకొని నిర్మించారు. చివరికి దీనిని కూడా వదలవా అని ఆ గ్రామ ప్రజలు నిలదీసి పంచాయతీ నిర్వహిస్తే ఆ డబ్బుల్ని గ్రామానికి ఇస్తానని అంగీకరించాడు. జిల్లాలో ఈ విధంగా అనేకమంది దళితుల్ని గిరిజనులని ఈ రూపంలో వాడుకొని కోటీశ్వరులు అవుతున్నారు. జిల్లాలో ఈ విధంగా లబ్ధి పొందినటువంటి వారి వివరాలను తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ప్రజల ముందు ఉంచనుంది. ఎస్సీ ఎస్టీల పేరిట ఈ విధమైన దందా నడపడాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం .ప్రభుత్వ అధికారులు ఉడుంపూర్ గ్రామంలో ఇప్పటివరకు దళితుల పేరిట గిరిజనుల పేరిట తీసుకున్నటువంటి వాహనాలు ఎన్ని వాటి ఖరీదు ఎంత ఇవన్నీ వివరాలను ప్రజల ముందు బయటపెట్టాలని మేము డిమాండ్ చేస్తున్నాం . దీనిపై న్యాయవిచారణ జరిపి వాస్తవాలను వెల్లడించి జొన్నల చంద్రశేఖర్ పై అట్రాసిటీ కేసు నమోదు చేసి శిక్షించాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ కి ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు : సిఐటియు

**నిర్మల్ మార్చ్ 13( ప్రజా జ్యోతి )**



బొమ్మెన సురేష్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఖానాపూర్ పట్టణం లోని శ్రీరాంనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల గత 23 సంవత్సరాలు నుంచి మధ్యాహ్న భోజన కార్మికుల కార్మికురాలుగా వంట చేసి పిల్లలకు పెడుతుంది, ఇన్ని రోజులు రాని సమస్య ఇప్పుడు ఎందుకు వస్తుంది. మధ్యాహ్న భోజన కార్మికులు, ప్రభుత్వ పాఠశాలలో రేపు ఫేవరిల్ పార్టీ కి సొంత ఖర్చులతో మధ్యాహ్న భోజన కార్మికులతో , కోడిగుడ్లు,జిలేబి,మిర్చీలు చేసి వండి పెట్టమని చెప్పడంతో, మేము పెట్టలేము,అని చెప్పడంతో వారి పైన కక్ష పెట్టుకొని, వంటలు బాగాలేవని పిల్లలతో వల్ల పేరెంట్స్ కు ఎం ఈ ఓ కి కాంపి లేట్ చేసి వాళ్ళని 2 రోజుల కింద తొలగించి వేరే వారితో వంట చేయిస్తున్నారు, ఉపాధ్యాయులకు నచ్చకపోవడంతో, కార్మికులు ,వంట చేసిన భోజనంలో రాళ్లు, వెంట్రుకలు వస్తున్నాయని ఆరో పణలు, ఉపాధ్యాయులు విద్యార్థులతో చేయిస్తున్నారు, మధ్యాహ్న భోజన కార్మికుల గత 4 నెలల బిల్లులు కానీ జీతాలు కానీ పెండింగ్ లో ఉన్నాయి, ఒక కార్మికులు ఆర్థిక ఇబ్బం దులతో సతమ తమవు తుంటే, మరో పక్క ఉపాధ్యాయులతో ఇబ్బం దులకు గురవుతు న్నారు. ఎంఈఓ గారు గాని డీఈఓ గాని విజిట్ చేసి కార్మికులకు న్యాయం చేయగలరని సిఐటి యు జిల్లా కమిటీ విజ్ఞప్తి చేస్తుంది, లేనిపక్షంలో ఆందోళనకానికి చేస్తామని హెచ్చరించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం మండల అధ్యక్షురాలు లక్ష్మి, మంజుల, పద్మ, నరసవ్వ, అనసూర్య,సుభద్ర, చిన్నమ్మ, రుకుం భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి.



జిల్లా మాదిగ జేఏసీ అధ్యక్షులు దమ్మ మహేష్

**నిర్మల్ మార్చ్ 13 ( ప్రజాజ్యోతి )**

నిర్మల్ జిల్లాలోని ఈనెల 20న మాదిగల ఆత్మీయ సమ్మేళనం టీఎన్జీవో సంఘ భవనంలో కలదు , కావున నిర్మల్ జిల్లాలో ఉన్న మాదిగలు మాదిగ ఉపకులాలు అత్యధిక సంఖ్యలో హాజరై ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము .ఇట్టి కార్యక్రమానికి తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి హాజరవుతున్నారు

# దళిత జర్నలిస్టుపై జరిగిన దాడిని ఖండిస్తున్నాము

**తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ**

**నిర్మల్ మార్చ్ 13 ( ప్రజాజ్యోతి )**

దళిత జర్నలిస్టు అయినా మంచిర్యాల జిల్లా చెన్నూరు కు చెందిన ప్రజాజ్యోతి దినపత్రిక విలేఖరి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వెంకటేష్ పై సోమవారం అర్ధరాత్రి ప్రెస్ క్లబ్ లోనే దాడి జరిపిన దుండగులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అందుకు సహకరించిన వారిని కూడా అదుపులోకి తీసుకుని చట్టారీత్యా కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కట్కూరి మల్లేష్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేస్తున్నాము. ప్రజా జ్యోతి విలేకరి అయిన వెంకటేష్, చెన్నూరు ప్రాంతంలో అక్రమంగా జరుగుతున్న బియ్యం అక్రమ రవాణాపై అందుకు సహకరిస్తున్న వారికి సంబంధించిన విషయంపై వరుసగా కథనాలు రాస్తున్నట్లు సమాచారం. అయితే ఆ ప్రాంతంలో బియ్యం అక్రమ రవాణా చేస్తున్న కొంతమంది అక్రమార్కులు అక్కడి స్థానిక ఎమ్మెల్యే అధికార పార్టీ నాయకుల అండదండలతో అక్రమంగా బియ్యం రవాణా చేస్తున్న విషయంపై వరుస కథనాలు రాస్తున్న వెంకటేష్ పై కక్షతో సోమవారం రాత్రి ప్రెస్ క్లబ్ లోనే ఉన్న వెంకటేష్ పై కొంతమంది దుండగులు అకస్మాత్తుగా దాడి జరిపి తీవ్రంగా గాయపరిచారు. ఆ విషయం వెంకటేష్‌కు కూడా తెలియకుండా కొంతమంది అధికార పార్టీకి చెందిన వ్యక్తులు చేసినట్లుగా తెలుస్తుంది. అయితే చెన్నూరు ప్రాంతంలో గాని, మంచిర్యాల ప్రాంతంలో గాని రాష్ట్రంలో గాని గతంలో కూడా ఇదే విధమైన సంఘటనలు జరిగాయి. గత ప్రభుత్వ హాయంలో కూడా జర్నలిస్టుల పైన ముఖ్యంగా దళిత జర్నలిస్టుల పైన అధికార పార్టీకి చెందిన నాయకులు అధికార పార్టీ అండదండలతో పోలీ సులు ఇతర అధికారులు కూడా దాడులు జరిపిన సంఘ టనలు మనకు తెలిసిన విషయం. ఇదే విషయంపై గత ప్రభుత్వ హాయంలో మన తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అప్పటి హోంశాఖ మంత్రి మహమ్మద్ ఆలీ గారిని కలిసి దళిత జర్నలిస్టుల పైన జరుగుతున్న దాడులను అరికట్టాలని వినతిపత్రం ఇచ్చిన విషయం మనందరికీ తెలిసిందే . అయితే ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొస్తే జర్నలిస్టుల సంక్షేమంపై దృష్టి సారిస్తామని దళిత జర్నలిస్టులకు సంబంధించిన అక్రమ దాడులపై అరికడతామని మన తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్నికలకు ముందు ఎన్నికల మెనీ పేస్టో కమిటీ చైర్మన్ అయిన ప్రస్తుత ఐటి శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబుకు గాంధీ భవనంలో వినతి పత్రం అంద జేసిన సందర్భంగా మనకు హామీ ఇచ్చిన విషయం మనందరికీ తెలిసిందే. అయితే అన్నట్లుగానే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా జర్నలి స్టుల సంక్షేమంపై ఇప్పటి వరకు కూడా ఎటువంటి ప్రకటన చేయక పోయిన ప్రభుత్వం, అదేవిధంగా దళిత జర్నలిస్టులపై అక్రమ దాడులు జరుగుతుండడం చాలా దురదృష్టకరం. అయితే మన దళితుడైన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి నియోజకవర్గంలో దళిత జర్నలిస్టు అయిన వెంకటేష్ పై అధికార పార్టీకి చెందిన నాయకుల సహకారంతో దుండగులు దాడి చేయించడం మరింత విచారకరం. ఏది ఏమైనా ఈ ప్రభుత్వ హాయంలో కూడా దళిత జర్నలిస్టుల పట్ల దాడులు జరగడం పై తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తు ంది. ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమంపై దృష్టి సారించాలి. ముఖ్యంగా దళిత జర్నలిస్టుల దాడులపై సమగ్రమైన ఒక రక్షణ చట్టం తీసుకురావాలి అని డిమాండ్ చేస్తున్నాను. వెంకటేశు పై జరిగిన దాడిని రాష్ట్రవ్యాప్తంగా మన జిల్లా కమిటీలు ఖండించాలి. వెంకటేష్ పై దాడికి పాల్పడిన దుండగులను వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలి. లేదా అంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు కూడా నిర్వహించాల్సి ఉందని అన్నారు.

# రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం

**ఆదిలాబాద్ ప్రతినిధి మార్చి 13 (ప్రజా జ్యోతి )**



రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయటం పట్ల రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీ కి బుధవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రెడ్డి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకై వివిధ దశలో ఎన్నో పోరాటాలు చేసినా గాని గత ప్రభుత్వాలు పట్టించుకో లేద న్నారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో మాట ఇచ్చిన విధంగా అధికారంలోకి వచ్చిన మూడు నెల ల్లోపే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షించ దగ్గ విషయమని తెలిపారు. ఈ కార్పొరేషన్ యొక్క విధివిధానాలు రూపొం దించి త్వరలోనే పేద రెడ్డిలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రెడ్డి కార్పొరే షన్ తో పాటు 15 ఇతర కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం ద్వారా నిజమైనటువంటి పేద లకు లబ్ధి పొందే విధంగా కృషి చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్య వాదా లు తెలిపారు. కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు నల్ల నారాయణ్ రెడ్డి, ఉపాధ్యక్షులు బొరంచు శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోపిడి రాంరెడ్డి, రెడ్డి ఉద్యోగుల సంక్షే మ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విద్యా సాగర్ రెడ్డి తదితరులు ఉన్నారు

## ప్రతి ఒక్కరూ పేదలకు సహాయ పడాలి

**: డాక్టర్ ఎంబిఆర్ కామేశ్వర రావు**

**మౌలాలి, మార్చి 13, (ప్రజాజ్యోతి):**
పేదలను ఆదుకోవడంలోనే మానవత్వం ఉందని, ప్రతి ఒక్కరూ తమకు తోచిన రీతిలో పేదలకు సహాయం చేయాలని 'సురభి వారధి ఫౌండేషన్, చైర్మన్ డాక్టర్ ఎంబిఆర్ కామేశ్వర్ రావు అన్నా రు.బుధవారం ఆ సేవా సంస్థ ఆధ్వర్యంలో దాత కే. శ్రీనివాస్ సహకా రంతో ఆశ్రిత హోమ్ లో 50 మంది చిన్న పిల్లలకు భోజన వసతి ఏర్పాటు చేశారు. అమెరికా వాస్తవ్యుడై న కె.శ్రీనివాస్ తండ్రి కె.సుబ్బారావు సంస్మరణార్థం పిల్లలకు ఒక్క పూట భోజనాలు పెట్టి నట్లు ఈ కార్యక్రమ నిర్వాహకుడు డాక్టర్ కామేశ్వర్ రావు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..చాలా మంది తమ ఇంట్లో జరిగే చిన్న చిన్న కార్యక్రమాల కు గుర్తుగా ఏదో ఒకటి గిఫ్ట్ ఇస్తుంటారని తెలిపా రు. అలాగే, డబ్బును వృథా చేయకుండా అనా థ పిల్లలకి, వృద్ధాశ్రమాల కి, మానసిక, శారీరక దివ్యాంగులకు, వైద్య చికిత్సకు సరైన ఆర్థిక స్థోమత లేని వారికి, పేదరికంతో బాధ పడు తూ, చదువుకోవడానికి పుస్తకాలు కొనలేని వారికి పుస్తకాలు బహుకరించడం తదితర మంచి పనులు చేయడం వల్ల వారికీ ఎంతో ఉపయో గకరంగా ఉంటుందన్నారు. పేదలకు అండగా నిలబడి తమ వంతు సహాయం చేయడమే సురభి వారధి ఫౌండేషన్ ధ్యేయమని డాక్టర్ ఎంబిఆర్ కామేశ్వర్ రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో సురభి వారధి ఫౌండేష న్ సభ్యులు సునీత, వెంకట్ రెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు



## ఉరివేసుకుని ఒకరి మృతి

**నేరడిగొండ మార్చి 13 (ప్రజా జ్యోతి):**
మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన గోగుల రాజేష్ఏ రాజేశ్వర్ (24) మంగళ్లోద్ది అటవీ ప్రాంతంలో ఉరివేసుకొని మృతి చెందినట్టు రైటర్ రాజు తెలిపారు, పోలీసుల కథనం ప్రకారం రాజేష్ గత కొంతకాలంగా అత్తగారింటి వద్ద నివాసం ఉంటున్నాడని మృతికి గల కారణాము క్షణికావేశంలో ఉరి వేసుకుని మృతి చెందినట్లు పేర్కొన్నారు,మృతుని తండ్రి గోగుల నారాయణ, ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుక



**మల్కాజిగిరి, మార్చి 13 (ప్రజాజ్యోతి) :**
తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురా లు,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను నాయకులు ఘనం గా నిర్వహించారు. బుధ వారం జాగృతి మల్కాజి గిరి నియోజకవర్గం కన్వీనర్ కె.నవీన్ కుమార్ యాదవ్, ప్రధాన కార్య దర్శి శ్రీధర్ మేరు ఆధ్వ ర్యంలో మల్కాజిగిరి లో కేక్ కట్ చేసి,పుట్టినరోజు వేడుకల్ని ఘనంగా జరు పుకున్నారు. ఈ సందర్భం గా వారు కవితక్కను కలిసి జన్మదిన శుభాకాం క్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లా డుతూ... తెలంగాణ ఉద్యమంలో మహిళలం దరినీ ఏకం చేసి, ఏకతాటి పైకి తీసుకు వచ్చి ముం దుండి ఉద్యమం నడిపించారన్నారు.జాగృతి ఆర్గ నైజేషన్ ని స్థాపించి, బతుకమ్మ పండుగను ప్రపంచ వ్యాప్తం చేసిన ఘనత కవిత అక్కకే దక్కుతుందన్నారు. ఎంపీగా రాష్ట్ర సమస్యలపై పార్లమెంట్ లో గళమెత్తి ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డును పొందారని చెప్పారు. కవితక్క వందే ళ్ల పాటు ఆయురారోగ్యా లతో జీవించాలని ఆకాం క్షించారు.ఆమె భవిష్య త్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని తాము దేవుని ప్రార్థిస్తు న్నామన్నారు.

# పెట్టుబడి సాయం అందేదెన్నడో?

## -రైతులకు ఎన్నికల కోడ్ భయం!!

## -రెండున్నర ఎకరాల్లోపు రైతులకు అందిన నిధులు

## -మిగతా వారికి తప్పని నిరీక్షణ అయోమయంలో అన్నదాతలు

నిడమానూరు,మార్చి13(ప్రజాజ్యోతి): రైతు బంధు డబ్బులకోసం అన్నదాతలకు ఎదురు చూపులు తప్పడం లేదు. ఇప్పటి వరకు కొందరికి మాత్రమే పెట్టుబడి సాయం అందడం మిగతా వారికి అందక పోవడంతో రైతులు తీవ్ర నిరాశలో ఉన్నారు.

అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎన్నికలను ప్రభావితం చేసే అవకాశం ఉన్నందున ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రైతుబంధు పెట్టుబడి సాయం ఆగిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం అనంతరం చేపట్టిన మార్పులలో భాగంగా పెట్టుబడి సాయం రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యాయి. మిగతా రైతులకు నెలలు గడుస్తున్నా రైతుబంధు సాయం అందక పోవడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

-రైతులకు ఎన్నికల కోడ్ భయం!!

ఆరుగాలం కష్టపడి పంటలు సాగు చేసే అన్నదాతలు రైతు బంధు డబ్బులకోసం రైతులకు ఎదురు చూపులు తప్పడం లేదు. ఇప్పటి వరకూ కొందరికి మాత్రమే పెట్టుబడి సాయం అందడం మిగతా వారికి అందక పోవడంతో రైతులు తీవ్ర నిరాశలో ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎన్నికలను ప్రభావితం చేసే అవకాశం ఉన్నందున ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రైతుబంధు పెట్టుబడి సాయం ఆగిపోయింది.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం చేపట్టిన మార్పులలో భాగంగా కొందరికే పెట్టుబడి సాయం రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యాయి. నెలలు గడుస్తున్నా రైతుబంధు సాయం అందక పోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కాగా మరో రెండు మూడు రోజుల్లో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చే అవకాశాలు ఉన్న నేపథ్యంలో రైతులకు ఈ ఆందోళన మరింత ఎక్కువైంది. రైతుల ఖాతాల్లో జమ కావల్సిన నగదు విషయంలో ప్రభుత్వం రోజులు గడుపుతూ నేటికి జమ చేయక పోవడంతో రైతుభరోసా అందేనా అనే మీమాంసలో రైతులు కొట్టిమిట్టాడుతున్నారు. రైతు ఖాతాల్లో జమ ప్రక్రియ నత్తనడక సాగడంతో రైతులు పెట్టుబడి సాయం కోసం ఎదురు చూస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతుబంధు(పంట పెట్టుబడి మద్దతు పథకం) అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎన్నికల కోడ్ వలన ఆగడం జరిగింది. అయితే పెట్టుబడి సాయం ఎన్నికల రిజల్ట్ వచ్చిన వెంటనే రైతుల ఖాతాల్లో జమ అవుతాయని ఎదురు చూసిన రైతులకు ఎదురు చూపులే మిగిలాయి. నేటికి ఆ డబ్బులు జమ కాలేదు. అయితే రైతు భరోసా పథకంపై ఇప్పటి వరకూ ఎలాంటి విధి విధానాలను రూపొందించలేదు. దీని కారణంగా పాత పద్ధతినే రైతులకు డబ్బు జమచేసే ప్రక్రియను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించింది. మరో మూడు రోజుల్లో జమ, మరో నాలుగు రోజుల్లో జమ అనే ప్రకటనలు తప్ప రైతుల ఖాతాల్లో జమ చేసిన దాఖలాలు లేవు. మొదట్లోఎకరం లోపు భూమి ఉన్న రైతుల ఖాతాల్లో తదానంతరం రెండు,మూడు ఎకరాల్లోపు సాగు చేస్తున్న రైతులకు మాత్రమే రైతుబంధు డబ్బులను జమ చేసినట్లు తెలుస్తోంది. అవికూడా అందరికి పడలేదని కొంత మంది చెబుతున్నారు. పెట్టుబడికి డబ్బులు లేక ప్రైవేట్ వ్యక్తుల దగ్గర అప్పులు చేస్తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ రైతుబంధు సాయం కోసం ఎదురు చూస్తున్నారు. చాలా మంది రైతులు రైతుబంధు రూపంలో పంట సాయం వస్తుందనే నమ్మకంతో దళారుల వద్ద అప్పులు తీసుకువచ్చి పంటలను సాగు చేసుకుంటున్నారు. ఇప్పటికి రైతుబంధు అందక పోవడంతో తెచ్చిన అప్పులపై వడ్డీ పెరుగుతున్నాయని రైతులు చింతిస్తున్నారు. క్రమంలో ఆగమ్యగోచరంగా రైతుల పరిస్థితి తయారైంది. అయితే ప్రభుత్వం వెంటనే రైతులకు కూడా వంట సాయం ఖాతాలో జమ చేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల కోడ్ సమయంలో ఆగిన పెట్టుబడి సాయం నేటి వరకూ అందక పోవడం మరల మరికొద్ది రోజుల్లో పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చే అవకాశం ఉన్నందున పంట పెట్టుబడి సాయం మరింత జాప్యం అయ్యేటట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఆ రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టిమిట్టాడుతున్నారు. ప్రభుత్వం చొరవ చూపి మిగతా రైతులకు కూడా పంట పెట్టుబడి సాయం అందేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. కోడ్ కూయక ముందే రైతుల ఖాతాల్లో నగదు జమ చేయాలని పలువురు రైతులు ముక్తకంఠంతో కోరుతున్నారు.



## కాంగ్రెస్‌కు వరుస ఎదురుదెబ్బలు

మొదటిపేజీ తరువాయి..

శాఖ నోటీసులపై స్టే ఇచ్చేందుకు నిరాకరిస్తూ అప్పీలేట్ ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పును హైకోర్టు కూడా సమర్థించింది. ఇందులో తాము జోక్యం చేసుకోలేమంటూ హస్తం పార్టీ వేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టేసింది. 2018-19 మదింపు సంవత్సరానికి సంబంధించిన ఐటీ రిటర్నుల విషయంలో ఆదాయపు పన్ను విభాగం గతంలో కాంగ్రెస్‌కు పలుమార్లు నోటీసులు జారీ చేసింది. వీటికి పార్టీ నుంచి ఎలాంటి సమాధానం రాలేదు. దీంతో చర్యలు చేపట్టిన ఐటీ విభాగం.. పన్ను రికవరీ నిమిత్తం ఇటీవల పార్టీకి నోటీసులు జారీ చేసింది. ఆ మదింపు సంవత్సరానికి పార్టీ చెల్లించాల్సిన వాస్తవ పన్ను డిమాండ్ రూ.102 కోట్లు కాగా.. వడ్డీతో కలిపి అది రూ.135.6 కోట్లకు పెరిగింది. ఇందులో రూ.65.94 కోట్లను ఇటీవల ఐటీ అధికారులు రికవరీ చేసుకున్నారు. ఈక్రమంలోనే తమ అకౌంట్లపై ఐటీ విభాగం ఎలాంటి చర్యలు చేపట్టకుండా నోటీసులపై స్టే విధించాలంటూ కాంగ్రెస్ పార్టీ ఆదాయపు పన్ను అప్పీలేట్ ట్రైబ్యునల్‌లో పిటిషన్ వేసింది. ఇందుకు ట్రైబ్యునల్ నిరాకరించడంతో హైకోర్టును ఆశ్రయించింది. తమ బ్యాంకు ఖాతాలను అధికారులు స్తంభింపజేశారని న్యాయస్థానానికి తెలిపింది. తమకు ఊరట కల్పించాలని, లేకుంటే పార్టీ కుప్పకూలుతుందని పేర్కొంది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం కాంగ్రెస్ అభ్యర్థనను తోసిపుచ్చింది. 'రికవరీ నోటీసులు చట్టబద్ధంగానే ఉన్నాయి. ఇందులో మేం జోక్యం చేసుకోవడానికి ఏమీ లేదు' అని కోర్టు స్పష్టం చేసింది. దీంతో పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించనుంది.

## రెండు కారిడార్లలో ఢిల్లీ మెట్రో విస్తరణ

మొదటిపేజీ తరువాయి..

నిర్మించనున్నట్టు స్పష్టం చేశారు. ఈ కారిడార్‌లలో మొత్తం 8 స్టేషన్‌లుంటాయని వివరించారు. కేంద్ర కేబినెట్ సమావేశంలో కీలక




నిర్ణయం తీసుకున్నాం. కొత్తగా రెండు మెట్రో కారిడార్ల నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందుకోసం ప్రభుత్వం రూ.8,400 కోట్లు కేటాయిస్తాం. లజ్‌పత్ నగర్ నుంచి సాకేత్ ఉ బ్లాక్ వరకూ 8.4 కిలోమీటర్ల మేర ఓ కారిడార్ నిర్మించనున్నాం. ఈ కారిడార్‌లో 8 స్టేషన్‌లుంటాయి. ఇక రెండో కారిడార్ ఇందర్‌లోక్ నుంచి ఇంద్రప్రస్థ వరకూ 12.4 కిలోమీటర్ల మేర మెట్రో లైన్ నిర్మాణం చేపట్టనున్నాం. 2029 మార్చి నాటికి ఈ కారిడార్ల నిర్మాణం పూర్తవుతుంది.

## మరో రెండు సీట్లకు కెసిఆర్ అభ్యర్థుల ప్రకటన

మొదటిపేజీ తరువాయి..

బీఆర్ఎస్ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులతో చర్చించి వారి అభిప్రాయాలకు అనుగుణంగా కేసీఆర్ అభ్యర్థులను ఎంపిక చేశారు. తొలి జాబితాలో బీఆర్ఎస్ పార్టీ నలుగురు అభ్యర్థులను ప్రకటించింది. ఖమ్మం లోక్‌సభ స్థానం నుంచి సిట్టింగ్ ఎంపీ, బీఆర్ఎస్ లోక్‌సభాపక్ష నేత నామా నాగేశ్వర్‌రావు, మహబూబాబాద్ (ఎస్టీ రిజర్వ్) స్థానం నుంచి సిట్టింగ్ ఎంపీ మాలోత్ కవిత, కరీంనగర్ నుంచి మాజీ ఎంపీ



బోయినపల్లి వినోద్‌కుమార్, పెద్దపల్లి (ఎస్సీ రిజర్వ్) స్థానం నుంచి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను ఇప్పటికే ఖరారుచేశారు. లోక్‌సభ ఎన్నికల కార్యాచరణపై భారాస అధినేత కేసీఆర్ కసరత్తు చేస్తున్నారు. వరంగల్ నియోజకవర్గ పరిధిలోని నేతలతో బుధవారం సమావేశమయ్యారు. ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్సీ మధుసూదనాచారి తదితర నేతలు సమావేశానికి హాజరయ్యారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన కార్యాచరణతో పాటు అభ్యర్థిత్వంపై చర్చించారు. మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌ను మాజీ మంత్రులు దయాకర్‌రావు, సారయ్య.. కేసీఆర్ నివాసానికి తీసుకొచ్చారు. అభ్యర్థి ఎంపికను కేసీఆర్ నిర్ణయానికే నేతలు వదిలిపెట్టినట్లు తెలుస్తోంది. అందరితో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటానని అధినేత వారితో చెప్పినట్లు సమాచారం. వరంగల్ ఎంపీగా పోటీ చేసేందుకు ఆరూరి రమేశ్ విముఖత చూపినట్లు తెలుస్తోంది. అభ్యర్థి ఎవరైనా గెలిపించుకుంటామని ఆయన స్పష్టం చేశారు. అనవసర నిర్ణయాలతో భవిష్యత్ పాడు చేసుకోవద్దని రమేశ్‌కు కేసీఆర్ సూచించినట్లు సమాచారం. అవకాశమిస్తే మరోసారి పోటీ చేస్తానని ఎంపీ పసునూరి దయాకర్ వెల్లడించారు. మరోవైపు పొత్తులకు సంబంధించి కేసీఆర్‌తో బీఎస్పీ నేతలు సమావేశమయ్యారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, ఎంపీ రాంజీ గౌతమ్ భేటీ అయ్యారు. లోక్‌సభ ఎన్నికల్లో పొత్తు, సీట్ల సర్దుబాటుపై నేతలు చర్చిస్తున్నారు. మాయావతి రాయబారిగా చర్చల్లో రాంజీగౌతమ్ పాల్గొన్నారు.

# ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు

**రెడ్ల కుంట ఎత్తిపోతల పథకం,ఉత్తమ్ పద్మావతి ఎత్తిపోతల పథకం పునరుద్ధరణ కు రూ.53 కోట్ల 58 లక్షలు మంజూరు.**

**సాగులోకి 25 వేల ఎకరాలు.**

**రెండు నియోజక వర్గాల్లో ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్స్ మంజూరు**

**ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి13(ప్రజాజ్యోతి): పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆదిశగా ఆర్థిక వనరులు సమకూరుస్తూ దృఢసంకల్పంతో పనిచేస్తుందని ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క అన్నారు.బుధవారం కోదాడ నియోజక వర్గంలో ని రెడ్ల కుంట గ్రామంలో రూ.47 కోట్ల 64 లక్షలతో చేపట్టనున్న నూతనంగా రెడ్ల కుంట ఎత్తిపోతల పథకం అలాగే రూ.5.కోట్ల 30 లక్షలతో ఉత్తమ్ పద్మావతి ఎత్తిపోతల పథకం పునరుద్ధరణ పనుల శిలాఫలకాలకు రాష్ట్ర నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి,స్థానిక శాసన సభ్యులు నలమాద ఉత్తమ్ పద్మావతి లతో కలసి శంకుస్థాపన చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లో చేపట్టిన లిఫ్ట్ లు గత



ప్రభుత్వం పట్టించక పోవడంతో సాగునీరు అందక రైతాంగం అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు.ఈ ప్రాంతంలో చేపట్టే రెండు లిఫ్ట్ ల ద్వారా 25 వేల ఎకరాలు సాగు నీరు అందుతుందని వివరించారు.గత పాలకులు కమీషన్ల పై ఎక్కువ దృష్టి పెట్టడంతో రాష్ట్రంలో అభివృద్ధి సజావుగా సాగలేదని నష్టం ఎంతో జరిగిందని స్పష్టం చేశారు.హుజూర్ నగర్,కోదాడ నియోజక వర్గాల్లో స్థల పరిశీలన జరిగిన తదుపరి పేద పిల్లల నాణ్యమైన విద్యానందించే దిశగా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్స్ నిర్మిస్తామని అన్నారు.అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు అందిస్తామని అలాగే ఇందిరమ్మ అభయ హస్తం ద్వారా అందించే ఆరు గ్యారెంటీలు ప్రభుత్వం పక్కాగా అమలు చేస్తుందని అన్నారు.రాష్ట్రంలో ఎక్కడకూడా విద్యుత్ కొరతలు లేవని నాణ్యమైన 24 గంటల విద్యుత్ అందిస్తున్నామని అన్నారు.పేదలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా,రూ.500 లకే గ్యాస్ సిలెండర్,మహాలక్ష్మి ద్వారా బస్సులలో ఉచిత ప్రయాణం అందిస్తున్నామని అలాగే మహిళలకు వడ్డీ లేని రుణాలు కింద రూ.1500 కోట్లు నిధులు విడుదల చేయడం జరిగిందని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మాణానికి రూ.5 లక్షలు అందచేయడం జరుగుతుందని ఈ పథకం భద్రాద్రి రాముడు సన్నిధిలో రాష్ట్ర ముఖ్యమంత్రి



ప్రారంభించడం జరిగిందని ఇకపై ప్రతి నియోజక వర్గంలో పేదలకు 3500 ఇండ్లను అందిస్తామని పేర్కొన్నారు.గత పాలకులు రాష్ట్రంలో అభివృద్ధి పేరుతో 6 లక్షల 71 వేల కోట్లు అప్పులు చేసినారని పేర్కొన్నారు.రాష్ట్ర నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ నూరు శాతం పనిచేసే విదంగా అన్ని లిఫ్ట్ లకు నిధులు మంజూరు చేసేందుకు ప్రతిపాదనలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.రెండు లిఫ్ట్ లకు రూ.53 కోట్ల 58 లక్షలు మంజూరు చేయడం జరిగిందని దాదాపు 25 వేల ఎకరాలు సాగునీరు అందుతుం దని అన్నారు.కోదాడలో 100 పడకల ఆసుపత్రికి శ్రీకారం చుట్టమని త్వరలో రాష్ట్రంలో అర్హులైన వారికి నూతన రేషన్ కార్డులు అందించనున్నట్లు మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు, సి.ఈ.రమేష్ బాబు,ఈ.ఈ ప్రేమ్చంద్, మాజీ శాసన సభ్యులు వి.చందర్ రావ్,ఆర్.డి.ఓ సూర్యనారాయణ,వివిధ శాఖల అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎఎ కోసం త్వరలో హెల్ప్‌లైన్

మొదటిపేజీ తరువాయి..




మొత్తం ప్రక్రియ ఆన్‌లైన్‌లో ఉంటుంది కాబట్టి దరఖాస్తుదారుల సౌలభ్యం కోసం హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక పోర్టల్‌ను కూడా సిద్ధం చేసింది. దరఖాస్తుదారులు ప్రయాణ పత్రాలు లేకుండా భారత్‌లోకి ప్రవేశించిన సంవత్సరాన్ని తప్పనిసరిగా ప్రకటించాలి. డిసెంబర్ 31, 2014 కంటే ముందు భారత్‌కి వచ్చిన పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ నుంచి ఎలాంటి పత్రాలు లేని ముస్లిమేతర వలసదారులకు పౌరసత్వం మంజూరు చేయడమే పౌరసత్వ (సవరణ) చట్టం, 2019 ముఖ్య ఉద్దేశం. అంం-2019కి సంబంధించిన సమాచారాన్ని పొందేందుకు దరఖాస్తుదారులు దేశంలోని ఎక్కడి నుంచైనా టోల్ ఫ్రీ నంబర్ ద్వారా సమాచారం తెలుసుకోవచ్చని భారత మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ సేవ ఉదయం 8 నుంచి రాత్రి 8 గంటల వరకు అందుబాటులో ఉంటుందని వివరించింది. పాక్, అఎ÷-గాన్, బంగ్లాదేశ్ నుంచి.. 2014 డిసెంబరు 31కి ముందు ఇక్కడికి వలస వచ్చిన హిందువులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్శీలు, క్రైస్తవులు భారతపౌరసత్వం మంజూరు కోసం వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. పాస్‌పోర్టు సైజు ఫొటోతో పాటు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. దర్యాప్తు సంస్థలు బ్యాక్‌గ్రౌండ్ పరిశీలన పూర్తిచేసిన తర్వాత వాటిని ప్రాసెస్ చేస్తారు. నిర్దేశిత అధికారి నేతృత్వంలోని జిల్లా స్థాయి కమిటీ ద్వారా సాధికార కమిటీకి ఈ దరఖాస్తును సమర్పిస్తారు. ఈ చట్టం ఎలాంటి పత్రాలు లేనివారి కోసం ఉద్దేశించినందున, దరఖాస్తుదారులు అంతకుముందు తాము నివసించిన దేశాల్లో (పాక్, అఎ÷-గాన్, బంగ్లాదేశ్) అక్కడి ప్రభుత్వాలు జారీ చేసిన ఏవైనా పత్రాలను అప్‌లోడ్ చేయవచ్చు. సీఏఏ నిబంధనల ప్రకారం... దరఖాస్తుదారులు ఆయా దేశాల్లో తమకు ప్రస్తుతం ఉన్న పౌరసత్వాన్ని వదులుకోవడంతో పాటు భారతదేశాన్ని శాశ్వత చిరునామాగా అంగీకరిస్తూ డిక్లరేషన్ ఇవ్వాలి. విధేయతతో కూడిన ప్రమాణం కూడా చేయాల్సి ఉంటుంది. అలాగే వారు హిందూ, సిక్కు, జైన, బౌద్ధ, పార్శీ, క్రైస్తవ మతాలకు చెందినవారని, ప్రస్తుతం ఆయా మతాల్లోనే కొనసాగుతున్నారని ధ్రువీకరిస్తూ గుర్తింపు పొందిన ఏదైనా స్థానిక సంస్థ జారీ చేసిన అర్హత సర్టిఫికెట్‌ను సమర్పించాలి. వీటితో పాటు పౌరసత్వం కోసం ఈ కింది పత్రాల్లో ఏదైనా ఒకదాన్ని సమర్పించవచ్చు. పాక్, అఎ÷-గాన్, బంగ్లాదేశ్ ప్రభుత్వం జారీ చేసిన పాస్‌పోర్ట్, జనన ధ్రువీకరణ పత్రం/ ఏదైనా లైసెన్స్/ భూమి లేదా కౌలు రికార్డులు, స్టడీ సర్టిఫికెట్లు, అక్కడి ప్రభుత్వాలు మంజూరు చేసిన మరేదైనా గుర్తింపు పత్రంతో పాటు దరఖాస్తుదారుని తల్లిదండ్రులు లేదా తాతలు, ముత్తాతల్లో ఒకరు ఆయా దేశాలకు చెందినవారని నిరూపించే ఏదైనా పత్రం, దరఖాస్తుదారులు ఆయా దేశాల నుంచి వచ్చినట్లు నిర్ధారించేందుకు అక్కడి ప్రభుత్వాలు లేదా ప్రభుత్వ సంస్థలు జారీ చేసిన ఏ పత్రాన్నయినా ఆమోదిస్తారు. ఒకవేళ వాటి కాలపరిమితి దాటినా కూడా అవి చెల్లుబాటు అవుతాయని నిబంధనల్లో పేర్కొన్నారు. దరఖాస్తుదారుడు 2014, డిసెంబరు 31 కంటే ముందే భారతదేశంలోకి ప్రవేశించినట్లుగా రుజువు చేసేందుకు ఈ పత్రాల్లో ఏదో ఒకదాన్ని సమర్పించాల్సి ఉంటుంది. భారత్‌కు వచ్చిన సమయంలోని వీసా కాపీ, ఇమిగ్రేషన్ స్టాంప్ కాపీలు, గ్రామీణ, పట్టణ సంస్థలకు ఎన్నికైన సభ్యులు లేదా రెవెన్యూ అధికారి జారీ చేసిన ధ్రువీకరణ పత్రం, భారత్‌లో జన గణన సమయంలో ఎన్యూమరేటర్లు జారీ చేసిన స్లిప్, డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, స్కూల్ టీసీ, విద్యార్హత సర్టిఫికెట్లు, వ్యాపార లైసెన్స్‌ను సమర్పించాల్సి ఉంటుంది. పౌరసత్వ చట్టం-1955లోని సెక్షన్-6బీ కింద పౌరసత్వం పొందినవారిని దేశంలో ప్రవేశించిన తేదీ నుంచి భారత పౌరులుగా పరిగణించనున్నట్లు ఎంహెచ్ఏ వెబ్‌సైట్‌లో పేర్కొనడంపై కేంద్ర హోంశాఖ అధికారులు స్పందించారు. సీఏఏ కింద అర్హులైన వారికి చట్టంలో పేర్కొన్న ప్రకారం రెట్రోస్పెక్టివ్ విధానంలో పౌరసత్వం మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. ఇలా సీఏఏ అమలుపై కేంద్రం పలు నిబంధనలు విధించింది.

## కేంద్ర ఎన్నికల సంఘంలోకి ఇద్దరు కొత్త కమిషనర్లు

మొదటిపేజీ తరువాయి..

ప్రియాన్ష్ శర్మ (రిటైర్డ్ ఐఏఎస్) లను నూతన ఎన్నికల కమిషనర్లుగా నియమించింది.కేంద్ర ఎన్నికల కమిషనర్, ఇతర కమిషనర్ల నియామక చట్టం 2023 ప్రకారం.. ఉన్నతస్థాయి కమిటీ ఇద్దరు కమిషనర్లను నియమించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ కమిటీలో సభ్యులుగా భారత ప్రధాన మంత్రి, లోక్‌సభ విపక్ష నేత, కేంద్ర హోంమంత్రి సభ్యులుగా ఉంటారు. బుధవారం అంటే మార్చి 13వ తేదీ నుంచే ఈ కమిషనర్ల నియామకం అమల్లోకి వస్తుంది. వీరి నియామకానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్రవేశారు. కాగా, కేంద్ర ఎన్నికల సంఘంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ సహా మరో ఇద్దరు కమిషనర్లు ఉంటారు. వీరిలో ఒక కమిషనర్ గతంలోనే రాజీనామా చేయగా.. ఇటీవల అరుణ్ గోయెల్ సైతం తన కమిషనర్ పదవికి రాజీనామా చేశారు. దాంతో ఎన్నికల సంఘంలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ మాత్రమే ఉన్నారు. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎన్నికల సంఘం ఖాళీ అవడంతో.. కొత్తగా ఇద్దరు కమిషనర్లను నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967